ప్రతి నిత్యం తాజా వార్తలతో నిజాలు నిగ్గు తేలుస్తూ, సమకాలీన అంశాలను విశ్లేషిస్తూ మీస్తాబయి మీ ముందుకు వస్తున్న అక్షరం తెలుగు దినపత్రిక
సుఫల అక్షరం
తెలుగు దినపత్రిక సామాన్యుడి అస్త్రం
Your Ad Here.
ప్రకటనలకు (అడ్వర్టైస్‌మెంట్) కొరకు సంప్రదించండి
EDITOR & PUBLISHER: 9391690609, OFFICE: 7893003409.
aksharamtsnews@gmail.com .... www.aksharamtelugudaily.com

www.aksharamtelugudaily.com
RNI NO: TELTEL/2018/75419

# సుఫల అక్షరం

సామాన్యుడి అస్త్రం / తెలుగు దినపత్రిక

SUPHALA AKSHARAM

THURSDAY 30TH JULY 2026 EDITOR : SHAIK YACOOB PASHA PAGES : 12 VOLUME : 09 ISSUE : 134 COST : 3\- KHAMMAM, TELANGANA

గురువారం 30 జూలై 2026 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా పేజీలు : 12 సంపుటి : 09 సంచిక :134 వెల : రూ.3/- ఖమ్మం, తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

## భార్య, అత్తమామల వేధింపులు

సెల్ఫీ వీడియో తీసుకొని వ్యక్తి ఆత్మహత్య

హైదరాబాద్,జూలై29 భార్య, అత్తమామల వేధింపులు భరించలేక ఓ వ్యక్తి సెల్ఫీ వీడియో తీసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ సంఘటన అంబర్ పేట్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. అంబర్‌పేట్ డివిజన్ ఉమర్ నగర్‌లో సుల్తాన్ (44) అనే వ్యక్తి పండ్ల వ్యాపారం చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. అతడికి భార్య అస్మా ఫరిన్, ముగ్గురు పిల్లలు ఉన్నారు. అతడి అత్త సబియా బేగం మామ షరీఫ్ నిజామాబాద్‌లో ఉంటారు. సుల్తాన్ పండ్ల వ్యాపారంలో వచ్చిన డబ్బులను తన కుమార్తె పేరు మీద పోస్ట్ ఆఫీస్‌లో వేయాలని, ప్రతినెల 5 నుంచి 6 వేల రూపాయలు తన భార్యకు ఇస్తున్నట్లు సెల్ఫీ వీడియోలో తెలిపాడు. కుమార్తె పేరు మీద డబ్బులు వేస్తున్నానని తన భార్య చెప్పడంతో ఆమెను నమ్మానని అన్నాడు.

# కాళేశ్వరంపై కెటిఆర్ మాటలు సిగ్గుచేటు

- వారి హయాంలోనే కట్టడం..కూలడం చూశాం
- దీనిపై ఇంకా సమర్థించుకోవడం సిగ్గుచేటు
- ఎన్‌డీఎస్‌ఏ నివేదిక మేరకు చర్యలు తీసుకుంటున్నాం
- మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టీకరణ



న్యూఢిల్లీ,జూలై29 కాళేశ్వరం ప్రాజెక్టుపై కేటీఆర్ మాట్లాడటం సిగ్గుచేటని మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి విమర్శించారు. నాణ్యత లోపాలతోనే కాళేశ్వరం కట్టారని అన్నారు. వారి హయాంలోనే కట్టడం, కూలడం రెండూ జరిగాయని అన్నారు. దీనిపై ఇంకా సమర్థించుకునే చర్యలు సిగ్గుచేటని అన్నారు. వారు సరిగా కట్టి ఉంటే ఈ సమస్య వచ్చేది కాదని మండిపడ్డారు. బ్యారేజీలో 2..3 టీఎంసీలు నిల్వ చేయమంటే 10 టీఎంసీలు ఎందుకు స్టోర్ చేశారని ప్రశ్నించారు. దిల్లీలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. రైతులకు నీళ్లు ఇచ్చేందుకు ఉన్న అన్ని అవకాశాలను ఉపయోగించుకుంటామని స్పష్టం చేశారు. ఎన్‌డీఎస్‌ఏ

➤ మిగతా 2వ పేజిలో..



## దేవాదాయ శాఖలో మరోసారి పదోన్నతుల పండుగ

- 48 మంది ఉద్యోగులకు ఈవోలుగా పదోన్నతి
- ప్రభుత్వ పనితీరుకు దేవాదాయ శాఖ పనితీరే నిదర్శనం
- ఉద్యోగుల హక్కులను కాపాడటంలో ముందుంటాం
- దేవాదాయశాఖ ప్రతిష్టను మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్లే చర్య
- ప్రతిభ కనబరిచిన ఉద్యోగులకు అవార్డులు, రివార్డులు
- దేవాదాయశాఖ మంత్రి కొండా సురేఖ

హైదరాబాద్,జూలై29 దేవాదాయశాఖ ఉద్యోగుల హక్కుల పరిరక్షణ, అర్చకుల సంక్షేమం, దేవాలయాల అభివృద్ధికి ప్రత్యేక కార్యాచరణను అమలుచేస్తున్నామని అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి శ్రీమతి కొండా సురేఖ గారు తెలిపారు. ఈ రోజు బొగ్గులకుంటలోని తెలంగాణ సారస్వత పరిషత్(ఆడిటోరియం వేదికగా

➤ మిగతా 2వ పేజిలో..



## బంగాళాఖాతంలో మునిగిపోయిన వారు చేసే వ్యాఖ్యలు

- ఎల్‌నినోతో ప్రత్యామ్నాయ పంటల వైపు రైతులను మళ్లిస్తున్నాం
- హైడ్రాపై కెటిఆర్ వ్యాఖ్యలకు మంత్రి తుమ్మల కౌంటర్

హైదరాబాద్,జూలై29 హైడ్రాపై మాజీ మంత్రి కేటీఆర్ చేసిన వ్యాఖ్యలకు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. బుధవారం మీడియాతో మాట్లాడుతూ.. బంగాళాఖా తంలో మునిగిపోయిన వాళ్లే హైడ్రాను బంగాళాఖాతంలో వేస్తామంటే అర్థం లేదంటూ సెటైర్ విసిరారు. వర్షాకాలం వచ్చినా ఇప్పటికీ 30 శాతం లోటు

➤ మిగతా 2వ పేజిలో..

## సర్ ప్రక్రియలో చురుకుగా పాల్గొనండి

- కాంగ్రెస్ బిఎల్‌ఎలకు భట్టి ఆదేశం



న్యూఢిల్లీ,జూలై29 ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియను కాంగ్రెస్ బీఎల్‌ఏలు వేగవంతం చేయాలని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఆదేశించారు. ప్రభుత్వ కార్యక్రమాలు ప్రజలకు చేరువ చేసేందుకు యాక్షన్ ఎ÷-లాన్ సిద్ధం చేస్తున్నామని వెల్లడించారు. ఎమ్మెల్సీ గ్రాడ్యుయేషన్ ఎలక్షన్‌పై జిల్లా ఇన్‌చార్జ్, జిల్లా పీసీసీలతో చర్చించి ముగ్గురు సభ్యులతో ప్యానల్ ఏర్పాటు చేసి నివేదిక అందించాల్సి ఉంటుందని తెలిపారు. పౌరులుగా హక్కు ప్రతి ఒక్కరికి ఓటు హక్కు ఉండాలని

➤ మిగతా 2వ పేజిలో..

# వాయుగుండం ప్రభావంతో విస్తారంగా వర్షాలు

ఉత్తర తెలంగాణలో జోరు వానలతో పొంగుతున్న వాగులు





హైదరాబాద్,జూలై29 తీవ్ర వాయుగుండం ప్రభావంతో తెలంగాణ వ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తున్నాయి. దీంతో వాగులు, నదులు, చెరువులు ఉప్పొం గి ప్రవహిస్తున్నాయి. పంటలు నీటముని గాయి. పలు చోట్ల వరద ఉధృతికి రహదా రులు కొట్టుకుపోయాయి. దీంతో వాహన రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. జలాశయాలు నిండి పోయి జలకళను సంతరించుకున్నాయి. భారీ వర్షాల నేపథ్యంలో

➤ మిగతా 2వ పేజిలో..

## ట్రైనీ ఐపిఎస్ కృష్ణరెడ్డికి 14రోజుల రిమాండ్

- చంచల్‌గూడ జైలుకు తరలించిన పోలీసులు
- మహిళా ట్రైనీ ఐపిఎస్‌ను ఘోరంగా వేధించినట్లు రుజువులు



హైదరాబాద్,జూలై29 తోటి మహిళా ట్రైనీ ఐపీఎస్ అధికారిపై లైంగిక వేధింపుల ఆరోపణలు ఎదుర్కొంటున్న ట్రైనీ ఐపీఎస్ అధికారి ఉదయ్‌కృష్ణారెడ్డిని పోలీసులు మిర్యాలగూడలో మంగళవా రం అదుపులోకి తీసుకుని ఉమెన్ సేఫ్టీ వింగ్‌కు అప్పగించారు. ఉదయ్ కృష్ణారెడ్డికి కోర్టు 14 రోజుల రిమాండ్ విధించింది. ఉదయ్‌కృష్ణారెడ్డిని బుధవారం ఉప్పర్ పల్లి కోర్టులో హాజరపరుచగా.. న్యాయమూర్తి అతడికి ఆగస్టు 11 వరకు రిమాండ్

➤ మిగతా 2వ పేజిలో..

# యాంటీ పేపర్ లీక్ బిల్లుకు లోక్‌సభ ఆమోదం

- వాడీవేడీ చర్చ అనంతరం మూజువాణి ఓటుతో ఆమోదం
- విపక్షాల సవరణలను తిరస్కరించిన ప్రభుత్వం
- పార్లమెంటరీ వ్యవహారాలపై రాహుల్‌కు అవగాహన లేదన్న జితేంద్ర సింగ్
- బిల్లు ఆమోదంతో లోక్‌సభ నేటికి వాయిదా



న్యూఢిల్లీ,జూలై29 వాడీవేడీ చర్చలు..విమర్శలు ప్రతివిమర్శలు, ఆక్షేపణల మధ్య పరీక్షల ప్రశ్నపత్రాల లీకేజీలను అరికట్టేందుకు కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన యాంటీ పేపర్ లీక్ బిల్లుకు లోక్‌సభ ఆమోదం తెలిపింది. చర్చల అనంతరం బిల్లును మూజువాణి ఓటుతో సభ ఆమోదించింది. బిల్లులో మార్పులు చేయాలంటూ విపక్షాలు ప్రతిపాదించిన సవరణలను ప్రభుత్వం తిరస్కరించింది. పశ్నపత్రాల లీకేజీ, పరీక్షల్లో అక్రమాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకునేలా ఈ బిల్లులో నిబంధనలు పొందుపరిచారు. దేశవ్యాప్తంగా పోటీ పరీక్షల నిర్వహణలో పారదర్శకత పెంచడం, అభ్యర్థుల ప్రయోజనాల ను కాపాడడమే బిల్లు లక్ష్యమని ప్రభుత్వం తెలిపింది. ఈ యాంటీ పేపర్ లీక్ బిల్లు ఆమోదం అనంతరం లోక్‌సభ సమావేశాలను స్పీకర్ ఓం బిర్లా గురువారానికి వాయిదా వేశారు. కాగా పేపర్ లీక్ కేసుల్లో దోషులకు పదేళ్ల వరకు జైలు శిక్ష, రూ.10 కోట్ల వరకు జరిమానా విధించేలా ఈ బిల్లును రూపొందించారు. ఇదివరకు 3-5 ఏళ్ల జైలు శిక్ష, రూ.10లక్షల వరకు జరిమానా ఉండేది. అదే వ్యవస్థీకృత నేరాల్లో అయితే 5-10 ఏళ్ల జైలు శిక్ష, రూ.కోటి వరకు జరిమానా ఉంది. విపక్షాలు పలు సవరణలు కోరినప్పటికీ.. అవి వీగిపోయాయి. పేపర్ లీక్‌లకు పాల్పడే వారిపై కఠిన చర్యలు ఉంటాయని ఈ సందర్భంగా ప్రభుత్వం స్పష్టం చేసింది. ఇందుకు సంబంధించి బిల్లులో నిబంధనలు రూపొందించామని తెలిపింది. ఈ బిల్లుపై చర్చలో భాగంగా ఆయా పార్టీల సభ్యులు మాట్లాడిన అనంతరం.. చివరగా కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్ వివరణ ఇచ్చారు. ఈ సందర్భంగా రాహుల్ గాంధీపై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. పార్లమెంటరీ వ్యవహారాలపై రాహుల్‌కు అవగాహన లేదని,

➤ మిగతా 2వ పేజిలో..



## పేపర్ లీక్ నిరోధక బిల్లుపై వాడీవేడీ చర్చ

- రాహుల్ ఈడియట్ పదంపై సభలో గందరగోళం
- తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిన అధికార పార్టీ ఎంపిలు
- ఢిల్లీ వీధుల్లో జరిగింది నిరసన కాదు... భావ వ్యక్తీకరణ
- పేపర్ లీక్‌పై బిజెపి ఎంపిల పిల్లలనే అడగండి చెబుతారు
- యాంటీ పేపర్ లీక్ బిల్లుపై చర్చలు రాహుల్ విమర్శలు

➤ మిగతా 2వ పేజిలో..

# పేపర్ లీక్ నిరోధక బిల్లుపై వాడీవేడీ చర్చ

న్యూఢిల్లీ,జూలై29 లోక్‌సభలో విపక్ష నేత, కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ వ్యాఖ్యలు వివాదానికి దారితీశాయి. విద్యార్థుల ఆందోళనపై లోక్‌సభలో ప్రసంగించిన ఆయన.. ఆర్ఎస్ఎస్, కేంద్ర హోంమంత్రి అమిత్ షాపై తీవ్ర ఆరోపణలు చేశారు. ఈ సమయంలో ఆయన ఉపయోగించిన ఓ పదంపై తీవ్ర దుమారం రేగింది. రాహుల్ వ్యాఖ్యలపై భాజపా ఎంపీలు అభ్యంతరం వ్యక్తం చేశారు పబ్లిక్ ఎగ్జామినేషన్స్‌లో అక్రమాల నిరోధానికి చట్టాన్ని సవరిస్తూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బిల్లుపై లోక్‌సభలో బుధవారం కూడా వాడీవేడి చర్చ కొనసాగించింది. ఈ చర్చలో భాగంగా రాహుల్ గాంధీ ప్రసంగిస్తూ.. విద్యార్థుల ఆందోళన విషయంలో కేంద్రం తీరుపై విమర్శలు గుప్పించారు. యువత ఆందోళనను దేశ ప్రజలు అర్థం చేసుకున్నారు. వారి సెంటిమెంట్‌ను అన్ని పార్టీలు గౌరవించాయి. ఎన్నో ఆశలు, ఆకాంక్షలతో ఉన్న విద్యార్థులు పేపర్ లీక్ వంటి ఘటనలతో ఆందోళనకు గురయ్యారు. తీవ్ర వేదన తర్వాతే దిల్లీ వేదికగా నిరసనలు చేపట్టారు. శాంతియుత నిరసన చేస్తున్న వారిని రెచ్చగొట్టేలా పోలీసులు ప్రవర్తించారు. ఆందోళన చేసిన వారితో నేను మాట్లాడాను. వారు చెప్పిన మాటలు నన్ను కదిలించాయి. మూర్ఖులు ఎవరి మాటలు వినరని విద్యార్థులు నాతో చెప్పారు. ప్రభుత్వంలో ఉన్నవాళ్లు తమ ఆవేదనను పట్టించుకోవడం లేదని బాధపడ్డారని రాహుల్ వ్యాఖ్యానించారు. అయితే, రాహుల్ ప్రసంగంపై భాజపా ఎంపీలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సభలో అభ్యంతరకర మాటలు మాట్లాడుతున్నారని, విద్యార్థుల పేరు చెప్పి ఎంపీలను అవమానిస్తున్నారని మండిపడ్డారు. వాటిని రికార్డుల నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. దీంతో కేంద్రం, విపక్ష నేత మధ్య ఒకింత వాగ్వాదం నెలకొంది. దీంతో స్పీకర్ దాన్ని తొలగించారు. చదువు అనేది ప్రస్తుతం ఖరీదైన వ్యాపారంగా మారింది. విద్యార్థుల కోసం నేడు తల్లిదండ్రులు లక్షలు ఖర్చుపెడుతు న్నారు. కానీ, విద్యావ్యవస్థ క్రూరంగా మారింది. ప్రైవేటీకరణ విచ్చలవిడిగా జరుగుతోంది. ఇక, ఈ వ్యవస్థ నడిపిస్తోంది ఆర్ఎస్ఎస్. ధర్మేంద్ర ప్రధాన్ కేవలం సింబల్ మాత్రమే. విద్యార్థులకు అసలైన శత్రువు ఈ సంస్థే. ఆర్ఎస్ఎస్ నుంచి వచ్చిన వాళ్లకే ప్రభుత్వంలో ప్రాధాన్యత ఉంటోంది. ఆఖరికీ వర్సిటీల్లోనూ ఆర్ఎస్ఎస్ నుంచి వచ్చిన వాళ్లనే వీసీలుగా నియమించారని రాహుల్ గాంధీ ఆరోపించారు. ఈ వ్యాఖ్యలను కూడా అధికార సభ్యులు తీవ్రంగా ఖండించారు. అనంతరం విద్యార్థులపై పోలీసుల చర్యను ప్రస్తావిస్తూ రాహుల్ గాంధీ తీవ్ర ఆరోపణలు చేశారు. విద్యార్థులపై పెల్లెట్ గన్స్ ఎందుకు ప్రయోగించారని ప్రశ్నించారు. ఆందోళనకారులను అణచివేయాలంటూ కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఆదేశించారని ఆరోపించారు. సభకు రావడానికి హోంమంత్రికి ధైర్యం లేదంటూ విమర్శించారు. దీంతో సభలో మరోసారి గందరగోళం నెలకొంది. రాహుల్ గాంధీ ఇలాంటి ఆరోపణలు ఎలా చేస్తున్నారు? అమిత్ షా పేరును ప్రస్తావించేందుకు ఆయన వద్ద ఏం ఆధారాలున్నాయి? రాహుల్ తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకుని హోంమంత్రికి క్షమాపణలు చెప్పాలని కిరణ్ రిజిజు డిమాండ్ చేశారు. ఇ కపోతే పేపర్ లీక్‌పై ఏం జరిగిందో తెలుసుకోవాలంటే బీజేపీ నేతలు, వారి పిల్లలను అడగాలంటూ వ్యాఖ్యానించారు. ఢిల్లీ వీధుల్లో జరిగింది నిరసన కాదని.. భావ వ్యక్తీకరణ అని పేర్కొన్నారు. విద్యార్థులు శాంతియుతంగా ఆందోళన చేశారని తెలిపారు. విద్యార్థుల ఆందోళనను దేశ ప్రజలు అర్థం చేసుకున్నారని అన్నారు. విద్యార్థుల ఆందోళనను రాజకీయాలకు అతీతంగా అన్ని పార్టీలు గౌరవించాలని రాహుల్ పిలుపునిచ్చారు. తీవ్ర వేదన తర్వాతే విద్యార్థులు ఆందోళన చేశారని.. కానీ వారి నిరసనను కేంద్రం అర్థం చేసుకోలేదని విమర్శించారు. కేంద్రం మూర్ఖంగా వ్యవహరించిందన్నారు. శాంతియుతంగా నిరసన చేస్తున్న విద్యార్థులను రెచ్చగొట్టేలా పోలీసులు ప్రవర్తించారని మండిపడ్డారు. మూర్ఖులు ఎవరి మాటలు వినరని.. ప్రభుత్వంలో ఉన్నవారు తమ ఆవేదనను పట్టించుకోరని విద్యార్థులు చెప్పారన్నారు. వారి ఆవేదనను పట్టించుకోలేదనే విద్యార్థులు రోడ్లపైకి వచ్చారని వివరించారు. విద్యార్థులపై పోలీసులు లాఠీచార్జ్ చేసి, హింసించారని మండిపడ్డారు. పేపర్ లీక్ వార్తతో విద్యార్థులు తీవ్ర ఆవేదనకు గురయ్యారని.. వారి ఆవేదనను అర్థం చేసుకున్నందునే వారి పక్షాన మాట్లాడుతునట్లు రాహుల్ గాంధీ చెప్పుకొచ్చారు. లోక్‌సభలో రాహుల్ ప్రసంగాన్ని బీజేపీ ఎంపీలు అడ్డుకున్నారు. ఇడియట్స్ అనే పదాన్ని రాహుల్ వాడటంపై అభ్యంతరం వ్యక్తం చేశారు. రాహుల్ గాంధీ అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారని ఆగ్రహించారు. రాహుల్ తన భాషను మార్చుకోవాలని కిరణ్ రిజిజు అన్నారు. విద్యార్థుల పేరుతో అన్‌పార్లమెంటరీ వ్యాఖ్యలు చేస్తున్నారని విమర్శించారు. రాహుల్ వ్యాఖ్యలను రికార్డుల నుంచి తొలగించాలని కిరణ్ రిజిజు డిమాండ్ చేశారు. దీంతో ప్రతిపక్ష నేత వ్యాఖ్యలను స్పీకర్ రికార్డుల నుంచి తొలగించారు.బీజేపీ ఎంపీల వ్యాఖ్యలపై రాహుల్ మాట్లాడుతూ.. 'నేను ఎంపీలను విమర్శించలేదు. బీజేపీ ఎంపీలు కావాలనే నా ప్రసంగాన్ని అడ్డుకుంటున్నారు. సభలో కేవలం బీజేపీ ఎంపీలే మాట్లాడాలనడం సరికాదు' అంటూ రాహుల్ ఆగ్రహం వ్యక్తం చేశారు.

## యాంటీ పేపర్ లీక్ బిల్లుకు లోక్‌సభ ఆమోదం

ప్రభుత్వం ఎలా నడుస్తుందో ఆయనకు తెలియదని మండిపడ్డారు. 2024లో యాంటీ పేపర్ లీక్ చట్టం అమల్లోకి వచ్చినప్పటి నుంచి 52 ఎఫ్ఐఆర్‌లు నమోదయ్యాయని పేర్కొన్నారు. నీట్ పేపర్ లీకైన వెంటనే ప్రభుత్వం వేగంగా స్పందించిందని, అనుభవాల నుంచి నేర్చుకునేందుకు తమ ప్రభుత్వం సిద్ధంగా ఉందనడానికి పేపర్ లీక్ నిరోధక సవరణ బిల్లు నిదర్శనమన్నారు. యాంటీ-పేపర్ లీక్ బిల్లుపై లోక్‌సభలో చర్చ జరగకుండా ప్రతిపక్షాలు అడ్డుకుంటున్నాయని పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు ఆరోపించారు. చర్చ మధ్యలో సంబంధం లేని అంశాలను ప్రస్తావిస్తూ.. అసలు విషయం నుంచి దృష్టిని మళ్లించడానికి ప్రయత్నిస్తున్నార న్నారు. విద్యార్థుల సంక్షేమం, భద్రత కోసమే ఈ బిల్లు తీసుకువచ్చినట్లు తెలిపారు. పరీక్షా విధానంపై ఏమైనా సూచనలు ఉంటే ఇవ్వాలని ప్రతిపక్షాలను కోరారు. సభలో మాట్లాడేటప్పుడు సభ్యతతో కూడిన భాషను ఉపయోగించాలని సూచించారు. రాహుల్, ప్రియాంక, అఖిలేశ్, గొగోయ్ తదితరులు బిల్లుపై మాట్లాడారు.

## సర్ ప్రక్రియలో చురుకుగా పాల్గొనండి

సూచించారు. బీఎల్ఏలు బాగా పనిచేస్తున్నారని అభినందించారు. ఏఐసీసీ కార్యాలయంలో తెలంగాణ కోఆర్డినేషన్ కమిటీ సమావేశం ఈరోజు జరిగిందని మల్లు భట్టి విక్రమార్క పేర్కొన్నారు. సర్‌పై రివ్యూ చేశామని టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ తెలిపారు. 36 వేల మంది బీఎల్ఏలను నియమించినట్లు చెప్పారు. 50-60 శాతం ఈ పక్రియ పూర్తయిందని వెల్లడించారు. రెండు, మూడు రోజుల్లో 100 శాతం పూర్తవుతుందని వివరించారు. అర్హతగల ఓటర్ల ఓటు హక్కు కాపాడటం తమ లక్ష్యమని వ్యాఖ్యానించారు. ఈసారి ÷ూఎఖీ పక్రియ దురుద్దేశంతో జరుగుతుందని చెప్పారు. ఓట్లను కాపాడే ఉద్దేశంతో ఈ సమావేశంలో చర్చించామని తెలిపారు. సంస్థాగత బలోపేతం, పార్టీ ప్రభుత్వ సమన్వయంపై మాట్లాడామని మహేశ్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు. కాగా, ఢిల్లీ ఇందిరా భవన్‌లో తెలంగాణ కోఆర్డినేషన్ కమిటీ సమావేశం బుధవారం జరిగింది. ఈ సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క , టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ , మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి , సీతక్క , సీడబ్ల్యూసీ సభ్యులు మంత్రి దామోదర్ రాజానర్సింహ, వంశీచంద్ పాల్గొన్నారు. ఏఐసీసీ తెలంగాణ ఇన్‌చార్జ్ మీనాక్షి నటరాజన్ అధ్యక్షతన ఈ సమావేశం జరిగింది. తెలంగాణలో ఎస్ఐఆర్ పక్రియ, పార్టీ - ప్రభుత్వం మధ్య సమన్వయాన్ని మరింత బలోపేతం చేయడంపై ప్రధానంగా చర్చించారు. కాంగ్రెస్ అధిష్ఠానం ఏర్పాటు చేసిన కోఆర్డినేషన్ కమిటీ పనితీరు, ఇప్పటివరకు తీసుకున్న నిర్ణయాల అమలుపై సమీక్షించారు.ప్రభుత్వ సంక్షేమ పథకాలు, పార్టీ కార్యక్రమాల సమన్వయం, ప్రజలకు చేరువ చేసే కార్యాచరణపై మాట్లాడారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలు, సంస్థాగత బలోపేతం, రాజకీయ పరిస్థితులపై కూడా సమావేశంలో చర్చించినట్లు సమాచారం.

## బంగాళాఖాతంలో మునిగిపోయిన వారు చేసే వ్యాఖ్యలు

వర్ష పాతం నమోదైందని తెలిపారు. 150 ఏళ్ల నుంచి చూడని ప్రకృతి వైపరీత్యం వచ్చిందన్నారు. ఆగస్టు, సెప్టెంబర్, అక్టోబర్‌లో కూడా తీవ్ర ఎల్‌నినో ప్రభావం ఉంటుందని చెప్పుకొచ్చారు. ప్రకృతి వైపరీత్యాన్ని గ్రామగ్రామాన ప్రజలకు తెలియజేస్తున్నామని తెలిపారు. అన్ని శాఖల సమన్వయంతో పని చేస్తున్నామన్నారు. రైతులు మెట్ట పంటలు వేస్తున్నారని మంత్రి తెలిపారు. ఆయిల్ పామ్ వైపు ఎక్కువగా రైతులు మొగ్గుచూపుతున్నారని, ఇది మంచి శుభపరిణామమని అన్నారు. గాంధీ భవన్‌ను దేవాలయంగా భావించి నమ్మకంతో ప్రజలు సమస్యలు చెప్పుకోవడానికి వస్తున్నారన్నారు. ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను సంబంధిత అధికారులకు పంపిస్తున్నామని తెలిపారు. ఏ పార్టీ నిర్వహించని ముఖాముఖిని కాంగ్రెస్ నిర్వహిస్తోందన్నారు. కలెక్టర్లతో మాట్లాడి సమస్యలను పరిష్కారం చేస్తున్నామని చెప్పారు. సంబంధిత శాఖ అధికారులకు పంపిస్తూ రిపోర్ట్ అడుగుతున్నామన్నారు. ముఖాముఖి నిర్వహిస్తున్న పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్‌కు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ధన్యవాదాలు తెలియజేశారు.

## కాళేశ్వరంపై కెటిఆర్ మాటలు సిగ్గుచేటు

నివేదిక మేరకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. నిపుణుల సాయంతో వీలైనంత త్వరగా బ్యారేజీ మరమ్మతు పనులు పూర్తి చేస్తామన్నారు. కాళేశ్వరంపై అంతర్జాతీయ నిపుణులతో, ఎన్డీఎస్ఏ అధికారులతో చర్చిస్తున్నామని మంత్రి ఉత్తమ్ ఢిల్లీలో మీడియాతో మాట్లాడుతూ తెలిపారు. మూడు బ్యారేజ్‌లను టెస్టింగ్ చేస్తున్నామని చెప్పుకొచ్చారు. ఐఐటీ బాంబే, ఆఫ్రో ఇండియాతో రిహబిలిటేషన్ డిజైన్స్ వర్క్ పూర్తి చేస్తామని వెల్లడించారు. వీలైనంత త్వరగా మరమ్మతులు చేపడతామని తెలిపారు. రైతులకు నీళ్లు ఇవ్వడానికి తాము అన్ని ప్రయత్నాలు చేస్తున్నామని వివరించారు.కాళేశ్వరాన్ని కేసీఆర్ ప్రభుత్వం సరిగ్గా కడితే ఈ సమస్య వచ్చేది కాదని మంత్రి ఉత్తమ్ అన్నారు. కాళేశ్వరం కూలిపోవడానికి ప్రధాన కారణం నాసిరకం డిజైన్, నాసిరకం నిర్మాణమేనని వెల్లడించారు. మాజీ మంత్రి కేటీఆర్ కంటే తెలివైన మేధావులు తమకు సలహాలు ఇస్తున్నారని చెప్పారు. కాళేశ్వరంపై ఇప్పుడు బీఆర్ఎస్ నేతలు మాట్లాడటం సిగ్గుచేటని విమర్శించారు. తమకు ఎలాంటి రాజకీయాలు చేయాల్సిన అవసరం లేదని చెప్పుకొచ్చారు. గేట్లు ఎత్తిపెట్టి ఫ్రీ ఎ÷-లోగా ఉండాలనే విషయాన్ని ఎన్డీఎస్ఏ అధికారులు స్పష్టం చేశారని అన్నారు. కాపర్ డ్యాం కట్టాలా, వద్దా అని ఎన్డీఎస్ఏ అధికారుల సలహా ప్రకారమే నడుచుకుంటామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. కాళేశ్వరంపై నేషనల్ డ్యాం సేఫ్టీ అథారిటీ (ఎన్డీఎస్ఏ) సమావేశం ఈనెల 31వ తేదీన నిర్వహిస్తామని పేర్కొన్నారు. సీడబ్ల్యూసీ, తెలంగాణ ప్రభుత్వంతో ఈ సమీక్ష సమావేశాన్ని ఏర్పాటు చేశామని తెలిపారు. కాళేశ్వరంపై ఎలా ముందుకెళ్లాలనే విషయంపై ఈ సమావేశంలో చర్చిస్తామని అన్నారు. ఎన్డీఎస్ఏ అధికారులు లిఖితపూర్వకంగా ఇచ్చే సూచనల ప్రకారం ముందుకెళ్తామని స్పష్టం చేశారు. హైడ్రాపై ఉత్తమ్ కుమార్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. హైడ్రా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దగ్గర ఉన్న శాఖనని.. వారే దానిపై నిర్ణయం తీసుకుంటారని తెలిపారు. హైడ్రాపై ముఖ్యమంత్రి మాట్లాడిన తర్వాత తాను మాట్లాడటం సబబు కాదని చెప్పుకొచ్చారు. మున్సిపల్ శాఖ సీఎం పరిధిలోనే ఉందని, ఆయనే నిర్ణయం తీసుకుంటారని స్పష్టం చేశారు.

## వాయుగుండం ప్రభావంతో విస్తారంగా వర్షాలు

పలు జిల్లాలకు వాతావరణ శాఖ ఎల్లో అలర్ట్ జారీ చేసింది. ఎడతెగకుండా కురుస్తున్న వర్షాలతో భూపాలపల్లి జిల్లా తడిసిముద్దవుతోంది. తీవ్ర వాయుగుండం ప్రభావంతో తెలంగాణలో విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి. ఇవాళ, రేపు రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశముందని హైదరాబాద్ వాతావరణ

కేంద్రం అధికారులు తెలిపారు. ముఖ్యంగా ఉత్తర, పశ్చిమ, ఈశాన్య తెలంగాణ జిల్లాలకు భారీ వర్ష సూచన ఉందని పేర్కొన్నారు. ఈ జిల్లాలకు ఎల్లో హెచ్చరికలు జారీ చేసిన వాతావరణ శాఖ.. మిగతా జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశముందని తెలిపింది. హైదరాబాద్‌లో ఆకాశం మేఘావృతమైన వాతావరణంతో పాటు తేలికపాటి నుంచి మోస్తరు వర్షం కురిసే అవకాశం ఉందని వెల్లడించింది.హనుమకొండ, జె.భూపాలపల్లి, జగిత్యాల, కరీంనగర్, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల జిల్లాలకు ఆరెంజ్ హెచ్చరికలు జారీ చేసింది. ఆదిలాబాద్, భద్రాద్రి కొత్తగూడెం, హైదరాబాద్, జనగాం, కామారెడ్డి, ఖమ్మం, కుమురం భీమ్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, మహబూబాబాద్, మంచిర్యాల, మెదక్, ములుగు, సంగారెడ్డి, సిద్దిపేట, సూర్యాపేట, వరంగల్, యాదాద్రి భువనగిరి జిల్లాలకు ఎల్లో అలెర్ట్ జారీ చేసింది.

## ట్రైనీ ఐపిఎస్ కృష్ణరెడ్డికి 14రోజుల రిమాండ్

విధిస్తూ తీర్పునిచ్చారు. కోర్టు ఆదేశాల మేరకు ఉదయ్ కృష్ణారెడ్డిని పోలీసులు భారీ భద్రత మధ్య చంచల్ గూడ జైలుకు తరలించారు. మహిళా ట్రైనీ ఐపీఎస్‌పై ఉదయ్‌కృష్ణారెడ్డి దాడి చేసినట్టు వైద్యపరీక్షల్లో నిర్ధారణ అయినట్టు తెలిసింది. కేసు నమోదైన జూలై 18న బాధితురాలికి వైద్య పరీక్షలు నిర్వహించిన డాక్టర్లు ఆమెపై భౌతికంగా దాడి జరిగినట్టు తేల్చారు. బాధితురాలి గొంతు నులిమినట్టు గాయాల ఆనవాళ్లు, చెంప భాగంలో కొట్టిన కమిలిన గాయా లు, ఎడమ కాలిపైనా గాయం ఉన్నట్టు సమాచారం. నేషనల్ పోలీస్ అకాడమీలో తోటి ట్రైనీ ఐపీఎస్ అధికారిణి ఇచ్చిన ఫిర్యాదుతో నమోదు అయిన ఎఫ్ఐఆర్ లో దిగ్భ్రాంతికర అంశాలు వెలుగులోకి వచ్చాయి. బాధితురాలు అందించిన వివరాల ప్రకారం నిందితుడు ఉదయ్ కృష్ణారెడ్డి ఆమెపై మానసికంగా, శారీరకంగా తీవ్ర స్థాయిలో వేధింపులకు పాల్పడినట్లు తెలుస్తోంది. బాధితురాలు ఫిర్యాదులో పేర్కొన్న దాని ప్రకారం ఉదయ్ కృష్ణారెడ్డి ఆమెను వాట్సాప్ ద్వారా లైంగికంగా వేధించడమే కాకుండా, వారిద్దరి మధ్య రిలేషన్ షిప్ ఉందంటూ తోటి ట్రైనీ ఐపీఎస్ అధికారుల వద్ద అసత్య ప్రచారాలు చేశాడు. అంతటితో ఆగకుండా, మరో ట్రైనీ అధికారితో ఆమెకు అక్రమ సంబంధం ఉందంటూ నిరాధారమైన ఆరోపణలు చేస్తూ అవమానించాడు. బాధితురాలిని అత్యంత అసభ్యకరమైన పదాలతో దూషిస్తూ మానసిక క్షోభకు గురిచేసినట్లు సమాచారం. బాధితురాలికి తెలియకుండానే ఆమె వ్యక్తిగత వీడియోలను రికార్డు చేసిన ఉదయ్, వాటి ఆధారంగా ఆమెను బ్లాక్‌మెయిల్ చేయడానికి యత్నించాడని బాధితురాలు పేర్కొంది. ఆ వీడియోలను ఆమె భర్తకు పంపించి తీవ్ర మనోవేదన కలిగించాడు. అంతేకాకుండా ఆమె మొబైల్ ఫోన్‌ను బలవంతంగా తన గదికి తీసుకెళ్లి, పాస్‌వర్డ్ చెప్పాలంటూ బెదిరింపులకు పాల్పడ్డాడని బాధితురాలు తెలిపింది. అదే సమయంలో ఆమెను అసభ్యకరం గా తాకుతూ, తీవ్రంగా వేధించినట్లు ఫిర్యాదులో నమోదైంది. ఈ నెల 9వ తేదీ రాత్రి బాధితురాలిని బలవంతంగా తన గదికి తీసుకెళ్లి బంధించిన ఉదయ్ కృష్ణారెడ్డి, ఆమె జుట్టు పట్టుకుని లాగి, గొంతు నులిమేందుకు ప్రయత్నించాడు. గది నుంచి బయటకు వెళ్లకుండా మెడపై కత్తి పెట్టి భయభ్రాంతులకు గురిచేశాడు. ఆమెను అవమానించే ఉద్దేశంతో మూడు కండోమ్ ప్యాకెట్లను ఆమెపైకి విసిరాడు. అనంతరం ఈ నెల 10వ తేదీ ఉదయం కూడా ఆమెపై తీవ్రంగా శారీరక దాడికి పాల్పడ్డాడు. అకాడమీలో ఇతరుల సమక్షంలోనూ అసభ్యకరంగా మాట్లాడి ఆమె పరువుకు భంగం కలిగించాడని బాధితురాలు తెలిపింది. ఈ ఘటనలపై సమగ్ర విచారణ జరిపి నిందితుడిపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో కోరారు.

## దేవాదాయ శాఖలో మరోసారి పదోన్నతుల పండుగ

జరిగిన ఉద్యోగుల పదోన్నతుల కార్యక్రమానికి మంత్రి కొండా సురేఖ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. వీరిలో 48 మంది ఉద్యోగులు గ్రేడ్ 3 ఈవోలుగా, ఇద్దరు గ్రేడ్ 2 ఈవోలుగా, ఒకరు గ్రేడ్ 1 ఈవోలుగా మంత్రి సురేఖ గారి చేతులు మీదుగా పదోన్నతుల ఉత్తర్వులను అందుకున్నారు. వీరితో పాటు అర్చక సంక్షేమ నిధి ద్వారా అర్హులైన 15 మంది అర్చకులకు (వారి కటుంబ సభ్యులు) పదవీ విరమణ, మరణ గ్రాట్యుటీ, వివాహ రుణం మంజూరు ఉత్వర్వులను మంత్రి సురేఖ గారు అందించారు. కార్యక్రమంలో దేవాదాయశాఖ డైరక్టర్ హనుమంతరావు, రాష్ట్ర దేవాలయ పాలనా సంస్థ

డైరక్టర్ చిలకపాటి విజయ రాఘవాచార్యులు, ఆర్‌జెసి రామకృష్ణారావు, డిప్యూటి కమిషనర్ వినోద్ రెడ్డి, అడిషనల్ కమిషనర్లు జ్యోతి, శ్రీనివాస్, ఈవోల సంఘం అధ్యక్షుడు నరేందర్, టెంపుల్ ఎంఎ÷-లాయిస్ అసోసియేషన్ అధ్యక్షుడు రంగారెడ్డి, తెలంగాణ దేవాదాయ శాఖ అర్చక ఉద్యోగ జాక్ కన్వీనర్ డి.వి.ఆర్.శర్మ, పలువురు దేవాదాయ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇవాళ గ్రేడ్ 3 ఈవోలుగా పదోన్నతులు అందుకున్నవారితో కలిపి, గతంలో గ్రేడ్ 1, గ్రేడ్ 2 కేటగిరీల్లోనూ పదోన్నతులు ఇవ్వడం ద్వారా మొత్తం 168 మంది ఉద్యోగులకు కార్యనిర్వహణాధికారులుగా పదోన్నతి కల్పించి, ఉద్యోగుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపామని మంత్రి సురేఖ స్పష్టం చేశారు. సరిగ్గా పది రోజుల క్రితం రవీంద్రభారతి వేదికగా వేదపండితులు, అర్చకులు, పరిచారకులు, డోలు, సన్నాయి కళాకారులు తదితర 191 ధార్మిక నియామక ఉత్తర్వులు అందజేసిన విషయాన్ని మంత్రి సురేఖ గుర్తు చేశారు. తెలంగాణ ప్రజా ప్రభుత్వ నిబద్ధతకు ఇది నిదర్శనమని మంత్రి సురేఖ స్పష్టం చేశారు. అర్చక సంక్షేమ నిధి కింద పదవీ విరమణ, మరణ గ్రాట్యుటీని రూ.8 లక్షల నుంచి రూ.12 లక్షలకు పెంచడంతో పాటు అంత్యక్రియల సహాయాన్ని రూ.20 వేల నుంచి రూ.30 వేలకు పెంచి అర్చక కుటుంబాలకు మరింత భరోసా కల్పించామని మంత్రి తెలిపారు. సరస్వతి నది ఆది, అంత్య పుష్కరాలను విజయవంతంగా నిర్వహించామని, గోదావరి పుష్కరాలు (2027), కృష్ణ పుష్కరాలు (2028) కోసం ఇప్పటికే ప్రణాళికాబద్ధంగా కార్యాచరణను అమలు చేస్తున్నామని మంత్రి స్పష్టం చేశారు. సీఎం రేవంత్ రెడ్డి గారి ఆదేశాల మేరకు పుష్కరాలు అంటే తెలంగాణ అనే స్థాయిలో రానున్న పుష్కరాలు చేపడతామని మంత్రి సురేఖ అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో దేవాదాయ శాఖలో సంస్కరణల యుగానికి శ్రీకారం చుట్టామని, నియామకాలు, పదోన్నతులు, ఉద్యోగుల సంక్షేమం, భక్తులకు మెరుగైన సేవలు, ఆలయాల అభివృద్ధి కార్యక్రమాలను సమన్వయం చేస్తూ ముందుకు సాగుతున్నట్లు మంత్రి తెలిపారు. రాబోయే రోజుల్లో దేవాదాయశాఖ ప్రతిష్టను మరింత ఇనుమడింపచేస్తూ, దేవాదాయశాఖను మరో స్థాయిలో నిలబెట్టేలా కార్యక్రమాలు చేపడతామని మంత్రి సురేఖ స్పష్టం చేశారు. దశాబ్దాల నిరీక్షణకు తెరపడడంతో ఈవోలుగా పదోన్నతులు అందుకున్న ఉద్యోగులు భావోద్వేగానికి లోనయ్యారు. తమ ఉద్యోగ జీవితంలో ఎన్నో ఏళ్లుగా ఎదురుచూసిన గుర్తింపు లభించడంతో వారంతా మంత్రి కొండా సురేఖకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

## అత్యుత్తమ డిజిటల్ పౌరసేవల వేదికగా మీ-సేవ

**అధికారులతో ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు**

హైదరాబాద్,జూలై29 ప్రజలకు ప్రభుత్వ సేవలను మరింత సులభతరంగా, వేగవంతంగా, పారదర్శకంగా అందించేందుకు మీ-సేవ వ్యవస్థను దేశంలోనే అత్యుత్తమ డిజిటల్ పౌర సేవల వేదికగా తీర్చిదిద్దాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు సంబంధిత అధికారులను ఆదేశించారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో బుధవారం మీ-సేవ విభాగం పనితీరుపై నిర్వహించిన సమీక్ష సమావేశంలో శాఖ అమలు చేస్తున్న వివిధ కార్యక్రమాలు, ఈ-గవర్నెన్స్ ప్రాజెక్టులు, డిజిటల్ సేవల పురోగతిని సిఎస్ సమీక్షించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ,ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ఆగస్టు 15 నాటికి మీ-సేవ ద్వారా అందించే సేవల పరిధిని మరింత విస్తరించాలని అధికారులను ఆదేశించారు. ప్రస్తుతం 33 ప్రభుత్వ శాఖలకు సంబంధించిన అనేక సేవలు మీ-సేవ ద్వారా ప్రజలకు అందుబాటులో ఉన్నాయని, ప్రజల అవసరాలకు అనుగుణంగా మరిన్ని సేవలను ఈ వేదికలో చేర్చేందుకు కార్యాచరణ చేపట్టాలని సూచించారు. ప్రస్తుత ఆధునిక సమాచార సాంకేతికత, కృత్రిమ మేధస్సు డేటా ఆధారిత పరిష్కారాలను మీ-సేవ వ్యవస్థతో అనుసంధానించి, ఈ-గవర్నెన్స్ సేవలను ప్రజల ముంగిటకు మరింత సమర్థవంతంగా తీసుకెళ్లే విధంగా ప్రణాళికలు రూపొందించాలని తెలిపారు. పౌరులు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా వీలైనన్ని ఎక్కువ సేవలను పూర్తిస్థాయిలో ఆన్‌లైన్‌లో అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు.

## పదవీ విరమణ సందర్భంగా ముప్పిడి రవీందర్ రెడ్డికి ఘన సన్మానం



జ్యోతి నగర్ ఎన్టిపిసి జూలై 29 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్
: సింగరేణి రామగుండం ప్రాంతంలో సిబ్బంది విభాగం మేనేజర్‌గా సేవలందిస్తూ ఈ నెలాఖరుతో పదవీ విరమణ చేయనున్న ముప్పిడి రవీందర్ రెడ్డిని బుధవారం అఖిల భారత కార్మిక సంఘాల కాంగ్రెస్ (ఏఐటీయూసీ) ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. రామగుండం ప్రాంత ప్రధాన మహాప్రబంధకుడు డి. లలిత్ కుమార్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో అధికారులు, కార్మిక సంఘాల ప్రతినిధులు, ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా డి. లలిత్ కుమార్ మాట్లాడుతూ, ముప్పిడి రవీందర్ రెడ్డి ఉద్యోగ జీవితమంతా క్రమశిక్షణ, నిజాయితీ, బాధ్యతతో విధులు నిర్వర్తించారని ప్రశంసించారు. యాజమాన్యం, కార్మిక సంఘాల మధ్య సమన్వయం నెలకొల్పడంతో పాటు కార్మికుల సమస్యలను సానుకూల దృక్పథంతో పరిష్కరించడంలో విశేష కృషి చేశారని అన్నారు. పదవీ విరమణ అనంతరం ఆయురారోగ్యాలతో కుటుంబ సభ్యులతో ఆనందంగా గడపాలని ఆకాంక్షించారు. ఏఐటీయూసీ నాయకులు మాట్లాడుతూ, కార్మికుల సంక్షేమం, హక్కుల పరిరక్షణ, సంక్షేమ పథకాల అమలులో రవీందర్ రెడ్డి ఎల్లప్పుడూ సహృదయంతో వ్యవహరించారని కొనియాడారు. కార్మికులతో స్నేహపూర్వక సంబంధాలు కొనసాగిస్తూ పరస్పర అవగాహనతో విధులు నిర్వహించడం ఆయన ప్రత్యేకత అని పేర్కొన్నారు. సన్మానానికి స్పందించిన ముప్పిడి రవీందర్ రెడ్డి మాట్లాడుతూ, తన సేవాకాలంలో సహకరించిన యాజమాన్యం, కార్మిక సంఘాలు, సహోద్యోగులు, ఉద్యోగులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. అందరి సహకారంతోనే తన బాధ్యతలను విజయవంతంగా నిర్వహించగలిగానని అన్నారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లగౌడ్, కేంద్ర కార్యదర్శి కె. స్వామి, ఉప శాఖ కార్యదర్శి రంగు శ్రీను, విజయలక్ష్మి, మహేష్, వెంకట రెడ్డి, నాగుల వేణు తదితరులు పాల్గొన్నారు. అనంతరం ముప్పిడి రవీందర్ రెడ్డికి శాలువా కప్పి, పూలమాలలు వేసి, జ్ఞాపిక అందజేసి ఘనంగా సన్మానించి, పదవీ విరమణ అనంతర జీవితం సుఖసంతోషాలతో సాగాలని శుభాకాంక్షలు తెలిపారు.


## మున్సిపల్ కార్యాలయంలో వరద బాధితుల కోసం కంట్రోల్ రూమ్

జ్యోతి నగర్ ఎన్టిపిసి జూలై 29 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్
వరద సహాయక చర్యలు కొరకు రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందని రామగుండం నగర మేయర్ మహంకాళి స్వామి, కమీషనర్. జె.అరుణ శ్రీ తెలిపారు. ఫోన్ నెం 9603666444, 1800 4257062 (టోల్ ఫ్రీ ) ,9392483959 లకు సమాచారం అందిస్తే తక్షణం స్పందించి తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కంట్రోల్ రూమ్ భారీ వర్షాలు తగ్గుముఖం పట్టేవరకు నిరంతరాయంగా పని చేస్తుందని అన్నారు.

## ఉదయ్ నగర్ సింగరేణి క్వార్టర్లలో తీవ్ర డ్రైనేజీ సమస్య

- **శాశ్వత పరిష్కారం కోరుతున్న కాలనీవాసులు.**





జ్యోతి నగర్ ఎన్టిపిసి జూలై 29 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్
సింగరేణి ఆర్జీ వన్ ఏరియా లోని ఉదయ్ నగర్ సింగరేణి క్వార్టర్ల లో (351 నుంచి 381) నివసిస్తున్న కార్మికులు, వారి కుటుంబ సభ్యులు తీవ్ర డ్రైనేజీ సమస్యతో నిత్యం ఇబ్బందులు పడుతున్నారు. గత రాత్రి కురిసిన భారీ వర్షంతో సమస్య మరింత తీవ్రరూపం దాల్చింది. డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేకపోవడంతో వర్షపు నీరు క్వార్టర్లలోకి భారీగా చేరింది. హాలు, బెడ్‌రూమ్, వంటగది సహా ఇంటి మొత్తం నీటితో నిండిపోవడంతో కుటుంబాలు రాత్రంతా నిద్ర లేకుండా తీవ్ర ఆందోళనకు గురయ్యాయి. ఇది కేవలం వర్షాకాలంలో వచ్చే సమస్య మాత్రమే కాదని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎండాకాలం, చలికాలం, వర్షాకాలం అనే తేడా లేకుండా ఏడాది పొడవునా డ్రైనేజీ సరిగా పనిచేయకపోవడంతో మురుగు నీరు నిలిచిపోవడం, దుర్వాసన, దోమల బెడద వంటి సమస్యలు ఎదుర్కొంటున్నామని వారు చెబుతున్నారు. ప్రతిరోజూ గనుల్లో కష్టపడి విధులు నిర్వహించి ఇంటికి చేరుకునే కార్మికులకు కనీస విశ్రాంతి కూడా లభించని పరిస్థితి ఏర్పడింది. చిన్నపిల్లలు, వృద్ధులు, మహిళలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ సమస్యపై కాలనీవాసులు పలుమార్లు సివిల్ అధికారులకు, యాజమాన్యానికి వినతిపత్రాలు సమర్పించారు. అందరూ కలిసి సివిల్ కార్యాలయానికి వెళ్లి వివరించినప్పటికీ, ఇప్పటివరకు శాశ్వత పరిష్కారం కోసం ఎలాంటి చర్యలు చేపట్టలేదు. ప్రస్తుతం వర్షాకాలం ప్రారంభ దశలోనే పరిస్థితి ఇంత దారుణంగా ఉంటే, రాబోయే రోజుల్లో భారీ వర్షాలు కురిసినప్పుడు మరింత ప్రమాదకర పరిస్థితులు ఏర్పడే అవకాశం ఉంది. కావున తాత్కాలిక మరమ్మతులతో కాకుండా , మొత్తం డ్రైనేజీ వ్యవస్థను పునర్నిర్మించి అవసరమైన చోట పెద్దపైప్ లైన్లు ఏర్పాటు చేసి, ప్రతి క్వార్టర్‌లో నీరు నిల్వ ఉండకుండా శాశ్వత పరిష్కారం చూపాలని కార్మికులు, వారి కుటుంబ సభ్యులు మరియు కాలనీవాసులు ఏకగ్రీవంగా సింగరేణి యాజమాన్యం కు విజ్ఞప్తి చేస్తున్నారు.

# జీడీకే 2 ఎ బ్రిడ్జి వద్ద భారీ వర్షాలతో రాకపోకలకు అంతరాయం





- **ప్రత్యామ్నాయ మార్గాలు వినియోగించాలి ఉద్యోగుల భద్రతే ప్రథమ ప్రాధాన్యం : రామగుండం ఏరియా-1 జనరల్ మేనేజర్ శ్రీ డి. లలిత్ కుమార్**

జ్యోతి నగర్ ఎన్టిపిసి జూలై 29 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్
రామగుండం ఏరియా-1 పరిధిలోని జీడీకే 2 ఎ మోరి వద్ద ఇటీవల కురుస్తున్న భారీ వర్షాల కారణంగా వర్షపు నీరు అధికంగా ప్రవహించి రహదారిపైకి చేరడంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. ఈ పరిస్థితిని ప్రత్యక్షంగా పరిశీలించేందుకు రామగుండం ఏరియా-1 జనరల్ మేనేజర్ శ్రీ డి.లలిత్ కుమార్ అధికారుల బృందంతో కలిసి జీడీకే 2 ఎ బ్రిడ్జి సందర్శించారు. ఈ సందర్భంగా జీఎం గారు నీటి ప్రవాహం తీవ్రతను పరిశీలించి సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. ఉద్యోగులు, కార్మికులు, స్థానిక ప్రజలు భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, నీరు అధికంగా ప్రవహిస్తున్న జీడీకే మోరి మార్గాన్ని ఉపయోగించకుండా గంగానగర్ లేదా జిడికే 5 ఇంక్లైన్ మోరి ద్వారా ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా మాత్రమే ప్రయాణించాలని సూచించారు. వాతావరణ శాఖ మరో రెండు రోజుల పాటు భారీ నుంచి మోస్తరు వర్షాలు కొనసాగే అవకాశం ఉందని హెచ్చరించిన నేపథ్యంలో ఉద్యోగులు అత్యంత అప్రమత్తంగా ఉండాలని, నీటి ప్రవాహం అధికంగా ఉన్న ప్రాంతాల్లోకి వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. విధులకు వచ్చే సమయంలో అధికారులు జారీ చేసే సూచనలు, భద్రతా నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని తెలిపారు. ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యుల సంక్షేమం, భద్రత సంస్థకు అత్యంత ముఖ్యమని పేర్కొన్న జీఎం గారు, వర్షాల కారణంగా ఎలాంటి అత్యవసర పరిస్థితులు తలెత్తినా వెంటనే సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని సూచించారు. సివిల్, సెక్యూరిటీ విభాగాలు పరిస్థితిని నిరంతరం పర్యవేక్షిస్తూ అవసరమైన అన్ని రక్షణ చర్యలు చేపడుతున్నాయని తెలిపారు. ఈ పరిశీలనలో ఎస్‌వోటూ జీఎం చంద్రశేఖర్, డీజీఎం (సివిల్) కేడీయన్ వరప్రసాద్, ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ వీరారెడ్డి, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



# ఏపీహెచ్‌ఎంఈఎల్‌లో 300 కిలోవాట్ల సౌర విద్యుత్ కేంద్రం ప్రారంభం

- **వర్చువల్‌గా**



**ప్రారంభించిన సింగరేణి సీఎండీ డాక్టర్ బుద్ధప్రకాశ్ జ్యోతి**

- **సువర్ణోత్సవ వేడుకల్లో భాగంగా సీసీ, ఆర్‌సీసీ అంతర్గత రహదారుల ప్రారంభం**

జ్యోతి నగర్ ఎన్టిపిసి, జూలై 29 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్: సింగరేణి అనుబంధ సంస్థ ఆంధ్రప్రదేశ్ హెవీ మెషినరీ అండ్ ఇంజినీరింగ్ లిమిటెడ్ (ఏపీహెచ్‌ఎంఈఎల్)లో ఏర్పాటు చేసిన 300 కిలోవాట్ల సామర్థ్యమున్న సౌర విద్యుత్ కేంద్రాన్ని సింగరేణి భవన్ నుంచి సింగరేణి సంస్థ ఛైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ బుద్ధప్రకాశ్ జ్యోతి బుధవారం వర్చువల్‌గా ప్రారంభించారు. విజయవాడలోని ఏపీహెచ్‌ఎంఈఎల్‌లో సువర్ణోత్సవ వేడుకల సందర్భంగా నిర్మించిన సీసీ, ఆర్‌సీసీ అంతర్గత రహదారులను కూడా ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ బుద్ధప్రకాశ్ జ్యోతి మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి, విద్యుత్ శాఖ మంత్రి మల్లు భట్టి వి ( s ˊ వ ా ం ˊ ¿ మార్గదర్శకత్వంలో సింగరేణితో పాటు ఏపీహెచ్‌ఎంఈఎల్‌ను కూడా మరింత బలోపేతం చేస్తూ వ్యాపార విస్తరణకు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ఏపీహెచ్‌ఎంఈఎల్ ఉద్యోగులను అభినందిస్తూ సంస్థ 50 ఏళ్ల చరిత్రలోనే అత్యధికంగా ?63.13 కోట్ల టర్నోవర్, ?23.33 కోట్ల నికర లాభం సాధించడం గర్వకారణమన్నారు. గత ఏడాది ఉప ముఖ్యమంత్రి సంస్థను సందర్శించిన సందర్భంగా ఇచ్చిన సూచనలు, ప్రోత్సాహంతోనే ఈ విజయాలు సాధ్యమయ్యాయని పేర్కొన్నారు. అదే సమయంలో ప్లాంట్ మౌలిక సదుపాయాల అభివృద్ధికి ఇచ్చిన హామీ మేరకు సీసీ, ఆర్‌సీసీ రహదారుల నిర్మాణం పూర్తి చేసినట్లు తెలిపారు. 1976 సెప్టెంబర్ 1న స్థాపితమైన ఏపీహెచ్‌ఎంఈఎల్ ప్రస్తుతం సువర్ణోత్సవ సంవత్సరంలోకి అడుగుపెట్టిందని పేర్కొంటూ, ప్రస్తుతం తయారు చేస్తున్న యంత్రాలు, పరికరాలు, విడిభాగాలకే పరిమితం కాకుండా ఇతర పారిశ్రామిక రంగాల అవసరాలకు అనుగుణంగా కొత్త ఉత్పత్తుల తయారుపై దృష్టి సారించాలని సూచించారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం స్వీకరణతో పాటు సంస్థ అభివృద్ధికి సింగరేణి అన్ని విధాలా సహకారం అందిస్తుందని హామీ ఇచ్చారు. ప్రస్తుతం ఏపీహెచ్‌ఎంఈఎల్ తయారీ కేంద్రం, ఉద్యోగుల నివాస కాలనీ విద్యుత్ వినియోగానికి సంవత్సరానికి సుమారు ?60 లక్షలు ఖర్చు చేస్తోంది. ?1.24 కోట్ల వ్యయంతో ఏర్పాటు చేసిన 300 కిలోవాట్ల సౌర విద్యుత్ కేంద్రం ద్వారా ఏటా సుమారు ?24 లక్షల విద్యుత్ వ్యయం ఆదా కానుంది. ఈ పెట్టుబడి ఐదేళ్లలోనే తిరిగి సమకూరడంతో పాటు పునరుత్పాదక ఇంధన వినియోగం, పర్యావరణ పరిరక్షణకు దోహదం చేయనుంది. కార్యక్రమంలో ఏపీహెచ్‌ఎంఈఎల్ ఛైర్మన్ ఎన్.వి.కె. శ్రీనివాస్ మాట్లాడుతూ సింగరేణి, కోల్ ఇండియా, ఎన్‌ఎండీసీ నుంచి వచ్చిన పనులను నిర్ణీత గడువులో విజయవంతంగా పూర్తి చేశామని, భవిష్యత్తులో సంస్థను మరింత విస్తరించేందుకు కార్యాచరణ రూపొందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగరేణి డైరెక్టర్లు ఎల్.వి. సూర్యనారాయణ, కె. వెంకటేశ్వర్లు, గౌతమ్ పోత్రు, ఎం. తిరుమలరావు, కార్యనిర్వాహక సంచాలకుడు (బొగ్గు రవాణా) బి. వెంకన్న, ప్రధాన మహాప్రబంధకుడు (సమన్వయం, మార్కెటింగ్) టి. శ్రీనివాస్, ఏపీహెచ్‌ఎంఈఎల్ మేనేజింగ్ డైరెక్టర్ ఎం. ఎర్రన్నతో పాటు సంస్థ ఉన్నతాధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.










## బూత్ స్థాయిలో పార్టీల బలోపేతానికి కృషి చేయాలి

- **తహసీల్దార్ బి. బాలకిషన్**

మహబూబాబాద్ జిల్లా/ గంగారం/ జులై 29(అక్షరం న్యూస్ ) గంగారం మండల కేంద్రంలో
బూత్ స్థాయిలో పార్టీలని మరింత బలోపేతం చేయడంతో పాటు ఓటరు జాబితా సవరణలను పారదర్శకంగా, సకాలంలో పూర్తి చేయాలని గంగారం తహసీల్దార్ బి బాలకిషన్ బీఎల్ఏలకు సూచించారు. గంగారం రెవెన్యూ కార్యాలయంలో బుధవారం గంగారం మండల, కేంద్రంలో నా×= బూత్ లెవల్ ఏజెంట్లతో (బీఎల్ఏలు) నిర్వహించిన సమీక్ష సమావేశంలో తహసీల్దార్
మాట్లాడుతూ...ప్రతి బూత్‌లో పార్టీ కార్యకలాపాలను చురుగ్గా నిర్వహిస్తూ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని సూచించారు. కొత్తగా అర్హత పొందిన ఓటర్ల పేర్ల నమోదుతో పాటు ఓటరు జాబితాలోని తప్పులను సరిదిద్దడం, మార్పులు, చేర్పులు నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించి, వారి సమస్యలను ఎప్పటికప్పుడు గుర్తించి పరిష్కారానికి కృషి చేయాలని తహసీల్దార్ సూచించారు. పార్టీలకు బీఎల్ఏలు వెన్నెముకలుగా పనిచేస్తూ ప్రతి బూత్‌లో సమన్వయంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బిఆర్ఎస్ పార్టీ నాయకులు రెవెన్యూ సిబ్బంది బీఎల్ఏలు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## వీర్లపల్లిలో వరద ప్రభావిత ప్రాంతాలను పరిశీలించిన మేయర్, కమిషనర్



జ్యోతి నగర్ ఎన్టిపిసి జూలై 29 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

రామగుండం నగరపాలక సంస్థ పరిధిలోని 21వ డివిజన్ వీర్లపల్లి ప్రాంతంలో మంగళవారం రాత్రి నుంచి కురుస్తున్న భారీ వర్షాల కారణంగా వరద నీరు ఇళ్లలోకి చేరి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఎరువుల కర్మాగారానికి సంబంధించిన ప్రహరీ గోడ కూలిపోవడంతో పాటు కర్మాగారంలో నిల్వ ఉన్న నీటిని బయటకు వదలడం వల్ల వరద ఉధ్ధృతి మరింత పెరిగి వీర్లపల్లి ప్రాంతం జలమయమైంది. ఈ పరిస్థితిని తెలుసుకున్న నగర మేయర్ మహంకాళి స్వామి, నగరపాలక సంస్థ కమిషనర్, 21వ డివిజన్ కార్పొరేటర్ కందుల స్వరూప సతీష్, డీసీపీ, ఏసీపీ, టూ టౌన్ సీఐతో పాటు ఇతర అధికారులు ఘటనాస్థలికి చేరుకుని పరిస్థితిని పరిశీలించారు. బాధితులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వరద నీరు త్వరగా తొలగించేలా తక్షణ చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించడంతో పాటు బాధితులకు అవసరమైన సహాయ సహకారాలు అందించాలని సూచించారు. అధికారులు సహాయక చర్యలను వేగవంతం చేసి ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపట్టారు.

## భారీ వర్షాలతో భవన నిర్మాణ కార్మికులు అప్రమత్తంగా ఉండాలి

- పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు చిలువేరు స్వామి



రామగిరి (పెద్దపెల్లి జిల్లా) జులై 29 అక్షరం న్యూస్:

రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో భవన నిర్మాణ కార్మికులు అత్యంత అప్రమత్తంగా ఉండాలని భవన నిర్మాణ కార్మిక సమైక్య సంఘం పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు చిలువేరు స్వామి సూచించారు. భారీ వర్షాల కారణంగా నిర్మాణ స్థలాల్లో ప్రమాదాలు జరిగే అవకాశం ఎక్కువగా ఉంటుందని, కార్మికులు భద్రతా నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని ఆయన అన్నారు. ముఖ్యంగా వర్షాలకు తడిసి బలహీనపడిన పాత గోడలు, శిథిలావస్థలో ఉన్న నిర్మాణాల వద్ద పనులు చేయవద్దని సూచించారు. అలాంటి గోడలు ఎప్పుడైనా కూలిపోయే ప్రమాదం ఉండడంతో కార్మికులు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. అదేవిధంగా ఎత్తైన భవనాలపై పనిచేసే సమయంలో తప్పనిసరిగా రక్షణ పరికరాలు ధరించాలని, విద్యుత్ తీగలు, నీటితో నిండిన గుంతలు, జారుడు ప్రదేశాల వద్ద ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని పేర్కొన్నారు. అత్యవసర పరిస్థితులు మినహా భారీ వర్షాల సమయంలో పనులకు దూరంగా ఉండాలని, కార్మికుల ప్రాణ భద్రతే అత్యంత ముఖ్యమని అన్నారు. గృహ నిర్మాణ యజమానులు కూడా కార్మికుల భద్రతకు ప్రాధాన్యత ఇస్తూ అవసరమైన అన్ని భద్రతా చర్యలు చేపట్టాలని చిలువేరు స్వామి కోరారు.

## వి.బి.జీ రామ్ జీ (ఉపాధి హామీ) ఉద్యోగులకు పే స్కేల్ అమలు చేయాలి




రామగిరి (పెద్దపల్లి జిల్లా) జూలై 29 అక్షరం న్యూస్:

పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం ఎంపీడీఓ బద్రి శైలజా రాణి వి.బి.జీ రామ్ జీ (ఉపాధి హామీ) ఉద్యోగులు బుధవారం సమ్మె నోటీసు ఇచ్చారు.

గ్రామీణాభివృద్ధి శాఖ పరిధిలోని ఎస్ఆర్డీఎస్, (వీబీ జీ రాంజీ) ఎన్టీఈ ఉద్యోగులు తమ న్యాయమైన డిమాండ్ల పరిష్కారం కోసం నిరసన బాట పట్టాలని నిర్ణయించారు. 3 నెలలుగా వేతనాలు రాక తీవ్ర ఆర్థిక, మానసిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, తక్షణమే బకాయి వేతనాలు విడుదల చేయాలని ఎస్ఆర్డీఎస్ ఎంప్లాయిూస్ జాయింట్ యాక్షన్ కమిటీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. 2026 ఆగస్టు 15 నాటికి నూతన హెచ్ఎర్ పాలసీని అమలు చేస్తూ ఉత్తర్వులు ఇవ్వాలని, 3 నెలల వేతనాలను ఒకేసారి విడుదల చేయాలని, ప్రతి నెలా 1వ తేదీనే జీతాలు చెల్లించాలని, గ్రేడ్ పే, పదోన్న తులు, బడ్జెట్, ట్రావెల్ అలవెన్సుల సమస్యలను వెంటనే పరి ష్కరించాలని జేఏసీ డిమాండ్ చేసింది. తమ డిమాండ్లను పరి ష్కరించకపోతే దశలవారీగా నిరసనకు దిగుతామని హెచ్చరించింది. ఆగస్టు 15 నాటికి ప్రభుత్వం నుంచి స్పష్టమైన ప్రకటన రాకపోతే, 16వ తేదీ నుంచి రాష్ట్రవ్యాప్తంగా నిరస నలు, తీవ్రస్థాయి ఆందోళనలు చేపడతామని జేఏసీ రాష్ట్ర ట్రెజరర్ కొండ సత్యనారాయణ స్పష్టం చేశారు. ఈ కార్య క్రమములో టీజీర్డ్ జేఏసీ రాష్ట్ర ట్రెజరర్ కొండ. సత్యనారాయణ, ఇంజనీరింగ్ కన్సల్టెంట్. వి. మౌనిక, సాంకేతిక సహాయకులు. మల్క అఖిల, నేరెళ్ల సుప్రియ పాల్గొని డిమాండ్ చేశారు.

# భారీ వర్షాలపై పోలీసుల అప్రమత్తత...





- వరద ప్రభావిత ప్రాంతాల్లో పోలీస్ కమిషనర్ క్షేత్రస్థాయి పరిశీలన

జ్యోతి నగర్ ఎన్టిపిసి జూలై 29 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

రామగుండం పోలీస్ కమిషనరేట్ పెద్దపల్లి జోన్ గోదావరిఖని టూ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా ఆర్ఎఫ్‌సీఎల్ ప్రాంతంలోని వరద నీరు డ్రైనేజీ కాలువల ద్వారా వీర్లపల్లి గ్రామంలోకి చేరడంతో ఆ ప్రాంతాన్ని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ పరిశీలనలో గోదావరిఖని ఏసీపీ ఎం.రమేష్, గోదావరిఖని టూ టౌన్ ఇన్‌స్పెక్టర్ ప్రసాద్‌రావు, గోదావరిఖని వన్‌టౌన్ ఇన్‌స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వరద ప్రభావిత ప్రాంతాలను పరిశీలించిన కమిషనర్, భారీ వర్షాల కారణంగా వరద ప్రవాహం అధికంగా ఉన్నందున ప్రజలతో పాటు పోలీసు అధికారులు, సిబ్బంది కూడా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఇండ్లలోకి వరద నీరు చేరే ప్రమాదం ఉన్నట్లయితే వెంటనే బాధితులను సురక్షిత ప్రాంతాలకు తరలించేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, ప్రజల రక్షణ కోసం పోలీసులు 24ఐ7 అప్రమత్తంగా ఉండి ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటారని తెలిపారు. భారీ వర్షాల కారణంగా వాగులు, వంకలు, చెరువులు, నదుల్లో వరద ప్రవాహం ఉధ్ధృతంగా ఉన్నందున వాటి వద్దకు ఎవరూ వెళ్లరాదని సూచించారు. గోదావరి, మానేరు నదుల పరివాహక ప్రాంతాల ప్రజలు మరింత అప్రమత్తంగా ఉండాలని, చెరువులు, వాగులు, ప్రాజెక్టుల వద్దకు ప్రజలు, మత్స్యకారులు ఎట్టి పరిస్థితుల్లోనూ చేపల వేటకు వెళ్లవద్దని సూచించారు. వర్షపు నీటి కారణంగా రహదారులపై వాహనాలు అదుపు తప్పే ప్రమాదం ఉన్నందున వాహనదారులు పరిమిత వేగంతో, అత్యంత జాగ్రత్తగా వాహనాలు నడపాలని సూచించారు. పిల్లలు, యువకులు చెరువులు, నదుల వద్దకు సెల్ఫీలు దిగడానికి లేదా ఈత కొట్టడానికి వెళ్లకుండా తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని కోరారు. విపత్కర పరిస్థితుల్లో ప్రజలకు సేవలందించేందుకు జిల్లా పోలీసు అధికారులు, సిబ్బంది ఎల్లప్పుడూ సిద్ధంగా ఉన్నారని తెలిపారు. ఎలాంటి అత్యవసర సహాయం అవసరమైనా వెంటనే డయల్-100కు కాల్ చేయాలని లేదా సమీపంలోని స్థానిక పోలీసు అధికారులను సంప్రదించాలని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ సూచించారు.

# ఎడతెరిపి వర్షాలతో అతలాకుతలమైన రామగుండం పారిశ్రామిక ప్రాంతం







- లోతట్టు ప్రాంతాల్లోకి వరద నీరు.. సింగరేణి బొగ్గు ఉత్పత్తికి అంతరాయం
- అధికారుల అప్రమత్తత.. సహాయక చర్యల పర్యవేక్షణ



జ్యోతి నగర్ ఎన్టిపిసి, జూలై 29 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్: రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో మంగళవారం రాత్రి నుంచి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలతో జనజీవనం అస్తవ్యస్తమైంది. మంగళవారం సాయంత్రం నుంచి బుధవారం సాయంత్రం వరకు దాదాపు 132 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైనట్లు సమాచారం. భారీ వర్షాలకు లోతట్టు ప్రాంతాలు జలమయమవగా, అనేక కాలనీలు బురదమయంగా మారాయి. రహదారులపై నీరు నిలిచిపోవడంతో వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది.



ఉద్యోగులు, విద్యార్థులు, సాధారణ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఫైవ్ ఇంక్లైన్ నుంచి టూ ఇంక్లైన్‌కు వెళ్లే మోరి వరద నీటితో ఉప్పొంగి ప్రవహించడంతో కార్మికుల రాకపోకలు కొంతసేపు నిలిచిపోయాయి. వీర్లపల్లి, శాలపల్లి, పోరట్‌పల్లి తదితర ప్రాంతాల్లో వాగులు, కాలువలు పొంగిపొర్లడంతో వరద నీరు రహదారులపైకి చేరింది. పలు ప్రాంతాల్లో ఇళ్లలోకి వర్షపు నీరు చేరడంతో ప్రజలు ఆందోళనకు గురయ్యారు. కాలనీల్లో మురుగు నీరు నిల్వ ఉండటంతో దోమల వ్యాప్తి, అంటువ్యాధులు ప్రబలే ప్రమాదం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. భారీ వర్షాల ప్రభావం సింగరేణి బొగ్గు ఉత్పత్తిపైనా పడింది. ఓపెన్‌కాస్ట్ గనుల్లో భారీగా నీరు చేరడంతో తవ్వకాలు నిలిచిపోయాయి. యంత్రాల నిర్వహణ, బొగ్గు రవాణా పనులు కూడా దెబ్బతినడంతో ఉత్పత్తికి అంతరాయం ఏర్పడింది. గనుల్లోని నీటిని తొలగించి సాధారణ పరిస్థితులు నెలకొల్పేందుకు అధికారులు చర్యలు చేపట్టారు. వర్షాల నేపథ్యంలో రామగుండం నగర మేయర్ మహంకాళి స్వామి, మున్సిపల్ కమిషనర్ అరుణ శ్రీ, రామగుండం పోలీసు కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ తదితర అధికారులు వరద ప్రభావిత ప్రాంతాలను పరిశీలించారు. లోతట్టు ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేయడంతో పాటు, ఎక్కడా ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా అవసరమైన జాగ్రత్త చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ సహాయక చర్యలను కొనసాగిస్తున్నారు.



## నైపుణ్యాభివృద్ధి కోర్సుల శిక్షకురాళ్లకు దరఖాస్తుల ఆహ్వానం

**• సింగరేణి సేవా సమితి ప్రకటన**



రామగిరి, పెద్దపల్లి జిల్లా జూలై 29 (అక్షరం న్యూస్):
2026--27 ఆర్థిక సంవత్సరానికి గాను రామగుండం-3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాల సింగరేణి సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహించనున్న నైపుణ్యాభివృద్ధి కోర్సులకు శిక్షకురాళ్లుగా పనిచేయడానికి ఆసక్తి, అర్హత, అనుభవం కలిగిన మహిళల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు రామగుండం-3 ఏరియా పర్సనల్ విభాగాధిపతి బి. సుదర్శనం బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.టైలరింగ్, మగ్గం వర్క్స్, స్పోకెన్ ఇంగ్లీష్, జూట్ బ్యాగ్స్ తయారీ తదితర నైపుణ్యాభివృద్ధి కోర్సులకు శిక్షణ అందించేందుకు సింగరేణి ఉద్యోగుల కుటుంబ మహిళలు, అలాగే పరిసర గ్రామాల మహిళలు దరఖాస్తు చేసుకోవచ్చని పేర్కొన్నారు.దరఖాస్తుతో పాటు సంబంధిత విభాగంలో అనుభవ ధ్రువీకరణ పత్రాలు, ఆధార్ కార్డు, విద్యార్హత ధ్రువీకరణ పత్రాలను జతచేసి ఆగస్టు 10, 2026 సాయంత్రం 5 గంటలలోపు రామగుండం-3 ఏరియా జీఎం కార్యాలయంలోని పర్సనల్ విభాగానికి అందజేయాలని సూచించారు.ఇతర పూర్తి వివరాల కోసం రామగుండం-3 ఏరియా పర్సనల్ విభాగాన్ని సంప్రదించాలని పర్సనల్ విభాగాధిపతి బి. సుదర్శనం కోరారు.

## ప్రభుత్వ పాఠశాలలోకి భారీగా వరద నీరు

**• విద్యార్థులకు సెలవు... పరిశీలించిన సర్పంచ్**



రామగిరి (పెద్దపల్లి జిల్లా) జూలై 29 అక్షరం న్యూస్:
రామగిరి మండలం రత్నాపూర్ ప్రభుత్వ పాఠశాలలోకి బుధవారం వరద నీరు భారీగా వచ్చింది. భారీగా వర్షం కురియడంతో పక్కనే ఉన్న నాలా పొంగిపొర్లింది. దీంతో నాలా నిండిపోయి పాఠశాలలోకి వరద నీరు ప్రవహించింది. సెంటినరీ కాలనీ, రామ్ నగర్ లద్నాపూర్ పాత, కొత్త ప్లాట్స్ లలో నుండి రామగిరి ఖిల్లా నుండి వచ్చే వరద నీరు ఈ నాలా గుండా ప్రవహించడంతో ఈ దుస్థితి ఏర్పడింది. ఈ విషయం తెలుసుకున్న స్థానిక సర్పంచ్పల్లె ప్రతిమ పీవీరావు, సెక్రటరీ గంగుల సంతోష్ పాఠశాలకు చేరుకొని అక్కడ స్థితిగతులను పరిశీలించారు. భారీగా వరద నీరు చేయడంతో విద్యార్థులకు సెలవు ప్రకటించడం జరిగింది.

## భారీ వర్షాల కు ప్రజలు అప్రమత్తంగా ఉండాలి తహసిల్దార్ వనజ




ఓదెల పెద్దపల్లి జులై 29అక్షరం న్యూస్
భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అధికారులు అప్రమత్తంగా ఉండాలని రానున్న 36 గంటల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నాయని అన్నారు మండల పరిధిలో ఉన్న 22 గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తహసిల్దార్ బి వనజ పేర్కొన్నారు ఈ సందర్భంగా బుధవారం అక్షరం పత్రిక ప్రతినిధితో మాట్లాడుతూమంగళవారం రాత్రి నుండి కురుస్తున్న భారీ వర్షాలకు చెరువులు కుంటలు నీటితో నిండిపోయి ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నందున ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని భారీ వరద ప్రవాహం సమయంలో కాలువలు చెరువులు వంటి జల వనరుల వద్దకు వెళ్లకుండా జాగ్రత్తగా ఉండాలని అన్నారు అంతేకాకుండా రైతులు కరెంటు బావుల కాడికి గాని బోర్ల కాడికి గాని వెళ్లి స్టార్టర్ డబ్బాలు ముట్టుకో రాదని కరెంటు ప్రమాదం జరిగే అవకాశాలు ఉన్నందున ఏదైనా సమస్య ఉంటే సంబంధిత అధికారులకు తెలియజేయాలని అదేవిధంగా ఇనుప కరెంటు పోల్స్ ఇనుప తీగల కు కరెంటు అచ్చి ప్రమాదం జరిగే అవకాశం ఉన్నందున వాటిపై జాగ్రత్తగా ఉండాలని మరియు శిథిలావస్థలో ఉన్న ఇళ్లల్లో ఎవరు ఉండకూడదని సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని సూచించారు నీటి ప్రవాహం ఉన్న ప్రాంతాలకు ప్రజలు వెళ్లకూడదని ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నందున ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని పేర్కొన్నారు.

### అంతర్జాతీయ పులుల దినోత్సవం సందర్భంగా

# విద్యార్థుల్లో "పులుల సంరక్షణపై" అవగాహన






**• కొత్తగూడ రేంజ్ ఆఫీసర్ వంశీకృష్ణ యాదవ్**

మహబూబాబాద్ జిల్లా/ కొత్తగూడ/ జూలై 29(అక్షరం న్యూస్ ) కొత్తగూడ మండల కేంద్రంలో
అంతర్జాతీయ పులుల దినోత్సవాన్ని పురస్కరించుకుని అటవీ శాఖ ఆధ్వర్యంలో కొత్తగూడ మండలంలోని ఆశ్రమ ఉన్నత పాఠశాలలో "లిపులుల సంరక్షణ -- అడవులకు వాటి ప్రాముఖ్యతలి" అనే అంశంపై వ్యాసరచన పోటీని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు విశేష ఉత్సాహంతో పాల్గొని పులుల పరిరక్షణపై తమ అవగాహనను, ఆలోచనలను వ్యాసాల రూపంలో వ్యక్తపరిచారు.పోటీలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన మొదటి మూడు స్థానాల్లో నిలిచిన విద్యార్థులకు నగదు బహుమతులు అందజేయగా, పాల్గొన్న మిగతా విద్యార్థులందరికీ ప్రోత్సాహక బహుమతులు అందించి అభినందించారు.ఈ సందర్భంగా కొత్తగూడ రేంజ్ ఆఫీసర్ లివంశీలి మాట్లాడుతూ, పులులు అడవుల సమతుల్య వ్యవస్థకు అత్యంత కీలకమైన జీవులని అన్నారు. పులులు ఉంటేనే అడవులు ఆరోగ్యంగా ఉంటాయని, అడవులు బాగుంటేనే ప్రకృతి సమతుల్యత, వర్షపాతం, జీవవైవిధ్యం పరిరక్షించబడతాయని వివరించారు.విద్యార్థులు చిన్నప్పటి నుంచే పర్యావరణ పరిరక్షణపై అవగాహన పెంపొందించుకోవాలని, అడవులు, వన్యప్రాణులను కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత అని సూచించారు. పులుల సంరక్షణపై ప్రజల్లో చైతన్యం తీసుకురావడంలో విద్యార్థులే ముఖ్య పాత్ర పోషించాలని ఆయన పిలుపునిచ్చారు.విద్యార్థుల్లో ప్రకృతి, వన్యప్రాణుల సంరక్షణ పై బాధ్యతాయుతమైన భావన పెంపొందించేందుకు అటవీ శాఖ ఇలాంటి అవగాహన కార్యక్రమాలు నిరంతరం నిర్వహిస్తుందని రేంజ్ ఆఫీసర్ వంశీ తెలిపారు. కార్యక్రమంలో అటవీ శాఖ సిబ్బంది, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# వైభవంగా శ్రీ గురు (వ్యాస) పూర్ణిమ మహోత్సవం





**• ముఖ్య అతిథిగా ప్రత్యేక పూజలలో పాల్గొన్న ఆర్జీ-3 జి ఎం సుంకరి మధుసూదన్**

రామగిరి, పెద్దపల్లి జిల్లా జూలై 29 (అక్షరం న్యూస్):
రామగిరి మండలం పన్నూర్ గ్రామ పంచాయతీ పరిధిలోని సెంటినరీ కాలనీలో ఉన్న శ్రీ కోదండ రామాలయం--శ్రీ షిర్డీ సాయిబాబా మందిరంలో బుధవారం శ్రీ గురు (వ్యాస) పూర్ణిమ మహోత్సవాన్ని భక్తిశ్రద్ధలతో వైభవంగా నిర్వహించనున్నట్లు స్థానాచార్యులు గోవర్ధనగిరి వేణుమనోహరాచార్యులు, ఆలయ ప్రధాన పూజారి గోవర్ధనగిరి శ్యామసుందరాచార్యులు తెలిపారు.గురు పూర్ణిమ సందర్భంగా ఉదయం నగర సంకీర్తనతో కార్యక్రమాలు ప్రారంభమై, కాకడ హారతి, గణపతి పూజ, రక్షాబంధనం, శతఘటాభిషేకం, శ్రీ సాయినాథుని సహస్రనామార్చన, మధ్యాహ్న హారతి, తీర్థప్రసాదం, మహా అన్నప్రసాద వితరణ నిర్వహించనున్నారు. సాయంత్రం సంధ్య హారతి, పల్లకి సేవ, భజన కార్యక్రమాలు, సేజ హారతితో మహోత్సవం ముగియనుంది.ఈ మహోత్సవానికి ఆర్జీ-3 జనరల్ మేనేజర్ సుంకరి మధుసూదన్ ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొననున్నారు.
కార్యక్రమ ఏర్పాట్లను ఆలయ కమిటీ వర్కింగ్ చైర్మన్ వనం రాంచందర్ రావు, చైర్మన్ గంట వెంకటరమణ రెడ్డి, వైస్ చైర్మన్లు కాటం సత్యం, కోరుకొప్పుల తులసిరామ్ గౌడ్, తిప్పర్తి రవీందర్ రెడ్డి, ట్రెజరర్ ఎలిశెట్టి విశ్వేశ్వర్, సెక్రటరీ ముప్పిడి రవీందర్, జాయింట్ సెక్రటరీ ఏగోలపు సత్యనారాయణ గౌడ్ పర్యవేక్షిస్తున్నారు.ఈ పుణ్య మహోత్సవంలో భక్తులు కుటుంబ సమేతంగా అధిక సంఖ్యలో పాల్గొని శ్రీ సచ్చిదానంద సద్గురు సాయినాథుని ఆశీస్సులు పొందాలని ఆలయ కమిటీ విజ్ఞప్తి చేసింది.



# ప్రతి విద్యార్థి రాణించినప్పుడే విద్యా వ్యవస్థకు సార్థకత..

**• కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్..**



సూర్యాపేట టౌన్ జులై 29(అక్షరం న్యూస్ )
సూర్యాపేట జిల్లాను విద్యా రంగంలో మరింత అగ్రపథాన నిలిపేందుకు ఉపాధ్యాయులు నడుం బిగించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ పిలుపునిచ్చారు. స్థానిక జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్స్, కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్లకు నిర్వహిస్తున్న మూడు రోజుల సమగ్ర వృత్యంతర శిక్షణ కార్యక్రమాన్ని బుధవారం కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయుల బోధనా పద్ధతులు, బాధ్యతలపై దిశా నిర్దేశం చేశారు. 2025-26 విద్యా సంవత్సరానికి గానూ పర్ఫామెన్స్ గ్రేడింగ్ ఇండెక్స్ లో సూర్యాపేట జిల్లా ప్రచేష్టలో మొదటి స్థానాన్ని సాధించడం పట్ల కలెక్టర్ హర్షం వ్యక్తం చేస్తూ విద్యాశాఖ బృందాన్ని అభినందించారు.

### ఆ పాత పద్ధతులు వద్దు.. కొత్తగా బోధించండి..

ప్రపంచీకరణ వేగంగా విస్తరిస్తున్న తరుణంలో విద్యార్థుల భవిష్యత్తు అవసరాలను గుర్తించి తరగతి గది బోధన సాగాలని కలెక్టర్ స్పష్టం చేశారు. కేవలం పుస్తకాలకే పరిమితం కాకుండా.. కృత్యాధార బోధన, ప్రయోగాలు, ప్రాజెక్టులు, గ్రూప్ డిస్కషన్స్ ద్వారా విద్యార్థుల నైపుణ్యాలను పెంపొందించాలని సూచించారు. పాఠశాలల్లో ఏర్పాటు చేసిన ఇంటరాక్టివ్ ఫ్లాట్ ప్యానెల్స్ ను ఉపాధ్యాయులు సమర్థవంతంగా ఉపయోగించుకోవాలని ఆదేశించారు. చదువుతో పాటు విద్యార్థులు సర్వతోముఖాభివృద్ధి సాధించేలా పర్యవేక్షించడానికి ప్రధానోపాధ్యాయులు నాయకత్వ లక్షణాలను అలవర్చుకోవాలని పిలుపునిచ్చారు.

### తోటలో అన్ని పూలూ వికసించాలి

ఒక తోటలోని కొన్ని మొక్కలు మాత్రమే పూలిస్తే ఆ తోటకు అందం రాదని అన్ని మొక్కలూ పూలు పూసి వికసిస్తేనే ఆ శోభనిస్తుందని, అలాగే క్లాస్ రూమ్‌లో కేవలం కొందరు విద్యార్థులు మాత్రమే కాకుండా, ప్రతి ఒక్కరూ రాణించి ఉత్తమ ఫలితాలు సాధించినప్పుడే విద్యా వ్యవస్థ అసలైన లక్ష్యం నెరవేరుతుందని కలెక్టర్ ఉదాహరణతో వివరించారు. ప్రతి విద్యార్థి నైపుణ్యాలు సాధించేలా చూడాల్సిన పూర్తి బాధ్యత ప్రధానోపాధ్యాయులదేనని, సూర్యాపేట జిల్లాను విద్యా రంగంలో మరింత మెరుగైన స్థానంలో నింపాలని స్పష్టం చేశారు. కార్యక్రమంలో డీఈవో కే. అశోక్, సెక్టోరియల్ అధికారులు హరికృష్ణ, రేణుక, సెంటర్ ఇంచార్జ్ నాగరాణి, జిల్లా రిసోర్స్ పర్సన్లు శ్రీహరి శ్రవణ్, సత్యనారాయణ రెడ్డి, యోగానంద్ తదితరులు పాల్గొన్నారు.

## దంచి కొడుతున్న వానలు అన్నదాతల ఆనందం

### చెరువును తలపిస్తున్న పంట పొలాలు



ఓదెల పెద్దపల్లి జూలై 29అక్షరం న్యూస్

సూపర్ ఎలినినో ప్రభావంతో వర్షాలేపడ వని అధికారులు ప్రభుత్వం గంటపదంగా చెబుతున్న దానికి భిన్నంగా మంగళవారం రాత్రి నుండి బుధవారం కురిసిన వర్షపాతం 42.8 నమోదయింది ఈ వర్షానికి పంట పొలాలు చెరువుల కనిపిస్తున్నాయి ఎక్కడ చూసిన నీరే చెరువులు మత్తడి తొక్కేందుకు పరవళ్ళు ఊరుతున్నాయి అది చూసి రైతన్న ఆనందానికి అదుపు లేకుండా పోయిందని చెప్పకనే చెప్పచ్చు ఎందుకంటే ప్రభుత్వం అధికారులు



వర్షాలు లేవని వేసిన వరి పొలాలు ఎండిపోతావని నీరు లేక బోర్లు బావులు ఎక్కడికక్కడ నీరు లేక ఎండిపోవడం జరుగుతుందని రైతులు అనేక నష్ట పోవాల్సి వస్తుందని అధికారులు గ్రామాలలో అవగాహన కార్యక్రమాలు పెట్టి చెప్పారు దానికి భిన్నంగా విపరీతమైన వర్షం కురవడంతో రైతు ముఖాలలో ఆనందం వ్యక్తం అవుతుంది ఎక్కడ చూసినా వర్షపు నీరే ఏ పొలంలో చూసిన వర్షపు నీరే పొలాలన్నీ చెరువుల కనబడుతున్నాయి చెరువులు నిండికుండలా మారి సాగునీరు అందించేందుకు సై అంటున్నాయి

చెరువుల తలపిస్తున్న వరి పొలంలో వర్షపు నీరు

బుధవారం కురిసిన భారీవర్షానికి కొమి ర నుండి మల్లికార్జున స్వామి ఆలయానికి పోయే దారిలో కొత్తచెరువు సమీపంలో చెరువును తలపిస్తున్న పంట పొలాల్లో వర్షపు నీరు




## ఆకస్మిక తనిఖీలో నేరేడుచర్ల పీహెచ్‌సీ సేవలకు జిల్లా ప్రోగ్రాం అధికారి ప్రశంసలు



సూర్యాపేట /నేరేడుచర్ల / జూలై 29 / అక్షరం న్యూస్

నేరేడుచర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని (పీహెచ్‌సీ) జిల్లా ప్రోగ్రాం అధికారి డా. ప్రసిద్ధ కుమార్ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ప్రసూతి వార్డు, లేబర్ రూమ్, రోగులకు అందుతున్న వైద్య సేవలను పరిశీలించి వైద్య సిబ్బందితో మాట్లాడారు.పీహెచ్‌సీలో సాధారణ ప్రసవం ద్వారా ఆడబిడ్డకు జన్మనిచ్చిన దేవిని ప్రత్యేకంగా పలకరించి ఆమె ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. తల్లి, శిశువు ఇద్దరూ ఆరోగ్యంగా ఉండడం పట్ల సంతోషం వ్యక్తం చేసిన ఆయన, ప్రభుత్వ ఆసుపత్రిలో సురక్షిత ప్రసవ సేవలు అందిస్తున్న వైద్యురాలు డా. పున్న నాగిని, నర్సింగ్ అధికారులు, సిబ్బందిని అభినందించారు.ప్రసూతి తల్లులకు నాణ్యమైన వైద్య సేవలు, అవసరమైన మందులు, పోషకాహారం, ప్రసవానంతర సంరక్షణను ఎలాంటి లోటు లేకుండా అందించాలని సూచించారు. రోగులతో ఆప్యాయంగా వ్యవహరిస్తూ ప్రభుత్వ వైద్య సేవలపై ప్రజల్లో మరింత విశ్వాసం పెంచేలా పనిచేయాలని సిబ్బందికి సూచించారు.ఈ సందర్భంగా సీఎచ్‌వో సల్వాది శ్రీనివాస్ ఆసుపత్రిలో అందిస్తున్న సేవల వివరాలను జిల్లా ప్రోగ్రాం అధికారికి వివరించారు. నేరేడుచర్ల పీహెచ్‌సీలో సాధారణ ప్రసవాలకు ప్రజల నుంచి మంచి ఆదరణ లభిస్తోందని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రిలో అందుతున్న మెరుగైన వైద్య సేవల వల్ల ప్రజలు విశ్వాసంతో ముందుకు వస్తుండడం సంతోషకరమని డా. ప్రసిద్ధ కుమార్ పేర్కొన్నారు.కార్యక్రమంలో నర్సింగ్ ఆఫీసర్ విజయలక్ష్మి, ఏఎన్‌ఎం సునీత, ఆశా కార్యకర్తలు యశోద, జ్యోతి, ఇతర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



# దేశ భద్రత బిజెపితోనే సాధ్యం

- దేశానికి బిజెపి దిక్సూచి
- మరో 20 సంవత్సరాలు బీజేపీ ప్రభుత్వం పాలన
- రాష్ట్ర బిజెపి సీనియర్ నాయకుడు మున్నూరు రవీందర్

వనపర్తి టౌన్ అక్షరం ప్రతినిధి: వనపర్తి టౌన్ భారతదేశాన్ని 1947 నుంచి వరుసగా 1996 వరకు సుదీర్ఘంగా దేశాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం పరిపాలించిన విషయం గుర్తుపెట్టుకోవాలని కాంగ్రెస్ ప్రభుత్వంలో ఈ దేశాన్ని విచ్ఛిన్నకర చేతుల్లో ఉగ్రవాదుల చేతుల్లో ప్రపంచ దేశాల చేతుల్లో తాకట్టు పెట్టడానికి కుట్ర చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఈ దేశ ప్రజలు అధికారంలోకి రాకుండా 1996 నుంచి 2026 నేటి వరకు వరుసగా భారతీయ జనతా పార్టీ ప్రధాన మంత్రులుగా దేశ ప్రజలు నమ్మకంతో విశ్వాసంతో గెలిపించిన విషయం గుర్తుపెట్టుకోవాలని రాష్ట్ర బిజెపి పార్టీ సీనియర్ నాయకుడు ప్రముఖ సీనియర్ న్యాయవాది వనపర్తి జిల్లా కు చెందిన మున్నూరు రవీందర్ కాంగ్రెస్ వాదులకు గుర్తు చేశారు. ఈ సందర్భంగా ఆయన బుధవారం ఆయన నివాసంలో ప్రజా ప్రతిభ జర్నలిస్టుతో ఆయన కొద్దిసేపు ముచ్చటిస్తూ అనేక ఆసక్తికరమైన విషయాలు బయట పెట్టారు. 1947 నుంచి ఈ దేశంలో ఆనాడు ప్రధానమంత్రిగా స్వర్గీయ జవహర్లాల్ నెహ్రూ 1964 వరకు పని చేశారని ఆ తర్వాత లాల్ బహుదూర్ శాస్త్రి 1964 నుంచి 1966 వరకు ప్రధానమంత్రిగా పనిచేశారని అదే విధంగా ఇందిరాగాంధీ 1966 నుంచి 1977, 1980, 1984 వరకు పని చేశారని ఆ తర్వాత ప్రధానమంత్రిగా మళ్లీ తిరిగి కాంగ్రెస్ పార్టీ నుంచి మాజీ ప్రధాని స్వర్గీ పివి నరసింహారావు 1991 నుంచి 1996 వరకు పనిచేయగా 1996 నుంచి 1998 వరకు బిజెపి పార్టీ నుంచి మాజీ ప్రధాని స్వర్గీయ అటల్ బీహార్ వాజ్పేయి ప్రధానమంత్రిగా పనిచేస్తూ 2004 వరకు ఈ దేశానికి ఆయన చేసిన సేవలు నేటికీ మరపురాని జ్ఞాపకాలుగా మిగిలిపోయినట్లు ఆయన పేర్కొన్నారు. ఆ తర్వాత తిరిగి మళ్లీ కాంగ్రెస్ ప్రధానమంత్రిగా మన్మోహన్ సింగ్ 2004 నుంచి 2014 వరకు పనిచేసిన విషయం ఆ పార్టీ రాష్ట్రస్థాయి జాతీయస్థాయి నాయకులు గుర్తుపెట్టుకోవాలని ఆయన సూచించారు. 2014 నుంచి 2026 వరకు ఈ దేశంలో బిజెపి ప్రధానమంత్రిగా నరేంద్ర మోడీ నాయకత్వంలో ఈ దేశం లో శాంతి భద్రతలు కాపాడుతూ ఈ దేశాన్ని దేశ ప్రజలను సురక్షితంగా సుభిక్షంగా కంటినిండా నిద్రపోయే విధంగా బిజెపి పాలన కొనసాగుతుందని అన్నారు. అలాంటి బిజెపి ప్రభుత్వాన్ని కుప్ప కూల్చడానికి కాంగ్రెస్ పార్టీ కుట్రలు



కుతంత్రాలు చేస్తుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. తిరిగి రాబోయే 20 సంవత్సరాలు ఈ దేశంలో బిజెపి ప్రభుత్వం అధికారంలో ఉండడం ఖాయమని ఆయన భీమ వ్యక్తం చేశారు.ఈ విధంగా ఈ దేశాన్ని అనేకసార్లు కాంగ్రెస్ ప్రభుత్వం పాలించి దేశాన్ని భ్రష్టు పట్టించిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. నీట్ పరీక్ష పత్రం లీకేజీ పేరుతో దేశంలో అధికారం దాహం కోసం రాహుల్ గాంధీ చేస్తున్న కుట్రలు కుతంత్రాలు దేశంలోని యువత తిప్పి కొట్టిన సంగతి గుర్తు చేశారు. భారతీయ జనతా పార్టీ ఈ దేశంలో ఉగ్రవాదాన్ని, నక్సలిజం టెర్రరిజం, అణచివేస్తూ దేశ ప్రజల భద్రత కోసం దేశంలోని 140 కోట్ల మంది ప్రజలు 24 గంటలు సుఖంగా నిద్రపోతున్న సంగతి ఆయన గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఈ ప్రపంచంలోనే అతిపెద్ద పెద్ద కొడుకు అయినా అమెరికా దేశంతో చైనా దేశంతో ఒప్పందాలు పెట్టుకొని ఈ దేశాన్ని తాకట్టు పెట్టడానికి కుట్ర చేస్తుందని మున్నూరు రవీందర్ తీవ్రస్థాయిలో ఆరోపించారు. ఈ దేశంలో కాక్రోస్ పార్టీ అధికారంలోకి రావడానికి కొంతమంది సపోర్ట్ మద్దతు పలుకుతున్నారని ఆయన ఆరోపించారు. దేశంలో అన్ని వర్గాల అభ్యున్నతి కోసం లబ్ధి కోసం కేంద్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అభివృద్ధి పనులను చేపట్టిందని. కులాలకు మతాలకు అతీతంగా ఎస్సీ, ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాలకు చెందిన ప్రజల సంక్షేమం కోసం బిజెపి పార్టీ కట్టుబడి పని చేస్తుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ వంశపరంపరమైన రాజకీయాలు ఈ దేశంలో చేస్తుందని అందుకు నిదర్శనం మాజీ ప్రధానమంత్రి స్వర్గీయ జవహర్లాల్ నెహ్రూ ఆ తర్వాత మాత్మ గాంధీ, ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీ, సోనియాగాంధీ, రాహుల్ గాంధీ, ఈ విధమైన వారసత్వ రాజకీయాలు కాంగ్రెస్ పార్టీ చేస్తుందని భారతీయ జనతా పార్టీలో వంశపరమైన రాజకీయాలు వారసత్వం రాజకీయాలు ఎక్కడ కూడా చేయలేదని గుర్తు చేశా. అధికార దాహం కోసం దేశంలో కాంగ్రెస్ ప్రభుత్వం పుట్టలు కుతంత్రాలు చేస్తూ యువతను రెచ్చగొడుతుందని అయినా కూడా ఈ దేశ ప్రజలు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తీసుకున్న నిర్ణయాలకు సోషల్ మీడియాలో కోట్లాదిమంది ప్రజలు యువకులు నరేంద్ర మోడీకి మద్దతుగా నిలిచిన విషయం గుర్తు చేశారు. నీట్ పరీక్ష పత్రం లీకేజీ పైన బిజెపి ప్రభుత్వం కఠిన నిర్ణయాలు తీసుకున్న సంగతి కూడా గుర్తు చేశారు. దేశంలో ఎక్కడ కూడా పరీక్ష పత్రం లీకేజీ జరుగుతే 10 కోట్ల రూపాయలు జరిమానా తో పాటు పది సంవత్సరాల జైలు శిక్ష విధించడానికి భారతీయ జనతా పార్టీ పార్లమెంటులో ప్రత్యేక చట్టం తెస్తుందని సంగతి కూడా గుర్తు చేశారు. ఇలాంటి గొప్ప సహసోపేతమైన నిర్ణయం బిజెపి ప్రభుత్వం తీసుకున్న సంగతి దేశంలోని యువత మేధావులు విద్యావంతులు గుర్తిస్తున్న సంగతి ఆయన గుర్తు చేశారు. ప్రపంచ దేశాలకు ఈ దేశాన్ని తాకట్టు పెట్టి కాంగ్రెస్ ఈ దేశాన్ని అమ్ముకోవడానికి కుట్ర చేస్తుందని ఆయన తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ప్రపంచ దేశాలలో చైనా దేశం అన్ని దేశాలపై ఆధిపత్యం చేస్తున్న కూడా దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చైనా ,అమెరికా దేశాల కుట్రలను ఎప్పటికప్పుడు తిప్పి కొట్టిన సంగతి ప్రతి ఒక్కరు గుర్తు పెట్టుకోవాలని సూచించారు. ఈ దేశంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే భారతదేశం చైనా దేశానికి అమ్ముకోవడం ఖాయమని ఆయన జోష్యం చెప్పారు. అంతేకాక భారతదేశంలోని యువత ఇతర దేశాలలో ఉపాధి కోసం ఉద్యోగాల కోసం వెళ్లకుండా మనదేశంలోనే అన్ని వసతులు కల్పిస్తూ ఈ దేశంలోని యువతకు బిజెపి ప్రభుత్వం ఉద్యోగపరమైన ఉపాధిపరమైన అవకాశాలు కల్పిస్తుందని మున్నూరు రవీందర్ సూచించారు. అన్ని అవకాశాలు బిజెపి ప్రభుత్వంలోని యువతకు ఈ దేశంలో లభిస్తాయని అందులో ఎలాంటి అనుమానం లేదని అన్నారు. నీట్ పరీక్ష పత్రం లీకేజీలో నిందితులను ఇప్పటికే అరెస్ట్ చేయడం జరిగిందని దోషులకు కఠిన శిక్షలు విధించడం జరుగుతుందని ప్రశ్నాపత్రం లీకేజీ పైన పార్లమెంటులో బిజెపి చర్చకు సవాల్ విసిరిన కూడా కాంగ్రెస్ పార్టీ భయపడి పోయిందని ఆ సంగతి కూడా గుర్తుపెట్టుకోవాలని సూచించారు. ఇప్పటికైనా బుద్ధి తెచ్చుకొని దేశంలో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కేంద్రంలోని బిజెపి పార్టీ ప్రభుత్వానికి పూర్తి మద్దతు ప్రకటిస్తూ మోడీ ప్రభుత్వం అడుగుజాడలో పయనించాలని ఆయన సూచించారు.

### ఆర్జీ-1 సింగరేణి బంగ్లాస్ ఏరియా శ్రీ దుర్గామాత

## ఆలయంలో వైభవంగా గురుపౌర్ణమి శాకంబరి ఉత్సవాలు





జ్యోతి నగర్ ఎన్టిపిసి జూలై 29 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

రామగుండం ఏరియా.1 సింగరేణి బంగ్లాస్ ఏరియా ప్రాంగణంలో వెలసిన శ్రీ దుర్గామాత ఆలయంలో ఆషాఢ మాస గురుపౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకుని బుధవారం శాకంబరి ఉత్సవాలను అత్యంత భక్తిశ్రద్ధలతో వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయాన్ని వివిధ రకాల పూలు, పండ్లు, ఫలాలు, ఆకుకూరలు, కూరగాయలు, పుష్పాలతో శాకంబరి దేవి స్వరూపంగా సుందరంగా అలంకరించి భక్తులను విశేషంగా ఆకట్టుకున్నారు.హిందూ సంప్రదాయంలో ఆషాఢ మాసం అత్యంత పవిత్రమైన మాసంగా భావిస్తారు. ఈ మాసంలో వచ్చే గురుపౌర్ణమి రోజున గురువులను, ఋషులను స్మరించుకోవడం ఆనవాయితీ. శాకంబరి దేవి ప్రకృతి, పంటలు, పచ్చదనం, అన్నపూర్ణ తత్వానికి ప్రతీకగా భావించబడుతుంది. అందువల్ల అమ్మవారిని కూరగాయలు, పండ్లు, ఆకుకూరలతో అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహిస్తే సమృద్ధిగా వర్షాలు కురిసి, పంటలు బాగా పండడంతో పాటు ప్రజలందరికీ సుఖసంతోషాలు, ఆరోగ్యం, ఐశ్వర్యం చేకూరుతాయని భక్తుల విశ్వాసం.ఈ సందర్భంగా భక్తులు అమ్మవారికి విశేష పూజలు, అర్చనలు, ఒడిబియ్యం సమర్పించి రాష్ట్రంలో సమృద్ధిగా వర్షాలు కురవాలని, సింగరేణి సంస్థ మరింత అభివృద్ధి చెందాలని, సంస్థలో పని చేస్తున్న ఉద్యోగులు, కార్మికులు, వారి కుటుంబ సభ్యులు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని, దేశ ప్రజలందరూ శాంతి, సుభిక్షాలతో ఉండాలని అమ్మవారిని వేడుకున్నారు.ప్రతి సంవత్సరం నిర్వహించే శాకంబరి ఉత్సవాలు భక్తుల్లో ఆధ్యాత్మిక చైతన్యాన్ని పెంపొందించడంతో పాటు ప్రకృతి పరిరక్షణ, పర్యావరణ పరిరక్షణ, అన్నదాతల సంక్షేమానికి ప్రతీకగా నిలుస్తాయని నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమం అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు, అన్నదానం పంపిణీ చేశారు.ఈ పవిత్ర ఉత్సవాల్లో సింగరేణి డైరెక్టర్ (ఆపరేషన్స్) శ్రీ ఎల్.వి. సూర్యనారాయణ, మాలతి సూర్యనారాయణ, డైరెక్టర్ (ప్రాజెక్ట్స్ అండ్ ప్లానింగ్) శ్రీమతి వెంకటేశ్వర్లు విజయలక్ష్మి, సీఎంఓ శ్రీ కిరణ్ రాజ్ కుమార్, శ్రీమతి నిర్మల కిరణ్ రాజ్ కుమార్, రామగుండం ఏరియా.1 జనరల్ మేనేజర్ లలిత్ కుమార్, ఆర్.జి-1 సేవా అధ్యక్షురాలు అనిత లలిత్ కుమార్, రెస్క్యూ విభాగానికి చెందిన జియం సతీమణి శ్రీమతి వాణి శ్రీనివాస్ రెడ్డి, ఆర్.జి.2కు చెందిన శ్రీమతి వనజ వెంకటయ్య, శ్రీరాంపూర్ జి.యం. సతీమణి ఉమా శ్రీనివాస్, ఆలయ కమిటీ కార్యదర్శి కె.డి.యన్. వరప్రసాద్ విజయ, ఆలయ కమిటీ సభ్యులు అంజలి, నీరజ, స్వరూప, సునీత, పద్మ, శ్రీదేవి గార్లతో పాటు సింగరేణి బంగ్లాస్ ఏరియాలోని పలువురు ఉన్నతాధికారులు, వారి కుటుంబ సభ్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## ముల్కనూరు అంబేద్కర్ చౌరస్తాలో భారీ గుంతలు. ప్రాణాలతో చెలగాటమాడుతున్న ప్రయాణం

● ప్రాణాలకు ప్రమాదంగా ప్రధాన రహదారి..





హనుమకొండ జిల్లా/ భీమదేవరపల్లి/జూలై 29/అక్షరం న్యూస్:-

భీమదేవరపల్లి మండలంలోని ముల్కనూరు గ్రామంలో అంబేద్కర్ చౌరస్తా వద్ద ప్రధాన రహదారి వర్షాల కారణంగా భారీ గుంతలతో అధ్వాన్నంగా మారింది. గుంతల్లో వర్షపు నీరు నిల్వ ఉండటంతో అవి కనిపించక వాహనదారులు ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.ముల్కనూరు బస్టాండ్ నుంచి హుస్నాబాద్, హనుమకొండ, కొత్తకొండ తదితర ప్రాంతాలకు ప్రతిరోజూ బస్సులు నడుస్తుంటాయి. అలాగే మండలంలోని చుట్టుపక్కల గ్రామాల ప్రజలు ఉద్యోగాలు, వ్యాపారాలు, వైద్య అవసరాలు, ఇతర పనుల నిమిత్తం ఇదే మార్గాన్ని వినియోగిస్తుంటారు.వివిధ పనుల నిమిత్తం బైకులు, ఇతర వాహనాలపై నిత్యం ఈ మార్గంలో రాకపోకలు సాగిస్తుంటారు. అయితే రహదారిపై ఏర్పడిన భారీ గుంతలు ప్రమాదాలకు నిలయంగా మారడంతో వాహనదారులు ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని ప్రయాణించాల్సిన పరిస్థితి నెలకొంది.

గుంతల్లో నీరు నిల్వ ఉండటంతో వాటి లోతు అంచనా వేయలేక ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని ప్రజలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే పలువురు వాహనదారులు అదుపు తప్పి ప్రమాదాలకు గురయ్యే పరిస్థితులు ఏర్పడుతున్నాయని స్థానికులు చెబుతున్నారు.ప్రాణనష్టం సంభవించేలోపు సంబంధిత అధికారులు స్పందించి. రహదారిపై ఏర్పడిన గుంతలను తక్షణమే పూడ్చి మరమ్మతులు చేపట్టి ప్రజలకు సురక్షిత రాకపోకలు కల్పించాలని ప్రయాణికులు, గ్రామస్థులు కోరుతున్నారు.

## ఆత్మకూరు (ఎం) మండలంలో మిన్నంటిన కేహెచ్ఆర్ ఫౌండేషన్ అధినేత జన్మదిన సంబరాలు.

● పల్లెర్లలో అత్యంత వైభవంగా కొప్పుల హరిదీప్ రెడ్డి జన్మదినోత్సవం -- కేక్ కట్ చేసి, పండ్లు పంపిణీ చేసిన బీఆర్ఎస్ శ్రేణులు.



యాదాద్రి భువనగిరి జిల్లా/ అక్షరం న్యూస్/ యాదగిరిగుట్ట / జూల 29 / : బుధవారం రోజు ఆత్మకూరు (ఎం) మండలం పల్లెర్ల గ్రామంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, కేహెచ్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ కొప్పుల హరిదీప్ రెడ్డి జన్మదిన వేడుకలు అత్యంత వైభవంగా, పండుగ వాతావరణంలో ఘనంగా నిర్వహించారు. పల్లెర్ల బీఆర్ఎస్ గ్రామశాఖ ఆధ్వర్యంలో ఈ వేడుకలను అత్యంత కోలాహలంగా ఏర్పాటు చేశారు. గ్రామంలోని ముఖ్య నాయకులు, కార్యకర్తలు మరియు అభిమానులు అంతా ఒకచోట చేరి హరిదీప్ రెడ్డి జన్మదిన సందర్భంగా భారీ కేక్ కట్ చేసి, ఒకరికొకరు మిఠాయిలు తినిపించుకుంటూ శుభాకాంక్షలు తెలుపుకుంటూ సంబరాలు జరుపుకున్నారు. పుట్టినరోజు వేడుకల్లో భాగంగా గ్రామంలోని ప్రజలకు, చిన్నారులకు మరియు పెద్దలకు అరటిపండ్లను పంపిణీ చేస్తూ తమ అభిమానాన్ని చాటుకున్నారు. కేహెచ్ఆర్ ఫౌండేషన్ ద్వారా నిరంతరం సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ, ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండే కొప్పుల హరిదీప్ రెడ్డి ఆయురారోగ్యాలతో, నిండు నూరేళ్లు సంతోషంగా ఉండాలని, భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని పలువురు నాయకులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ,మాజీ ఎంపీటీసీ సభ్యులు మేడి లక్ష్మీ , రామలక్ష్మయ్య, రాజేందర్ గౌడ్,నాగయ్య,వెంకట్ రెడ్డి, నర్సిరెడ్డి, మల్లయ్య, రహిమ్,ముత్తయ్య, మల్లేశం, మత్యగిరి, నరేష్,రవి,ప్రవీణ్, మల్లికార్జున్, నవీన్, శశి కుమార్, క్రాంతి కుమార్, తరుణ్, పల్లెర్ల బీఆర్ఎస్ గ్రామశాఖ నాయకులు, ముఖ్య కార్యకర్తలు, కేహెచ్ఆర్ ఫౌండేషన్ సభ్యులు, గ్రామ పెద్దలు మరియు పెద్ద ఎత్తున యువకులు, అభిమానులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## గురు పౌర్ణిమ వేళ గురువులకు ఘనంగా సన్మానం

● ముల్కనూర్ శ్రీ విశ్వేశ్వర ఆలయంలో శాలువాలతో సత్కరించిన ఆలయ కమిటీ సభ్యులు..



హనుమకొండ జిల్లా/భీమదేవరపల్లి/జూలై 29/అక్షరం న్యూస్:-

గురు పౌర్ణిమ (వ్యాస పౌర్ణిమ) సందర్భంగా హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ గ్రామంలోని శ్రీ విశ్వేశ్వర ఆలయంలో బుధవారం గురువులకు ఘనంగా సన్మానం నిర్వహించారు. తమకు విద్యాబుద్ధులు నేర్పిన రిటైర్డ్ ఉపాధ్యాయులను ఆలయ కమిటీ సభ్యులు శాలువాలతో సత్కరించి కృతజ్ఞతాభివందనాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఉపాధ్యాయులు మన్మోహన్ రెడ్డి, తారాబాయి, కోడూరు సరోజన, లక్ష్మయ్య, రాజిరెడ్డి (పీటీఈ) బండారి రత్నాకర్ దంపతులు గద్ద కొమురన్న సతీమణితో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ గురువులను గౌరవించడం భారతీయ సంస్కృతికి ప్రతీక అని గురు పౌర్ణిమ రోజున వారిని సన్మానించుకోవడం ఆనందదాయకమని పేర్కొన్నారు. శ్రీ విశ్వేశ్వర స్వామి, అయ్యప్ప స్వామి వారి అనుగ్రహంతో గురువులకు వారి కుటుంబ సభ్యులకు ఆయురారోగ్యాలు సుఖసంతోషాలు అష్టైశ్వర్యాలు కలగాలని ఆకాంక్షించారు.కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ కాసాగోని భగత్ సింగ్‌తో పాటు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# గురుపౌర్ణమి వేళ మహోన్నత సేవ 60 మంది యువత రక్తదానం





● వినాయకపురంలో ఘనంగా మెగా స్వచ్ఛంద రక్తదాన శిబిరం

● అశ్వారావుపేట, భద్రాచలం ఏరియా ఆస్పత్రుల వైద్య బృందాల సేవలు

భద్రాద్రి కొత్తగూడెం / అశ్వారావుపేట / జూలై 29 / అక్షరం న్యూస్ :-గురుపౌర్ణమి పవిత్ర పర్వదినాన్ని పురస్కరించుకుని అశ్వారావుపేట మండలం వినాయకపురం గ్రామంలో నిర్వహించిన మెగా స్వచ్ఛంద రక్తదాన శిబిరం సేవాస్ఫూర్తికి ప్రతీకగా నిలిచింది. గ్రామంలోని ఉమా చంద్ర ఫంక్షన్ హాల్‌లో బిర్రం వెంకటేశ్వరావు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ శిబిరంలో 60 మంది యువత స్వచ్ఛందంగా రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలిచారు. యువత పెద్ద ఎత్తున స్పందించి రక్తదానానికి ముందుకు రావడం కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

### వైద్య బృందాల పర్యవేక్షణలో రక్త సేకరణ

ఈ శిబిరానికి అశ్వారావుపేట ఏరియా ఆస్పత్రి, భద్రాచలం ఏరియా ఆస్పత్రికి చెందిన వైద్యులు, వైద్య సిబ్బంది హాజరై రక్తదాన ప్రక్రియను పర్యవేక్షించారు. రక్తదాతల ఆరోగ్య పరిస్థితిని ముందుగా పరీక్షించి, రక్తపోటు, హిమోగ్లోబిన్ తదితర వైద్య పరీక్షలు నిర్వహించిన అనంతరం మాత్రమే రక్తాన్ని సేకరించారు.

### వైద్యుల సేవలకు ప్రశంసలు

డా. మౌనిక (ఎంఎస్--ఓబీజీ, ఆర్ఎంఓ), డా. గోపాలకృష్ణ (ఎంబీబీఎస్, సివిల్ అసిస్టెంట్), గణేష్ (ఎఫ్‌సీఏ), సిస్టర్ మేరీ సృజన, శిరీష (పీసీ), మహేష్ (అంబులెన్స్ డ్రైవర్), ఎడిల్టన్ దాలు (ల్యాబ్), ఎల్.టి. శ్రీనివాసరావుతో పాటు ఇతర వైద్య సిబ్బంది శిబిరం మొత్తం దగ్గరుండి రక్తదాతలకు అవసరమైన వైద్య సేవలు అందించారు. వారి సేవలను గ్రామ ప్రజలు అభినందించారు.

### 'రక్తదానం--మహాదానం' సందేశం

అత్యవసర పరిస్థితుల్లో ప్రమాద బాధితులు, గర్భిణీలు, శస్త్రచికిత్సలు చేయించుకునే రోగులకు రక్తం ఎంతో ప్రాణాధారమని వైద్యులు తెలిపారు. ప్రతి ఆరోగ్యవంతుడు క్రమం తప్పకుండా స్వచ్ఛందంగా రక్తదానం చేయాలని సూచించారు. గురుపౌర్ణమి రోజున యువత ఇంత పెద్ద ఎత్తున రక్తదానానికి ముందుకు రావడం గ్రామంలో సేవాభావాన్ని చాటిందని పలువురు కొనియాడారు.

### అన్న సమారాధనలో భక్తుల సందడి

శిబిరం అనంతరం నిర్వహించిన అన్న సమారాధనలో గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని బాబా ఆశీస్సులు పొంది అన్నప్రసాదాన్ని స్వీకరించారు. కార్యక్రమంలో ఉప్పల ప్రసాద్, ఉప్పల మురళి, గ్రామ సర్పంచ్ కొవ్వశి రాజు, లోకం సాంబశివరావు, మారుతి లక్ష్మణరావు, ఉప్పల నాగమహేశ్వరరావు, బిర్రం రాజేష్, బిర్రం ఉదయ్ కుమార్, లోకం అశ్విని, ఉప్పల సుదర్శన్‌రావుతో పాటు గ్రామ పెద్దలు, యువత, మహిళలు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఈ సేవా కార్యక్రమాన్ని విజయవంతం చేసిన వైద్య బృందానికి, రక్తదాతలకు, యువతకు, గ్రామ ప్రజలకు, సహకరించిన ప్రతి ఒక్కరికీ నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు. "రక్తదానం -- మహాదానం.. మానవ సేవే మాధవ సేవ" అనే సందేశాన్ని చాటిచెప్పిన ఈ మెగా రక్తదాన శిబిరం వినాయకపురం గ్రామంలో సేవాస్ఫూర్తిని మరింత పెంపొందించిన ఆదర్శ కార్యక్రమంగా నిలిచింది.

# శిథిలావస్థకు చేరిన అశ్వారావుపేట ఆర్ అండ్ బీ అతిథి భవనం




● మందుబాబుల అడ్డాగా మారిన ప్రభుత్వ ఆస్తి..

● విషసర్పాల సంచారంతో స్థానికుల్లో వణుకు

● మున్సిపల్ కార్యాలయం, ఆంజనేయస్వామి ఆలయం, ప్రభుత్వ పాఠశాల ఎదురుగానే దారుణ పరిస్థితి


### ప్రజాధనం వృథా.. బాధ్యత ఎవరిది.

భద్రాద్రి కొత్తగూడెం / అశ్వారావుపేట / జూలై 29 / అక్షరం న్యూస్ :-ప్రజలకు ఉపయోగపడాల్సిన ప్రభుత్వ ఆస్తి.. నేడు ప్రజల ప్రాణాలకు ముప్పుగా మారింది. అశ్వారావుపేట పట్టణ నడిబొడ్డున ఉన్న ఆర్ అండ్ బీ అతిథి భవనం పూర్తిగా శిథిలావస్థకు చేరి "డెత్ జోన్"గా మారింది. కోట్ల రూపాయల ప్రజాధనంతో నిర్మించిన ఈ భవనం ప్రస్తుతం మందుబాబుల అడ్డాగా, విషసర్పాల సంచార కేంద్రంగా మారినా సంబంధిత అధికారులు మాత్రం కన్నెత్తి చూడకపోవడంపై స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

### పాముల సంచారంతో భయభ్రాంతులు



భవనం చుట్టూ దట్టంగా పెరిగిన పిచ్చిమొక్కలు, పేరుకుపోయిన చెత్త కారణంగా విషసర్పాలు సంచరిస్తున్నాయి. ఇటీవల భవనం వద్ద విషసర్పం కనిపించడంతో స్థానికులు భయాందోళనకు గురవుతున్నారు. ఈ మార్గంలో ప్రతిరోజూ విద్యార్థులు, మహిళలు, వృద్ధులు, భక్తులు రాకపోకలు సాగిస్తుండటంతో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని ప్రజలు ఆందోళన చెందుతున్నారు.



### మందుబాబుల కేరాఫ్ అడ్రస్

నిర్వహణ లేకపోవడంతో రాత్రి వేళల్లో మందుబాబులు ఈ భవనాన్ని అడ్డాగా మార్చుకున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. మద్యం సేవించి సీసాలు, చెత్తను అక్కడే వదిలేయడంతో పరిసరాలు అపరిశుభ్రంగా మారాయి. అసాంఘిక కార్యకలాపాలకు కేంద్రంగా మారుతున్నా అధికారులు చర్యలు తీసుకోకపోవడం విమర్శలకు తావిస్తోంది.

### అత్యంత రద్దీ ప్రాంతంలోనే నిర్లక్ష్యం

ఈ భవనం ఎదురుగానే మున్సిపల్ కార్యాలయం, శ్రీ ఆంజనేయస్వామి ఆలయం, ప్రభుత్వ పాఠశాల ఉన్నాయి. నిత్యం వందలాది మంది సంచరించే ప్రాంతంలో ఇలాంటి ప్రమాదకర పరిస్థితులు నెలకొన్నప్పటికీ సంబంధిత శాఖలు ఇప్పటివరకు స్పందించకపోవడం అధికారుల పనితీరుపై ప్రశ్నలు లేవనెత్తుతోంది.

### చర్యలు ఎప్పుడో..?

భవనం చుట్టూ పెరిగిన పిచ్చిమొక్కలను తొలగించి, పరిసరాలను పరిశుభ్రం చేయడంతో పాటు శిథిలావస్థకు చేరిన అతిథి భవనాన్ని మరమ్మతులు చేసి తిరిగి ప్రజోపయోగంలోకి తీసుకురావాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. అలాగే మందుబాబుల ఆగడాలను అరికట్టి, విషసర్పాల బెడదను నివారించేలా తక్షణ చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

## గురు పౌర్ణమి సందర్భంగా దత్తాత్రేయ దేవస్థానంలో ప్రత్యేక పూజలు.. డాక్టర్ ర్యాకల శ్రీనివాస్



యాదాద్రి భువనగిరి జిల్లా/ అక్షరం న్యూస్/ యాదగిరిగుట్ట / జూల 29 / : బుధవారం రోజు యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండల పరిధిలోని వంగపల్లి గ్రామంలో తెలంగాణ గానుగపూర్ గా ప్రసిద్ధి చెందిన శ్రీ దత్తాత్రేయ స్వామి వారి దేవస్థానంలో ప్రముఖ సామాజిక వేత్త , బి ఆర్ ఎస్ జిల్లా నాయకులు డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ ప్రత్యేక పూజలు నిర్వహించారు . అనంతరం దత్త ఉపాసకులు శివ శంకర శాస్త్రి వారికి ఆశీర్వచనం అందజేశారు . ఈ సందర్భంగా డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ మాట్లాడుతూ దత్త ఉపాసకులు శ్రీ శివ శంకర శాస్త్రి ఆధ్వర్యంలో దత్తాత్రేయ దేవస్థానంలో నిత్య కైంకర్యాలు జరిపిస్తున్నారని తెలంగాణ గానుగపూర్ ని ప్రతి ఒక్కరూ దర్శించుకోవాలని కోరారు. ప్రత్యేకంగా గురు పౌర్ణమి రోజున దర్శనం చేసుకుంటే ఎంతో శుభమని అన్నారు . ఎంతో పరమ పవిత్రమైన దత్తాత్రేయ దేవస్థానాన్ని నడిపిస్తున్న శ్రీ దత్త పీఠం ట్రస్ట్ వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు .

## పుట్టినరోజున బడి పిల్లలకు చేయూత

- రాచన్నపేట పాఠశాలలో అమృత జన్మదిన వేడుకలు.
- విద్యార్థులకు నోట్‌బుక్స్, ప్లేట్లు, బియ్యం పంపిణీ.



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ములకలపల్లి/జులై 29/అక్షరం న్యూస్ –: తన కుమార్తె పుట్టినరోజును ఆడంబరాలకు పోకుండా, బడి పిల్లల మధ్య అర్థవంతంగా నిర్వహించి ఆదర్శంగా నిలిచారో తండ్రి. మండలంలోని రాచన్నపేట మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో గ్రామానికి చెందిన కుంజా వెంకటేష్ – శిరీష దంపతుల కుమార్తె కుంజా అమృత జన్మదిన వేడుకలను వినూత్నంగా నిర్వహించారు.?ఈ సందర్భంగా పాఠశాలలో చదువుతున్న విద్యార్థులందరికీ చెరో రెండు నోట్‌బుక్స్, రెండు పెన్నులు, స్టీలు ప్లేట్లు, గ్లాసులను ఉచితంగా అందజేశారు. వీటితో పాటు పాఠశాల మధ్యాహ్న భోజన అవసరాల నిమిత్తం 50 కిలోల బియ్యాన్ని విరాళంగా అందించారు. అనంతరం విద్యార్థుల సమక్షంలో పాపతో కేక్ కట్ చేయించి శుభాకాంక్షలు తెలిపారు. పిల్లలకు ఉపయోగపడే వస్తువులను అందించిన అమృత తల్లి దండ్రులను ఉపాధ్యాయులు, గ్రామస్థులు అభినందించారు.?ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ విజయ, పంచాయతీ కార్యదర్శి వెంకటేశ్వర్లు, ఎల్ఐసీ మేనేజర్ వంకా వీరస్వామి, గ్రామ పెద్దలు మిడియం బుల్లిబ్బాయి, కుంజా కృష్ణ, కొర్సా ప్రసాద్, రిటైర్డ్ ఉద్యోగి వీరస్వామి, అంగన్‌వాడీ టీచర్ అరుణ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయినులు కె. కృష్ణకుమారి, కె. కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

## ములకలపల్లి సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజలు

- మాజీ జడ్పీటీసీ అంజి, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు ప్రభాకర్.



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ములకలపల్లి/జులై 29/అక్షరం న్యూస్ –: ?గురు పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకొని ములకలపల్లి మండల కేంద్రంలోనిసాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజలు శోభాయమానంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో ములకలపల్లి మాజీ జడ్పీటీసీ బత్తుల అంజి, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు తాండ్ర ప్రభాకర్ పాల్గొని ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు.?ముందుగా సాయిబాబా విగ్రహానికి పంచామృతాలతో అభిషేకం నిర్వహించారు. అనంతరం మహిళలకు సాయిబాబా పారాయణ పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... గురువులు సమాజానికి జ్ఞానాన్ని, ఉన్నత విలువలను అందించే మార్గదర్శకులని కొనియాడారు. గురు పౌర్ణమి సందర్భంగా ప్రతి ఒక్కరూ తమ గురువుల పట్ల కృతజ్ఞతాభావం కలిగి ఉండాలని పిలుపునిచ్చారు. సాయిబాబా ఆశీస్సులతో జిల్లా ప్రజలంతా సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ప్రార్థించారు.?ఈ కార్యక్రమంలో శ్రీశ్రీశ్రీ ఉమా పృథ్వి రామ లింగేశ్వర స్వామి ఆలయ కమిటీ చైర్మన్ నరాటి ప్రసాద్, 'సర్' కోఆర్డినేటర్ సురభి రాజేష్, అశ్వారావుపేట నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ పాలకుర్తి సుమిత్, కాంగ్రెస్ నాయకులు గాడి తిరుపతి రెడ్డి, బాల అప్పారావు, శనగపాటి రవి, యువజన కాంగ్రెస్ నాయకుడు కటికనేని ఆదిత్య, భక్తులు శనగపాటి సీతారాములు, బండి సత్యనారాయణరెడ్డి, కొదుమూరి మధు, కుంచారపు శ్రీనివాసరావు, పదం బుజ్జి, బిక్కుమళ్ళ సుధాకర్, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు.

## శ్రీ సరస్వతి శిశుమందిర్‌లో ఘనంగా గురు పౌర్ణమి వేడుకలు



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా /ములకలపల్లి / జులై 29 / అక్షరం న్యూస్

స్థానిక శ్రీ సరస్వతి శిశుమందిర్ పాఠశాలలో గురువారం గురుపూర్ణిమ వేడుకలు ఆధ్యాత్మిక శోభ మధ్య ఘనంగా జరిగాయి. పాఠశాల కమిటీ కార్యదర్శి తాండ్ర ప్రభాకర్, కోశాధికారి గాడి తిరుపతిరెడ్డి, ప్రధానోపాధ్యాయురాలు మడకం కమలకుమారి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ప్రాంత శైక్షానిక్ ప్రముఖ్ నల్లాని చక్రవర్తుల కృష్ణమాచార్యులు, సహ ప్రముఖ్ కడారి కుమార్, విభాగ్ శైక్షానిక్ ప్రముఖ్ చింతక్రింది కృష్ణమూర్తి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.?ఈ సందర్భంగా అతిథులతో పాటు ఉపాధ్యాయులను కమిటీ సభ్యులు, విద్యార్థులు శాలువాలు, జ్ఞాపికలతో ఘనంగా సత్కరించారు. అనంతరం పాఠశాల నూతన భవన నిర్మాణ పనులను అతిథులు పరిశీలించారు. పనులు వేగంగా సాగుతున్నాయని, మరో రెండు నెలల్లో భవనం అందుబాటులోకి వస్తుందని కృష్ణమాచార్యులు తెలిపారు.

## రఘునాథపల్లిలో గుట్కాలు స్వాధీనం



జనగామ జిల్లా/ రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ )జూలై 29:

మండల కేంద్రంలోడ్రగ్స్ కంట్రోల్ బృందం, పోలీసుల సంయుక్త తనిఖీల్లో మండల కేంద్రంలోని ఎంపీపీ ఎస్ పాఠశాల సమీపంలో గల క రిమికొండా సీతయ్య కిరాణా దుకాణంలో రూ.680 విలువైన గుట్కా, అంబర్ ప్యాకెట్లు స్వాధీనం చేసుకొని, సంబంధిత వ్యక్తిపై చట్టపరమైన కేసు నమోదు చేసి నట్లు ఎస్సై నరేష్ తెలిపారు అనంతరం మండలకేంద్రంలోనిజడ్పీహెచ్ఎస్పాఠశాలలోవిద్యార్థులకు డ్రగ్స్, పొగాకుఉత్పత్తుల దుష్పరిణామాలపై అవగాహన కల్పించారు. డ్రగ్స్ కు దూరంగా ఉండి ఆరోగ్యవంతమైన జీవితాన్ని గడపాలని, తల్లిదండ్రులకు బాధ కలిగించే అలవాట్లకు దూరంగా ఉండాలని ఎస్సై నరేష్ కోరారు

## సిద్దిపేటలో జరిగేబిఎన్ఆర్ కే ఎస్ రాష్ట్ర కమి సమావేశాన్ని విజయవంతం చేయండి

- బి ఎన్ ఆర్ కే ఎస్ రాష్ట్ర కార్యదర్శి
- రాస మల్ల కొమురయ్య



జనగామ జిల్లా/ రఘునాథపల్లి /(అక్షరం న్యూస్ )జూ లై 29:

భవన నిర్మాణ రంగాల కార్మిక సంఘ రాష్ట్ర అధ్యక్షులు దరిపెల్లి చంద్రన్న పిలుపుమేరకు ఈనెల 30 న సిద్దిపేటలో జరిగే రాష్ట్ర కమిటీ సమావేశానికి 33 జిల్లాల నాయకులు కమిటీ సభ్యులు. మండల అధ్యక్షులు ప్రధాన కార్యదర్శిలు కోశాధికారులు గ్రామ కమిటీ ముఖ్య నాయకులు పాల్గొని విజయవంతం చేయాలనిభవన నిర్మాణ రంగాల కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాసమల్ల కొమురయ్య కోరారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో మూడు డిమాండ్లు నెరవేరాయని, మిగతా ఐదు డిమాండ్లు పరిష్కారం కావాలని తెలిపారు, 58 దాటిన కార్మికునికి లేబర్ కార్డు తొలగిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు,అదే కార్డు శాశ్వతంగా పని చేయాలి కోరారు 55 సంవత్సరాలు దాటిన కార్మికునికి 5000 రూపాయలు బోర్డు నుండి పెన్షన్ ఇవ్వాలి, ప్రతి ఉమ్మడి జిల్లాకు ఒక ఈఎస్ఐ హాస్పిటల్ ప్రతీ కార్మిక కుటుంబానికి ఈఎస్ఐ కార్డు ఇవ్వాలి, ప్రభుత్వం వెల్ఫేర్ బోర్డు కు చైర్మన్ గా రాష్ట్ర అధ్యక్షుడిని దరిపెల్లి చంద్రన్న నియమించాలి కోరారు, భవన నిర్మాణంగా కార్మికులందరూ పాల్గొని విజయవంతం చేయాలని కొమురయ్య కోరారు

## యూనిఫాంల కోసం విద్యార్థుల నిరీక్షణ

- నెల గడిచినా అందని కొత్త యూనిఫాంలు
- ఆగస్టు 15 నాటికైనా యూనిఫాంలు వస్తాయా?
- యూనిఫాంల పంపిణీపై విద్యాశాఖకు ప్రశ్నలు



చిగురు మామిడి/జూలై 29, అక్షరం న్యూస్,

విద్యా సంవత్సరం ప్రారంభమై నెల రోజులు గడిచినా చిగురుమామిడి మండల వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు కొత్త యూనిఫాంలు అందకపోవడంతో వేలాది మంది విద్యార్థులు గత విద్యా సంవత్సరానికి చెందిన పాత, రంగు వెలిసిన యూనిఫాంలతోనే పాఠశాలలకు హాజరవుతున్నారు. స్వాతంత్ర్య దినోత్సవం సమీపిస్తుండటంతో కొత్త యూనిఫాంలు ధరించి వేడుకల్లో పాల్గొనాలన్న విద్యార్థుల ఆశలు నెరవేరుతాయా అనే సందేహం నెలకొంది. ప్రభుత్వం ప్రతి విద్యా సంవత్సరంలో రెండు జతల ఉచిత యూనిఫాంలు అందజేస్తామని ప్రకటించినప్పటికీ, ఇప్పటి వరకు పాఠశాలల్లో పంపిణీ ప్రారంభం కాకపోవడంపై తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. యూనిఫాంల పంపిణీలో జాప్యానికి గల కారణాలను విద్యాశాఖ అధికారులు వెల్లడించాలని, ఆగస్టు 15లోపు అన్ని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు కొత్త యూనిఫాంలు అందేలా తక్షణ చర్యలు చేపట్టాలని విద్యార్థులు, తల్లిదండ్రులు డిమాండ్ చేస్తున్నారు. ప్రభుత్వం ప్రకటించిన సంక్షేమ పథకాలు సకాలంలో అమలయ్యేలా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని ప్రజలు కోరుతున్నారు.

## బిజెపి ఆధ్వర్యంలో గురువులకు గురుపూజోత్సవం



మంచిర్యాల జిల్లా/ మందమర్రి/ జూలై 29/ అక్షరం న్యూస్–:

భారతీయ జనతా పార్టీ రాష్ట్ర శాఖ పిలుపుమేరకు మంచిర్యాల బిజెపి ఎండోమెంట్ సెల్ జిల్లా కో కన్వీనర్ మిట్టపల్లి ప్రవీణ్ ఆధ్వర్యంలో బుధవారం మందమర్రి మండలంలో దుబ్బపల్లి సత్యనారాయణ స్వామి దేవాలయం ఆవరణలో గురుపూజోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా గురువులు ఊట్ల వెంకట శాస్త్రి, మిట్టపల్లి సత్యనారాయణ శాస్త్రి మరియు భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు దీక్షితులకు గురు వందనం చేసి గురుపూజోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సీనియర్ నాయకులు మండల పార్టీ అధ్యక్షులు గిర్నాటి జనార్ధన్, మాజీ ఉపసర్పంచ్ దరవేని రవికుమార్, మిట్టపల్లి ప్రదీప్, ఎలగందుల సత్యం, సాయి తేజ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టీపీసీ శాలపల్లి రోడ్డులో ఘనంగా గురుపౌర్ణమి వేడుకలు



జ్యోతి నగర్ ఎన్టిపిసి, జూలై 29 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్: ఎన్టీపీసీ శాలపల్లి రోడ్డులోని ఆరో అటెర్నా అపార్ట్‌మెంట్‌లో బుధవారం రాత్రి విక్రమసింహారావు ఆధ్వర్యంలో గురుపౌర్ణమి వేడుకలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. భారతీయ సంస్కృతిలో గురువుకు అత్యున్నత స్థానం ఉందని, జ్ఞానాన్ని ప్రసాదించే గురువును స్మరించి కృతజ్ఞతలు తెలియజేసే పవిత్రమైన రోజే గురుపౌర్ణమి అని వక్తలు పేర్కొన్నారు.ఈ సందర్భంగా గురువులను శాలువాలతో ఘనంగా సన్మానించడంతో పాటు భజన బృందాలను కూడా సత్కరించారు. అనంతరం విక్రమసింహారావు సనాతన ధర్మం గొప్పతనం, గురు పరంపర విశిష్టత, గురువు మార్గదర్శకత్వం మన జీవితానికి ఎంత అవసరమో వివరించారు. కార్యక్రమంలో భక్తి గీతాలు, భజనలు నిర్వహించి ఆధ్యాత్మిక వాతావరణాన్ని నెలకొల్పారు. చివరగా పాల్గొన్న భక్తులకు ప్రసాదం పంపిణీ చేశారు. కార్యక్రమంలో అపార్ట్‌మెంట్ నివాసితులు, భక్తులు, ప్రముఖులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## తల్లాడలో ఘనంగా అంతర్జాతీయ పులుల దినోత్సవం

- అవగాహన ర్యాలీ, వ్యాసరచన, చిత్రలేఖన పోటీలు..



ఖమ్మం జిల్లా/ తల్లాడ టౌన్ జూలై 29 (అక్షరం న్యూస్)

అంతర్జాతీయ పులుల దినోత్సవాన్ని పురస్కరించుకొని తల్లాడ అటవీ శాఖ ఆధ్వర్యంలో బుధవారం వివిధ అవగాహన కార్యక్రమాలనునిర్వహించారు.తల్లాడ రేంజ్ కార్యాలయం నుంచి తల్లాడ బస్టాండ్ మీదుగా తల్లాడ ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ శ్రీమతి జి. ఉమా ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో అటవీ సిబ్బంది, విద్యార్థులు పాల్గొని పులుల సంరక్షణ, అడవుల పరిరక్షణ, వన్యప్రాణుల రక్షణపై ప్రజలకు అవగాహన కల్పించారు.అనంతరం తల్లాడ జడ్ పి హెచ్ పాఠశాలలో విద్యార్థులకు వ్యాసరచన మరియు చిత్రలేఖన పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ శ్రీమతి జి. ఉమా మాట్లాడుతూ అడవులు పర్యావరణ సమతుల్యతకు ఎంతో కీలకమని, పులులు అడవుల ఆరోగ్యానికి సూచికలుగా నిలుస్తాయని తెలిపారు. పులులు మరియు ఇతర వన్యప్రాణులను సంరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని,



అడవులను కాపాడటం ద్వారా భవిష్యత్ తరాలకు ఆరోగ్యకరమైన పర్యావరణాన్ని అందించవచ్చని విద్యార్థులకువివరించారు.విద్యార్థుల్లో పులుల సంరక్షణ, వన్యప్రాణుల పరిరక్షణ, పర్యావరణ పరిరక్షణపై అవగాహన పెంపొందించేందుకు నిర్వహించిన వ్యాసరచన, చిత్రలేఖన పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు మొదటి, ద్వితీయ, తృతీయ బహుమతులను ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ శ్రీమతి జి. ఉమా చేతుల మీదుగా అందజేశారు.ఈ కార్యక్రమంలో జి. ఉమా, ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్, తల్లాడ; బి. బాలాజీ, డిప్యూటీ ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్; ఆర్. కవిత, ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్; పి. కిషోర్ కుమార్, ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్; వి. స్వాతి, లావణ్య, సమత, అరుణ, శ్రీకాంత్, భీమా, హరికృష్ణ, ఆజాం అలీ, వీరభద్రం, ఎస్.కె. పాషా, నాగరాజు తదితర అటవీ సిబ్బంది పాల్గొన్నారు.ఈ సందర్భంగా విద్యార్థులు, ఉపాధ్యాయులు, అటవీ సిబ్బంది "పులులను కాపాడుదాం -- అడవులను రక్షిద్దాం -- పర్యావరణాన్ని పరిరక్షిద్దాం" అనే సందేశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లారు.

## ఆటో యూనియన్ అధ్యక్ష పదవి కాలం ముగిసింది

● -లేవన్ మెన్ కమీటి చైర్మన్ నేరెళ్ల వెంకటేష్.



మంచిర్యాల జిల్లా/ మందమర్రి/ జూలై 29/ అక్షరం న్యూస్–:

మందమర్రి పట్టణం ఆటో యూనియన్ అధ్యక్ష పదవి కాల పరిమితి ముగిసిందని 11 మెన్ కమిటీ చైర్మన్ నేరెళ్ల వెంకటేష్ ప్రకటించారు బుధవారం పట్టణంలో 11 మెన్ కమిటీ సమావేశం ఏర్పాటు చేసింది. ఈ సమావేశానికి జిల్లా అధ్యక్షులు పోట్ట మధుకర్ ఆటో యూనియన్ మందమర్రి పట్టణ కమిటీ కాలపరిమితి ముగిసిందని హాజరైన 11 మెన్ కమిటీ సభ్యుల ఏక తీర్మానంతో ప్రకటించినారు. ఆటో యూనియన్ మందమర్రి ఎన్నికలు నిర్వహించే వరకు ఆపధర్మ అధ్యక్షులుగా మొయ్య రాంబాబు కొనసాగుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మందమర్రి ఆటో యూనియన్ అడక్ లెవెన్ మెన్ కమిటీ సభ్యులు సముద్రాల శ్రీనివాస్, రెడ్డి సతీష్, సూరం శ్రీనివాస్, బుక్కల సంతోష్, పంబాల శ్రీనివాస్, మాదాసు లింగమూర్తి, చొప్పరి లచ్చన్న, బొల్లం రమేష్, బొట్ల స్వామి తదితరులు పాల్గొన్నారు.

## గురు పౌర్ణిమ వేడుకలు ఘనంగా అన్నారుగూడెం సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజలు - అన్నదానం



ఖమ్మం జిల్లా/తల్లాడ టౌన్ జూలై 29 ( అక్షరం న్యూస్)

తల్లాడ మండలం అన్నారు గూడెం గ్రామంలోని శ్రీ షిర్డీ సాయిబాబా ఆలయంలో గురు పౌర్ణిమ వేడుకలు బుధవారం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఉదయం నుంచే పెద్ద సంఖ్యలో భక్తులు ఆలయానికి చేరుకుని సాయిబాబాను దర్శించుకుని ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించి ఆశీర్వాదాలు పొందారు.ఈ సందర్భంగా ఆలయ పూజారి ప్రవీణ్ అయ్యగారు మాట్లాడుతూ, గురు పౌర్ణిమ గురువును స్మరించుకునే పవిత్రమైన పర్వదినమని, శ్రీ షిర్డీ సాయిబాబా చూపిన సేవా, సత్య, ధర్మ మార్గాలను ప్రతి ఒక్కరూ ఆచరించాలని సూచించారు.అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, గ్రామస్తులు, సాయిబాబా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాద బాధిత కుటుంబానికి ఎంపీ గడ్డం వంశీకృష్ణ ఆర్థిక సాయం



మంచిర్యాల జిల్లా/ మందమర్రి/ జులై 29/అక్షరం న్యూస్ –:

మందమర్రి పట్టణంలోని ఒర్రెగడ్డ బస్తికి చెందిన మిరియాల రాజ్‌కుమార్ ఇటీవల మంచిర్యాలకు వెళ్తున్న సమయంలో మేడారం సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డాడు. ప్రమాదంలో ఆయన తలకు బలమైన గాయాలు కావడంతో ప్రస్తుతం కరీంనగర్‌లోని శ్రీ లక్ష్మీ నరసింహ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఈ విషయం తెలుసుకున్న పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ స్పందించి, బాధితుడి అత్యవసర చికిత్స నిమిత్తం తన వంతు సహాయంగా రూ.20 వేల ఆర్థిక సాయం అందజేశారు. ఈ విషయాన్ని కాంగ్రెస్ పార్టీ మందమర్రి పట్టణ అధ్యక్షుడు మంద తిరుమల్ రెడ్డి తెలిపారు. బాధిత కుటుంబానికి రూ.20 వేల నగదును అందజేసినట్లు పేర్కొన్న ఆయన, రాజ్‌కుమార్ ప్రాణాలను కాపాడేందుకు దాతలు, ప్రజాప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థలు, ప్రజలు తమ వంతు ఆర్థిక సహాయాన్ని అందించి మానవతను చాటాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ నాయకులు ఎండీ ఇషాక్ జావిద్ ఖాన్ మండల్ యూత్ అధ్యక్షులు శనిగారపు సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## తల్లాడ ఆర్టీసీ బస్ స్టాండ్ ని ఆస్మికంగా తనిఖీ చేసిన మధిర డిపో మేనేజర్ టి దేవరాజు



ఖమ్మం జిల్లా/ టౌన్ జూలై 29 (అక్షరం న్యూస్)

తల్లాడ ఆర్టీసీ బస్ స్టాండ్ లో గురువారం మధిర డిపో మేనేజర్ టి దేవరాజు ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ మొత్తం ఆర్టీసీ కాంప్లెక్స్ లో షాప్ ల వివరాలు వాటి అద్దె వసూళ్లు పెండింగ్ లో ఉన్న షాప్ ల వివరాలు కంట్రోలర్ ని అడిగి తెలుసుకున్నారు.త్వరితగతిన అద్దె లు కట్టే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు.నిత్యం ప్రయాణం చేసే ప్రయాణికుల సమస్యలు ఏమి లేకుండా చూడాలని ప్రతి బస్ పాయింట్ లో పెట్టి టైమ్ డేట్ సైన్ పెట్టి పంపించాలని కంట్రోలర్ కి డిపో మేనేజర్ తెలిపారు. ఈ కార్యక్రమం లో మధిర డిపో మేనేజర్ టి. దేవరాజు, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ పి. వెంకటేశ్వర్లు, కంట్రోలర్ కె. వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# మండల సర్వసభ్య సమావేశంలో సర్పంచుల సమస్యల వెల్లువ





● డ్రైనేజీ,తాగునీరు, విద్యుత్,గ్రామాభివృద్ధి పనులపై అధి కారులను నిలదీసిన ప్రజాప్రతినిధుల

హనుమకొండ జిల్లా/భీమదేవరపల్లి/జూలై 29/అక్షరం న్యూస్:–

హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో బుధవారం నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశంలో మండల ప్రత్యేక అధికారి హనుమకొండ జిల్లా డిప్యూటీ సీఈఓ (జెడ్పీ) పాల్గొన్నారు. సమావేశంలో గ్రామాల సమస్యలపై సర్పంచులు అధికారులను నిలదీశారు.వివిధ శాఖల అధికారులు తమ శాఖలకు సంబంధించిన అభివృద్ధి పనుల పురోగతిని వివరించారు. గ్రామాల్లో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు, పారిశుద్ధ్యం, తాగునీటి సరఫరా, పచ్చదనం, మౌలిక వసతుల కల్పన తదితర అంశాలపై సమగ్రంగా సమీక్ష నిర్వహించారు.గ్రామాల అభివృద్ధికి అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని అధికారులు సూచించారు. ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను సకాలంలో పూర్తి చేసి అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేయాలని సమావేశంలో నిర్ణయించారు.అనంతరం సర్పంచులు తమ గ్రామాల్లో నెలకొన్న సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. ముఖ్యంగా డ్రైనేజీ వ్యవస్థ సక్రమంగా లేకపోవడం తాగునీటి సరఫరాలో ఇబ్బందులు గ్రామాభివృద్ధి పనులకు నిధుల కొరత మౌలిక వసతుల లోపం విద్యుత్ సమస్యలపై ఆందోళన వ్యక్తం చేశారు. గ్రామాల్లో దెబ్బతిన్న విద్యుత్ స్తంభాలకు మరమ్మతులు చేపట్టడం లేదని, పాత విద్యుత్ వైర్లు ప్రమాదకరంగా వేలాడుతున్నాయని కొత్త స్తంభాల ఏర్పాటు వైర్ల మార్పిడి పనులు ఆలస్యమవుతున్నాయని పేర్కొన్నారు. ఈ సమస్యల పరిష్కారానికి విద్యుత్ శాఖ అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఇటీవల ఎన్నికైన సర్పంచులతో నిర్వహించిన తొలి సర్వసభ్య సమావేశం కావడంతో ప్రజాప్రతినిధులు తమ గ్రామాల సమస్యలను గట్టిగా వినిపించారు. ప్రజల సమస్యలను అత్యంత ప్రాధాన్యంగా తీసుకుని సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో త్వరితగతిన చర్యలు చేపట్టాలని మండల ప్రత్యేక అధికారి, జిల్లా డిప్యూటీ సీఈఓ అధికారులను ఆదేశించారు.ఈ సమావేశంలో తహశీల్దార్ రాజేష్, మండల స్థాయి వివిధ శాఖల అధికారులు, గ్రామ సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# వర్ష ప్రభావిత ప్రాంతాల్లో ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ పర్యటన





జ్యోతి నగర్ ఎన్టిపిసి, జూలై 29 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్: ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో రామగుండం పాత బజారు ప్రాంతంలో ఏర్పడిన నీటి నిల్వలు, ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ బుధవారం ప్రత్యక్షంగా పరిశీలించారు.ప్రాంతంలోని వీధుల్లో పర్యటించిన ఎమ్మెల్యే స్థానికులతో మాట్లాడి సమస్యలను తెలుసుకున్నారు. వర్షాల కారణంగా ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తక్షణ చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. నిల్వ నీటిని వెంటనే తొలగించి, డ్రైనేజీ వ్యవస్థను సమర్థంగా నిర్వహించాలని సూచించారు.వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అత్యవసర పరిస్థితులు ఎదురైతే వెంటనే అధికారులకు సమాచారం అందించాలని ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు. ప్రజల భద్రతకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని, సమస్యల పరిష్కారానికి అవసరమైన అన్ని చర్యలు చేపడతామని రాజ్ ఠాకూర్ తెలిపారు.

# గురుపౌర్ణిమ సందర్భంగా చిలుకలయ్య గుడిలో గురుపూజలు ఘనంగా





జ్యోతి నగర్ ఎన్టిపిసి, జూలై 29 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

: గురుపౌర్ణిమ సందర్భంగా ఎన్టీపీసీ వికాస తరంగిణి శాఖ ఆధ్వర్యంలో బుధవారం సాయంత్రం చిలుకలయ్య గుడిలో గురుపూజా కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. జగదాచార్యులు త్రిదండి చిన్న రామానుజ జీయర్ స్వామి 70వ తిరునక్షత్రం 'యతీంద్ర సప్తతి' ఉత్సవాల సందర్భంగా కేంద్ర వికాస తరంగిణి రూపొందించిన 'శ్రీరామ హృదయం' మరియు 'ఇంటింటా సత్సంగం' కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు.వర్షాల కారణంగా మేడిపల్లి సెంటర్ నుంచి చిలుకలయ్య గుడి వరకు నిర్వహించాల్సిన కలశయాత్రను వాయిదా వేసినప్పటికీ, చిలుకలయ్య గుడిలో కార్యక్రమాలు యథావిధిగా నిర్వహించారు. ఆలయంలో శ్రీరామ హృదయ కలశాలకు ప్రత్యేక పూజలు, ఆరాధనలు, హోమాలు నిర్వహించారు. అనంతరం భక్తులు కలశాలను స్పృశించి గురుపూజా కానుకగా బియ్యాన్ని సమర్పించారు.ఈ సందర్భంగా త్రిదండి చిన్న జీయర్ స్వామి పాదుకలకు ప్రత్యేక ఆరాధన నిర్వహించి, అష్టోత్తర శతనామావళి పారాయణం చేశారు. సాయంత్రం జీయర్ స్వామి ఛానల్ ద్వారా ప్రత్యక్ష ప్రసారంలో ప్రసారమైన గురుపౌర్ణిమ కార్యక్రమంలో భక్తులు పాల్గొని విష్ణుసహస్రనామ స్తోత్రం, దాటీపంచకం, యతిరాజ వింశతి పారాయణాలు చేశారు. అనంతరం జీయర్ స్వామి అందించిన అనుగ్రహ సందేశాన్ని శ్రద్ధగా ఆలకించారు.గురుపౌర్ణిమ సందర్భంగా నిర్వహించిన ఈ ఆధ్యాత్మిక కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని గురువులకు పూజలు సమర్పించి, యతీంద్ర సప్తతి తిరునక్షత్ర ఉత్సవాలను భక్తిపూర్వకంగా నిర్వహించారు.

# ప్రజా ప్రభుత్వంలో పేదల సంక్షేమమే ప్రధాన ధ్యేయం





- రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి
- ఎల్‌నినో ప్రభావం పై శాస్త్రవేత్తల సలహాల, సూచనలు రైతులు పాటించాలి..
- తిరుమలాయపాలెం మండలంలో సంక్షేమ కార్యక్రమాలతో పాటు పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి పొంగులేటి

ఖమ్మం జిల్లా/ ఖమ్మం టౌన్ జూలై (అక్షరం న్యూస్)

ప్రతి పేద కుటుంబం సంక్షేమం, అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం పూర్తి భరోసా కల్పిస్తుందని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తెలిపారు. బుధవారం పాలేరు నియోజకవర్గం లోని తిరుమలాయపాలెం మండలంలో మంత్రి, జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ తో కలిసి విస్తృతంగా పర్యటించి పలు సంక్షేమ కార్యక్రమాలు, అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. పాపాయిగూడెం గ్రామం లో రూ. 2 కోట్ల 40లక్షల అంచనా వ్యయంతో ఖమ్మం -వరంగల్ ఆర్‌డబీ రోడ్ నుండి తెట్టెలపాడు మీదుగా పాపాయిగూడెం వరకు చేపట్టిన బీ.టీ. రోడ్డు నిర్మాణ పనులకు, అనంతరం జూపెడ గ్రామంలో రూ. 20 లక్షల అంచనా వ్యయంతో నిర్మించనున్న నూతన గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి మంత్రి శంకుస్థాపన చేశారు. మేడిదపల్లి ఆర్టీసీ బస్ షెల్టర్ ను అలాగే గ్రామంలో నిర్మాణ పూర్తి అయిన ఇందిరమ్మ ఇండ్లలను మంత్రి ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ ప్రభుత్వం సమాజంలోని ప్రతి పేద వ్యక్తికి భరోసా, భద్రత కల్పిస్తోందని అన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, సన్న బియ్యం పంపిణీ వంటి పథకాలు విజయవంతంగా కొనసాగుతూ ఉన్నాయని



తెలిపారు. పేదల చిరకాల స్వప్నమైన సొంత ఇంటిని సాకారం చేసేందుకు ఇందిరమ్మ ఇళ్ల పథకం అమలు చేస్తున్నామని తెలిపారు. మొదటి విడతలో ప్రతి నియోజకవర్గానికి సుమారు 3,500 ఇళ్లు, రెండో విడతలో మరో 2,000 ఇళ్లు మంజూరు చేశామని, అనంతరం కూడా దశలవారీగా అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ఇళ్లు అందజేస్తామని స్పష్టం చేశారు.రైతుల సంక్షేమానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని పేర్కొంటూ, రూ. 2 లక్షల వరకు రైతు రుణమాఫీ అమలు చేశామని తెలిపారు. రైతు భరోసా పథకం కింద అర్హులైన రైతుల ఖాతాల్లో తొలి విడతగా రూ.6 వేల చొప్పున టింగ్..టింగ్ అనే మెసేజ్ ద్వారా జమ అయినట్లు వెల్లడించారు. రైతు పండించిన ప్రతి ధాన్యపు గింజను ప్రభుత్వం కొనుగోలు చేసిందని, సన్న ధాన్యం సాగు చేసిన రైతులకు క్వింటాల్‌కు రూ.500 ప్రోత్సాహకం అందిస్తున్నామని అన్నారు.గ్రామీణ ప్రాంతాల్లో రవాణా సౌకర్యాల మెరుగుదలకు ప్రభుత్వం పెద్దపీట వేస్తోందన్నారు. ఎల్‌నినో ప్రభావం పై రైతులు అవగాహన కలిగివుండాలని, శాస్త్రవేత్తలు సలహాలు, సూచనలు పాటించి, పంటల వైవిధ్యీకరణను అనుకూల పంటలు, తక్కువ నీటితో సాగయ్యే ఆరుతడి పంటల సాగు వైపు దృష్టి పెట్టాలని సూచించారు. ఈ కార్యక్రమాల్లో పంచాయతీ రాజ్ ఎస్ఇ వెంకట్ రెడ్డి, ఆర్ అండ్ బి ఎస్ఇ యుగంధర్ రావు, హౌజింగ్ పిడి భూక్యా శ్రీనివాస్, ఖమ్మం ఆర్డీవో ఎన్. శ్రీనివాస్, తిరుమలాయపాలెం మండల ఎంపిడివో సిలార్ సాహెబ్, తహసీల్దార్ విల్సన్, వివిధ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.





# ఖమ్మం జిల్లా పర్యటనకు విచ్చేసిన జమ్మూ కాశ్మీర్ లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హాకు ఘన స్వాగతం





- పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికిన జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్..
- ఎన్‌ఎస్‌పీ అతిథి గృహంలో పోలీస్
- గౌరవ వందనం స్వీకరించిన లెఫ్టినెంట్ గవర్నర్..

ఖమ్మం జిల్లా/ ఖమ్మం టౌన్ జూలై 29 ( అక్షరం న్యూస్)

జమ్మూ కాశ్మీర్ లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా బుధవారం ఖమ్మం జిల్లా పర్యటనకు విచ్చేశారు. జిల్లా పర్యటన సందర్భంగా ఎన్ఎస్పీ అతిథి గృహానికి చేరుకున్న లెఫ్టినెంట్ గవర్నర్‌కు జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ ఘనంగా స్వాగతం పలికారు. పుష్ప గుచ్ఛం అందించి మర్యాదపూర్వకంగా ఆహ్వానించిన కలెక్టర్, అధికారుల తరఫున శుభాకాంక్షలు తెలియజేశారు.ఎన్ఎస్పీ అతిథి గృహం ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పోలీస్ అధికారుల గౌరవ వందనాన్ని లెఫ్టినెంట్ గవర్నర్ స్వీకరించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ సునీల్ దత్, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాసరెడ్డి, మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అభిషేక్ అగస్త్య, ట్రైనీ అసిస్టెంట్ కలెక్టర్ పారస్ కుమార్ లతో పాటు పలువురు జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులు, ప్రముఖులు లెఫ్టినెంట్ గవర్నర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు.అనంతరం జిల్లా అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించిన లెఫ్టినెంట్ గవర్నర్‌కు జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ ఖమ్మం జిల్లా సమగ్ర అభివృద్ధిపై విస్తృతంగా వివరించారు. జిల్లాలో అమలవుతున్న సంక్షేమ పథకాలు, వ్యవసాయ అభివృద్ధి, పారిశ్రామిక పురోగతి, సాగునీటి ప్రాజెక్టులు, విద్య, వైద్యం, మౌళిక సదుపాయాల విస్తరణ, గ్రామీణ, పట్టణాభివృద్ధి, పెట్టుబడుల ప్రోత్సాహం తదితర అంశాలపై వివరించారు.అదేవిధంగా జిల్లా భౌగోళిక స్వరూపం, సహజ వనరులు, సాంస్కృతిక వారసత్వం, పారిశ్రామిక అవకాశాలు, ప్రభుత్వ ప్రాధాన్యతా కార్యక్రమాల అమలు, ప్రజలకు అందిస్తున్న సేవలు, జిల్లాలో కొనసాగుతున్న అభివృద్ధి కార్యక్రమాల పురోగతిని కలెక్టర్ వివరించారు. జిల్లా సమగ్రాభివృద్ధి కోసం అన్ని శాఖలు సమన్వయంతో పనిచేస్తున్నాయని తెలిపారు.

ఖమ్మం జిల్లా పర్యటనలో భాగంగా లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా వివిధ కార్యక్రమాల్లో పాల్గొని, జిల్లా ప్రజల ఆతిథ్యానికి అభినందనలు తెలియజేసిన అనంతరం తన తదుపరి పర్యటన కార్యక్రమాలకు హైదరాబాదు బయలుదేరారు.ఈ కార్యక్రమంలో జిల్లా యంత్రాంగానికి చెందిన పలువురు అధికారులు, పోలీసు అధికారులు, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, ప్రముఖులు పాల్గొన్నారు.



## బ్రిటన్ హౌస్ ఆఫ్ లార్డ్స్‌కు ఎన్నికైన ఉదయ్ నాగరాజుకు ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి సత్కారం

- మన తెలంగాణ బిడ్డ కావడం పట్ల హర్షం
- భారత్--యూకే సంబంధాల బలోపేతంలో
- ఆయన సేవలు కీలకమని ప్రశంస ..




ఖమ్మం జిల్లా/ ఖమ్మం టౌన్ జూలై 29 (అక్షరం న్యూస్)

న్యూ ఢిల్లీ: మన తెలంగాణ లోని కరీంనగర్ జిల్లాకు చెందిన ప్రముఖ ప్రవాస భారతీయుడు, తొలిసారిగా బ్రిటన్ హౌస్ ఆఫ్ లార్డ్స్‌కు ఎన్నికైన ఉదయ్ నాగరాజుకు న్యూఢిల్లీలో బుధవారం నిర్వహించిన సన్మాన కార్యక్రమంలో ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి, తెలంగాణకు చెందిన పలువురు ఎంపీలతో కలిసి హాజరై.. శాలువతో సత్కరించారు. యూకే లో స్థానిక రాజకీయాల్లో క్షేత్రస్థాయి నుంచి ఎదిగి హౌస్ ఆఫ్ లార్డ్స్ సభ్యుడిగా ఎన్నిక కావడం అభినందనీయమని కొనియాడారు.భారత్--యునైటెడ్ కింగ్‌డమ్ మధ్య వివిధ రంగాల్లో సంబంధాల బలోపేతానికి ఉదయ్ నాగరాజు కృషి చేశారని, భవిష్యత్ లో మరింత సహకారం అందాలని ఆకాంక్షించారు.

## వర్షం విలయం.. కూలిన కిరాయి ఇల్లు

- నిరాశ్రయులైన నిరుపేద కుటుంబం



రామగిరి, పెద్దపల్లి జిల్లా, జూలై 29 (అక్షరం న్యూస్): ఇటీవల కురిసిన ఎడతెరిపి లేని కుండపోత వర్షాలు ఓ నిరుపేద కుటుంబాన్ని నిలువునా దెబ్బతీశాయి. రామగిరి మండలం కల్వచర్ల గ్రామానికి చెందిన ముత్యం మంగ నివసిస్తున్న కిరాయి ఇల్లు వర్షాల ధాటికి పూర్తిగా కూలిపోవడంతో కుటుంబ సభ్యులు ఒక్కసారిగా నిరాశ్రయులయ్యారు.అదృష్టవశాత్తూ ఈ ప్రమాదంలో ఎలాంటి ప్రాణనష్టం జరగలేదు. అయితే ఇంట్లోని గృహోపకరణాలు, నిత్యావసర వస్తువులు పూర్తిగా దెబ్బతినడంతో కుటుంబం తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లో కూరుకుపోయింది. ప్రస్తుతం బాధితులు బంధువుల ఇంట్లో తలదాచుకుంటూ దయనీయ పరిస్థితుల్లో కాలం గడుపుతున్నారు.విషయం తెలుసుకున్న లయన్స్ క్లబ్ చైర్‌పర్సన్, మాజీ జడ్పీటీసీ గంట వెంకటరమణ రెడ్డి సంఘటన స్థలాన్ని సందర్శించి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. ప్రభుత్వం వెంటనే స్పందించి అత్యవసర ఆర్థిక సాయం అందించడంతో పాటు, గృహ పథకాల కింద శాశ్వత నివాసం కల్పించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.లయన్స్ క్లబ్ జిల్లా కేబినెట్ చైర్మన్ మేకల మారుతి మాట్లాడుతూ, బాధిత కుటుంబానికి దాతలు, స్వచ్ఛంద సేవా సంస్థలు మానవతా దృక్పథంతో ముందుకు వచ్చి సహాయ సహకారాలు అందించాలని పిలుపునిచ్చారు. అలాగే ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకుని బాధిత కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకోవాలని కోరారు.

## మానవసేవయే మాధవసేవ

- నిస్వార్థ సేవలందిస్తున్న లయన్స్ క్లబ్బులు ..
- వైరా మున్సిపాలిటీ చైర్మన్
- డాక్టర్ కాపా చంద్రకళ మురళీకృష్ణ



ఖమ్మం జిల్లా/ వైరా టౌన్ జూలై 29( అక్షరం న్యూస్)

వైరాలోని ఎన్వీఎస్ గార్డెన్ లో మంగళవారం రాత్రి వైరా లయన్స్ క్లబ్ గ్రేట్ విజన్ క్లబ్ మరియు నూతన మహిళా క్లబ్ అవని నూతన ప్రమాణ స్వీకార మహోత్సవంలో ముఖ్యఅతిథిగా డాక్టర్ కాపా చంద్రకళ మురళీకృష్ణ పాల్గొన్నారు. వై బుచ్చి రామారావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో డాక్టర్ కాపా చంద్రకళ మాట్లాడుతూ మానవసేవయే మాధవ సేవని మార్గంలో నిస్వార్థతో నిబద్ధతతో ఒక ప్రణాళిక బద్ధంగా 21 సంవత్సరాలుగా వైరా లయన్స్ క్లబ్ సేవలందిస్తోందని ఆమె తెలిపారు. నూతన క్లబ్బుల ప్రమాణస్వీకారాన్ని నూతన సభ్యులను ఫాస్ట్ గవర్నర్ జిల్లా గవర్నర్ డాక్టర్ కాపా మురళీకృష్ణ వి డి జి వన్ సతీష్ కుమార్ కోడె సభ్యులచే ప్రమాణ స్వీకారం చేయించారు. పిఎస్టిలుగా కొల్లా రాంబాబు గద్దె నీరజ ఉయ్యూరి రామకృష్ణ కార్యవర్గం బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్ ప్రమాణ స్వీకారం చేయించారు. వారు మాట్లాడుతూ సమాజంలో క్లబ్బుల సేవలను విస్తరించాలని దానికనుగుణంగా నూతన కార్యవర్గం సమిష్టి కృషితో ముందుకు వెళ్లాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో పి డి జి లు మోత్కూరి మురళీధర్ రావు యానాల మోహన్ రెడ్డి అమృతవల్లి కోటేశ్వరరావు రీజన్ చైర్మన్ నూకల శ్రీనివాసరావు జోన్ చైర్మన్ తోటకూర శ్రీకాంత్ క్యాబినెట్ జాయింట్ ట్రెజరర్ పెనుగొండ ఉపేందర్ రావ్ ఎల్సిఐఎఫ్ కోఆర్డినేటర్ లగడపాటి ప్రభాకర్ రావు జిఈటి కోఆర్డినేటర్ ఉంద్రు శ్యాంబాబు ప్రోగ్రాం చైర్ పర్సన్ నూకల ప్రసాద్ రావు కోచైర్ పర్సన్ ఉంద్రు వరలక్ష్మి వర్తక సంఘం అధ్యక్షులు వనమా విశ్వేశ్వరరావు జిల్లా నాయకులు మందడపు ప్రభాకర్ రెడ్డి మూడు క్లబ్బుల సెక్రటరీ కోశాధికారులు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల భవిష్యత్తే రాష్ట్రానికి అసలైన పెట్టుబడి మంత్రి పొంగులేటి

- •రూ.4.85 కోట్లతో గొల్లగూడెం ఆశ్రమ పాఠశాల అభివృద్ధికి శంకుస్థాపన..
- •పేద పిల్లలకు కార్పొరేట్‌కు ధీటుగా నాణ్యమైన విద్య, వసతులు కల్పిస్తున్నామని వెల్లడి..
- •ఉద్దీపకం-3' పుస్తకాన్ని ఆవిష్కరించిన మంత్రి శ్రీనివాసరెడ్డి..



ఖమ్మం జిల్లా/ఖమ్మం టౌన్ జూలై 29 (అక్షరం న్యూస్)

ఏదులాపురం మునిసిపాలిటీ :"ప్రభుత్వ విద్యా రంగంలో చదివే పేద విద్యార్థులకు కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా నాణ్యమైన విద్యను, అత్యుత్తమ వసతులను అందించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం. విద్యార్థుల భవిష్యత్తుపై పెట్టే ఖర్చే రాష్ట్రానికి అసలైన పెట్టుబడి" అని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. బుధవారం ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని గొల్లగూడెం ఆశ్రమ బాలికల ఉన్నత పాఠశాలలో రూ.4.85



కోట్ల వ్యయంతో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసి భూమిపూజ నిర్వహించారు.

**కార్పొరేట్‌కు ధీటుగా సర్కారు బడులు..**

ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మంత్రి పొంగులేటి మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో విద్యా రంగానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. సర్కారు బడులను నాణ్యమైన విద్యకు నిలయాలుగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం భారీగా నిధులు కేటాయిస్తోందన్నారు. గొల్లగూడెం ఆశ్రమ పాఠశాలలో అదనపు వసతి గృహం, డైనింగ్ హాల్, ఆధునిక వంటగది, అదనపు



తరగతి గదులు, టాయిలెట్ బ్లాకులు, సోలార్ ఫెన్సింగ్, ఓవర్ హెడ్ ట్యాంక్ వంటి మౌలిక వసతులు అందుబాటులోకి తెస్తున్నట్లు చెప్పారు. వీటి ద్వారా విద్యార్థినులకు పరిశుభ్రమైన, సురక్షితమైన విద్యా వాతావరణం లభిస్తుందన్నారు.

**చదువే జీవితాన్ని మార్చే శక్తి..**

తల్లిదండ్రులు పడే కష్టాన్ని గుర్తుంచుకుని విద్యార్థినులు ఉన్నత లక్ష్యాలను సాధించాలని మంత్రి



పిలుపునిచ్చారు. "పేదరికం కారణంగా ఏ ఒక్కరి చదువు ఆగకూడదనేదే ప్రభుత్వ సంకల్పం. చదువు మాత్రమే మనిషి జీవితాన్ని, సమాజాన్ని మార్చగల శక్తి" అని ఆయన వ్యాఖ్యానించారు. ఉపాధ్యాయులు కూడా విద్యార్థులను తమ సొంత పిల్లల్లా భావించి, నాణ్యమైన విద్యతో పాటు మంచి నైతిక విలువలను అందించాలని సూచించారు. ఆశ్రమ పాఠశాలల రూపురేఖలు మార్చేందుకు శ్రద్ధ చూపుతున్న ఐటీడీఏ అధికారులను ఈ సందర్భంగా మంత్రి ప్రత్యేకంగా అభినందించారు.ఈ సందర్భంగా ఐటీడీఏ రూపొందించిన 'ఉద్దీపకం-3' పుస్తకాన్ని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆవిష్కరించారు. విద్యార్థుల చదువు పూర్తయ్యాక ఉపాధి కల్పనలో మార్గదర్శకత్వం వహించేందుకు 'వారధి' అనే ప్రత్యేక కార్యక్రమాన్ని త్వరలోనే చేపట్టనున్నట్లు పీవో వెల్లడించారు. అనంతరం మంత్రి పాఠశాల విద్యార్థినులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు.ఈ కార్యక్రమంలో ఏదులాపురం మునిసిపాలిటీ చైర్‌పర్సన్ పోకబత్తిని అనిత, వైస్ చైర్మన్ తమ్మినేని నవీన్, ఖమ్మం ఆర్డీవో ఎన్. శ్రీనివాస్, హౌజింగ్ పిడి భూక్యా శ్రీనివాస్, పీఆర్ ఇఇ మహేష్ బాబు, ఖమ్మం రూరల్ తహసీల్దార్ వినయ్ చంద్ర రెడ్డి, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



# సింగరేణి యాజమాన్యం మానవతా దృక్పథంతో ఆలోచించాలి.



- •లాభాలపై శ్వేతపత్రం విడుదల చేయాలి.
- •బొగ్గు బ్లాక్‌లను సింగరేణికే కేటాయించాలి.
- •హెచ్.ఎం.ఎస్ నేత సిద్దంశెట్టి సాజన్.

మంచిర్యాల జిల్లా మందమర్రి జూలై 29/ అక్షరం న్యూస్ -:

సింగరేణి కార్మికుల అన్‌ఫిట్ సమస్యతో పాటు కార్మికులకు లాభాల్లో వాటా, సింగరేణి సంస్థ భవిష్యత్తు, కొత్త బొగ్గు బ్లాక్‌ల కేటాయింపు విషయంలో ప్రభుత్వం, సింగరేణి యాజమాన్యం కార్మికుల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని నిర్ణయాలు తీసుకోవాలని మందమర్రి ఏరియా వైస్ ప్రెసిడెంట్ సిద్దంశెట్టి సాజన్ కోరారు. బుధవారం మందమర్రిలో హెచ్.ఎం.ఎస్ నాయకులతో కలిసి నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. హెచ్.ఎం.ఎస్ గౌరవ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత చేపట్టిన బాయిబాట కార్యక్రమంలో ఇచ్చిన నిరవధిక నిరాహార దీక్ష అల్టిమేటం కారణంగానే సింగరేణి యాజమాన్యం మెడికల్ బోర్డు నిర్వహించిందన్నారు. కాశీపేట-1 గనికి చెందిన వెంకటేశ్వర్లు అనే కార్మికుడు తన కాలును పూర్తిగా కోల్పోయినప్పటికీ ఆయనను ఫిట్‌గా ప్రకటించి, అండర్‌గ్రౌండ్ విధులకు బదులుగా సర్ఫేస్‌లో విధులు నిర్వహించాలని సూచించడం పట్ల సాజన్ ఆందోళన వ్యక్తం చేశారు. ఇలాంటి తీవ్ర శారీరక వైకల్యం ఉన్న కార్మికుడి పరిస్థితిని మానవతా కోణంలో మరోసారి పరిశీలించాలని ఆయన కోరారు.

సింగరేణి సంస్థ 2025--26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన లాభనష్టాల పూర్తి వివరాలతో శ్వేతపత్రం విడుదల చేయాలని సాజన్ డిమాండ్ చేశారు. ఈ ఆర్థిక సంవత్సరంలో సింగరేణి సంస్థ సుమారు 58 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి చేసి, 62 మిలియన్ టన్నుల బొగ్గును డిస్పాచ్ చేసిందని ఆయన తెలిపారు. అదే విధంగా గతంలో సింగరేణిలో కార్మికుల ఉత్పాదకత సుమారు 5.5 టన్నులు ఉంటే, ప్రస్తుతం అది 7.5 టన్నులకు పెరిగిందని అన్నారు.

కరాష్ట్రానికి చెందిన సింగరేణి సంస్థకు పోటీగా రాష్ట్ర ప్రభుత్వ ఆధీనంలోని మరో సంస్థ వేలంలో పాల్గొనే పరిస్థితి రావడం సరైన విధానం కాదన్నారు. జెన్‌కో వేలంలో పాల్గొనకుండా చూడాలన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఇద్దరూ చర్చించుకుని ఈ సమస్యకు పరిష్కారం చూపాలని కోరారు. తాడిచర్ల బ్లాక్‌ను సింగరేణికి కేటాయించిన విధంగానే మణుగూరు పి. కె.ఓ.సి -2 డిప్‌సైడ్ బ్లాక్‌ను కూడా ఎలాంటి షరతులు లేకుండా సింగరేణికే కేటాయించాలని సాజన్ డిమాండ్ చేశారు. కార్మికుల హక్కుల విషయంలో రాజీ పడే ప్రసక్తే లేదని, కార్మికుల ప్రయోజనాలు, సింగరేణి సంస్థ భవిష్యత్తు, తెలంగాణ ప్రజల హక్కులను కాపాడేందుకు నిరంతరం పోరాటం చేస్తుందని సాజన్ స్పష్టం చేశారు. ఈ మీడియా సమావేశంలో మందమర్రి ఏరియా హెచ్.ఎం.ఎస్ డిప్యూటీ జనరల్ సెక్రటరీ సుదర్శన్, కేంద్ర కార్యదర్శి నాగనవేణి హరీష్, ఏరియా కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి, ఏరియా చీఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ నవీన్, జాయింట్ సెక్రటరీ నీరటి కార్తీక్, హర్షవర్ధన్, ఏరియా ఆర్గనైజింగ్ సెక్రటరీ గౌతం, శ్రావణ్, జబీర్, కోశాధికారి శ్రావణ్, కాశీపేట-1 ఫిట్ సెక్రటరీ ప్రీత్ పాల్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# కాన్‌రాయ్ స్కూల్ విద్యార్థుల క్రమశిక్షణపై లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా ప్రశంసలు





- •ఖమ్మంలో విద్యా, ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో పాల్గొన్న గవర్నర్ మనోజ్ సిన్హా..

ఖమ్మం జిల్లా/ ఖమ్మం టౌన్ జూలై 29 (అక్షరం న్యూస్)

ఖమ్మం నగరంలోని కార్పొరేషన్ పరిధి వెలుగుమట్లలో ఉన్న కాన్‌రాయ్ స్కూల్‌ను జమ్మూ & కాశ్మీర్ లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా బుధవారం సందర్శించారు. గవర్నర్ రాక సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర్ టీఎస్, పోలీస్ కమిషనర్ సునీల్ దత్, ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అభిషేక్ అగస్త్య, స్కూల్ చైర్మన్ నామ తరుణ్ తదితరులు పుష్పగుచ్ఛాలు అందజేసి ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం కేరళ నుంచి ప్రత్యేకంగా వచ్చిన బ్యాండ్ వాయిద్యాల నడుమ వేద పండితులు పూర్ణకుంభంతో గవర్నర్‌కు సంప్రదాయబద్ధంగా స్వాగతం పలికారు. స్కూల్ ఆవరణలో ఏర్పాటు చేసిన ఏకశిల గణపతి విగ్రహానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్కూల్‌లో ఏర్పాటు చేసిన ఎఫ్‌ఎం పోడ్‌కాస్ట్ స్టూడియోను గవర్నర్ ప్రారంభించారు. అనంతరం స్కూల్ న్యూస్‌లెటర్‌ను ఆవిష్కరించి, విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలను వీక్షించారు. ఇన్వెస్టిచర్ సెరిమనీ (విద్యార్థి నాయకత్వ బాధ్యతల ప్రదానోత్సవం)లో భాగంగా విద్యార్థులకు బ్యాడ్జీలను అందజేశారు. జాతీయ ఉత్తమ ఉపాధ్యాయుల అవార్డు గ్రహీతలు నాగబత్తిన భాస్కర్, పెసర ప్రభాకర్ రెడ్డిలను శాలువాలతో సత్కరించి, మెమెంటోలు అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా గవర్నర్ మనోజ్ సిన్హా మాట్లాడుతూ, ప్రతి శనివారం నిర్వహిస్తున్న "నో బ్యాగ్ డే" కార్యక్రమాన్ని అభినందించారు. విద్యార్థుల క్రమశిక్షణ, ప్రతిభ తనను ఎంతో ఆకట్టుకున్నాయని పేర్కొన్నారు. స్కూల్ చైర్మన్ నామ తరుణ్ తన నాయనమ్మ నామ వరమ్మ పేరు మీద, లాభాపేక్ష లేకుండా చిన్న వయస్సులోనే విద్యాసంస్థను నిర్వహించడం అభినందనీయమని కొనియాడారు. విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని జీవితంలో శిఖరాలను అధిరోహించాలని, చదువు ప్రాముఖ్యతను గుర్తించి సమాజానికి ఉపయోగపడే పౌరులుగా ఎదగాలని సూచించారు. అనంతరం స్కూల్ ఆవరణలో వేప మొక్కను నాటారు. తదుపరి ఎన్ఎస్‌పీ కాలనీలో నూతనంగా నిర్మించిన శివాలయానికి చేరుకుని శివుని అభిషేక కార్యక్రమంలో పాల్గొన్నారు. అక్కడి నుంచి ఖమ్మం రూరల్ మండలంలోని మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు తల్లిదండ్రులు ముత్తయ్య--వరమ్మల స్మృతి వనాన్ని సందర్శించి వారి విగ్రహాలకు నివాళులర్పించారు. వారి జ్ఞాపకార్థం ఏర్పాటు చేసిన ఫోటో గ్యాలరీని పరిశీలించారు. ఈ సందర్భంగా నామ ముత్తయ్య--వరమ్మ జీవిత విశేషాలు, సమాజానికి వారు అందించిన సేవల గురించి నామ సోదరుడు సీతయ్య గవర్నర్‌కు వివరించారు. ఈ కార్యక్రమాల్లో ప్రిన్సిపాల్ మధు, స్కూల్ సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు, నామ శ్రేయోభిలాషులు, డాక్టర్లు, లాయర్లు, ఛాంబర్ ఆఫ్ కామర్స్ సభ్యులు, నగర ప్రముఖులు పాల్గొన్నారు.





## గురు పౌర్ణమి రోజున వైరా సాయిబాబా మందిరంలో అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న

- • మున్సిపాలిటీ కౌన్సిలర్స్ ముళ్ళపాటి విజయ సీతారాములు మాదినేని సునీత ప్రసాద్



ఖమ్మం జిల్లా/ వైరా టౌన్ జూలై 29 (అక్షరం న్యూస్)

వైరా సాయి నగర్ లోని సాయి మందిరంలో గురు పౌర్ణమి సందర్భంగా సాయి భక్తులు మాల వేసుకుని ఈ రోజున దీక్ష విరమించిన సందర్భంగా భక్తులకు సాయి మందిర కమిటీ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.గురు పౌర్ణమికి చాలా విశిష్టత ఉన్నదని, సాయి మందిరంలో సంవత్సరానికి ఐదు ఆరుసార్లు అన్నప్రసాద కార్యక్రమాన్ని నిర్వహించటం చాలా అభినందించదగ్గ విషయం అని తెలిపారు.

## 20వ వార్డు కౌన్సిలర్ ఉంద్రు వరలక్ష్మి శ్యామ్ బాబు ఆధ్వర్యంలో ఉచిత కుట్టు శిక్షణ కేంద్రం ప్రారంభం

- ప్రారంభించిన జిల్లా మెడికల్
- విభాగం అధ్యక్షులు డాక్టర్ కాపా మురళీకృష్ణ



ఖమ్మం జిల్లా/వైరా టౌన్ జూలై 29 (అక్షరం న్యూస్)

వైరా లోని 20వ వార్డులో వార్డు కౌన్సిలర్ ఉంద్రు వరలక్ష్మి శ్యామ్ బాబు ఆధ్వర్యంలో ఉచిత కుట్టు మిషన్ కేంద్రం ను ఖమ్మం జిల్లా డీసీసీ హెల్త్ సెల్ చైర్మన్ డాక్టర్ కాపా మురళీకృష్ణ ప్రారంభించారు. ఈ సందర్భంగా మురళీకృష్ణ మాట్లాడుతూ ఈ శిక్షణా కేంద్రం ద్వారా అర్హులైన 18 నుండి 25 లోపు యువతలకు శిక్షణ ఇచ్చి వారికి సర్టిఫికెట్ మరియు సబ్సిడీ ద్వారా కుట్టు మిషన్ ను అందజేయడం జరుగుతుందని తెలిపారు.

ఈ శిక్షణ కాలం మూడు నెలలు ఉంటుందని పదిమందిని మాత్రమే ముందు తీసుకుంటామని వుంద్రు వరలక్ష్మి తెలిపారు. 20 వార్డు లో ఉన్న యువతులు దీని ఉపయోగించుకోవాలని ఆమె తెలిపారు అనంతరం దివ్యాంగునికి వీల్ చైర్ను లాప్టాప్ కు ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ డాక్టర్ కాపా చంద్రకళ జిఈటి వుంద్రు శ్యాంబాబు జోన్ చైర్మన్ తోటకూర శ్రీకాంత్ ఏపూరి రాజారావు వైబుచ్చి రామారావు కొల్ల రాంబాబు కొదమూరు రవి బిక్య గంగవరపు కిషన్ పువ్వాళ రాము తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణ ఇరిగేషన్ ప్రాజెక్ట్ ల పర్యావరణ అనుమతులపై సుప్రీం ఇచ్చిన తీర్పుపై మంత్రి తుమ్మల హర్షం

- పాలమూరు-రంగారెడ్డి, సీతమ్మ సాగర్, గౌరవెల్లి రిజర్వాయర్ వంటి కీలక సాగునీటి ప్రాజెక్టులకు లైన్ క్లియర్..
- ఖమ్మం జిల్లాలోని సీతమ్మ ప్రాజెక్ట్ ద్వారా
- 36.37 టిఎంసీల నీరు నిల్వ చేసి, 6.74 లక్షల ఎకరాల ఆయకట్టుకు నీరు అందించవచ్చు- మంత్రి తుమ్మల..
- 282.80 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి చేయవచ్చు మంత్రి తుమ్మల..
- రాష్ట్ర ఇరిగేషన్ ప్రాజెక్ట్ ల పర్యావరణ అనుమతుల కోసం కృషి చేసిన సీఎం రేవంత్ రెడ్డి కి, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కి సంబంధిత అధికారులకు
- మంత్రి తుమ్మల ప్రత్యేక ధన్యవాదాలు.



ఖమ్మం జిల్లా/ ఖమ్మం టౌన్ జూలై 29 (అక్షరం న్యూస్)

తెలంగాణలోని పాలమూరు-రంగారెడ్డి, సీతమ్మసాగర్, గౌరవెల్లి రిజర్వాయర్ వంటి కీలక సాగునీటి ప్రాజెక్టులకు ఇప్పటికే మంజూరైన పర్యావరణ అనుమతులు పూర్తిగా చెల్లుబాటులోనే ఉంటాయని సుప్రీంకోర్టు స్పష్టం చేయడంపై రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు హర్షం వ్యక్తం చేశారు. ఈ తీర్పు తెలంగాణ సాగునీటి రంగానికి ఎంతో ఊరటనిచ్చిందని పేర్కొన్నారు. ప్రాజెక్టుల పర్యావరణ అనుమతుల అంశంలో ప్రత్యేక చొరవ చూపి కృషి చేసిన ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి కి, నీటిపారుదల శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి గారికి, సంబంధిత అధికారులకు మంత్రి తుమ్మల ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.సుప్రీంకోర్టు తీర్పుతో రాష్ట్రానికి అత్యంత ప్రాధాన్యమున్న సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణం, అభివృద్ధి పనులకు ఉన్న అడ్డంకులు తొలగిపోయాయని మంత్రి పేర్కొన్నారు. ముఖ్యంగా ఖమ్మం జిల్లాలో ప్రతిష్ఠాత్మకంగా చేపట్టనున్న సీతమ్మసాగర్ బహుళార్ధ సాధక ప్రాజెక్టు తెలంగాణ జలవనరుల చరిత్రలో కీలక మైలురాయిగా నిలుస్తుందని తెలిపారు. సాగునీటి విస్తరణతో పాటు విద్యుత్ ఉత్పత్తి, వరద నియంత్రణ, భూగర్భ జలాల పెంపు వంటి అనేక ప్రయోజనాలను ఈ ప్రాజెక్టు అందిస్తుందని చెప్పారు.

### 36.57 టీఎంసీల నీటి నిల్వ..

సీతమ్మసాగర్ ప్రాజెక్టు ద్వారా 36.57 టీఎంసీల నీటిని నిల్వ చేసే సామర్థ్యం ఏర్పడుతుందని మంత్రి తెలిపారు. ఈ నీటి నిల్వ రాష్ట్ర జలవనరుల భద్రతను మరింత బలోపేతం చేయడంతో పాటు భవిష్యత్ అవసరాలకు కీలక ఆధారంగా నిలుస్తుందన్నారు.

### 6.74 లక్షల ఎకరాలకు సాగునీటి భరోసా..

ఈ సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు ద్వారా ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం, మహబూబాబాద్ జిల్లాల్లోని 6.74 లక్షల ఎకరాల ఆయకట్టుకు సాగునీటి భద్రత లభిస్తుందని మంత్రి వివరించారు. ఇందులో 3.28 లక్షల ఎకరాలకు కొత్తగా సాగునీరు అందే అవకాశం ఉందన్నారు. అలాగే నాగార్జునసాగర్‌లో నీటి కొరత ఏర్పడిన సందర్భాల్లో లేదా కరువు పరిస్థితుల్లో 3.45 లక్షల ఎకరాల నాగార్జునసాగర్ ఆయకట్టును స్థిరీకరించేందుకు ఈ నీటిని వినియోగించుకోవచ్చని తెలిపారు.

### 282.80 మెగావాట్ల జలవిద్యుత్..

సీతమ్మసాగర్ ప్రాజెక్టు ద్వారా 282.80 మెగావాట్ల జలవిద్యుత్ ఉత్పత్తి సాధ్యమవుతుందని మంత్రి పేర్కొన్నారు. రాష్ట్రంలో పెరుగుతున్న విద్యుత్ అవసరాలను తీర్చడంలో ఇది కీలక పాత్ర పోషించడంతో పాటు స్వచ్ఛమైన, పునరుత్పాదక ఇంద

### భూగర్భ జలాల పెంపు.. వరద నియంత్రణ..

ప్రాజెక్టు నిర్మాణంతో గోదావరి నదికి ఇరువైపులా సుమారు 50 కిలోమీటర్ల పరిధిలో భూగర్భ జలాలు గణనీయంగా పెరుగుతాయని, బోర్లు, బావుల్లో నీటి లభ్యత మెరుగుపడుతుందని మంత్రి తెలిపారు. అలాగే గోదావరి వెంట కరకట్టల నిర్మాణం ద్వారా అశ్వాపురం, మణుగూరు, దుమ్ముగూడెం, చర్ల మండలాల్లోని పంటలు, గ్రామాలు వరద ముప్పు నుంచి రక్షణ పొందుతాయని వివరించారు.

### రైతన్నలకు, రాష్ట్రానికి బహుముఖ వరం..

సీతమ్మసాగర్ బహుళార్థ సాధక ప్రాజెక్టు కేవలం ఒక సాగునీటి ప్రాజెక్టు మాత్రమే కాదని, రైతులకు సాగునీటి భరోసా, రాష్ట్రానికి అదనపు విద్యుత్ ఉత్పత్తి, భూగర్భ జలాల పెంపు, వరద నియంత్రణ, ప్రాంతీయ సమగ్రాభివృద్ధికి బలమైన పునాది వేస్తుందని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు. ఈ ప్రాజెక్టు పూర్తయితే ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం, మహబూబాబాద్ జిల్లాల రైతాంగంతో పాటు రాష్ట్ర ప్రజలందరికీ దీర్ఘకాలిక ప్రయోజనం చేకూరుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

## అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు ..మంత్రి పొంగులేటి

- దశలవారీగా ప్రతీ కుటుంబానికి మంజూరు..
- రూ.21వేల కోట్లతో రైతన్నపై రుణభారం తగ్గించాం..
- కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యం..
- ఖమ్మం రూరల్ మండలంలో రూ.7.21 కోట్ల రోడ్డు పనులకు శంకుస్థాపన..



ఖమ్మం జిల్లా/ ఖమ్మం టౌన్ జూలై 29 (అక్షరం న్యూస్)

ఖమ్మం రూరల్ : ప్రజా ప్రభుత్వం ఇచ్చిన ప్రతి మాటనూ తూచా తప్పకుండా అమలు చేస్తుందని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి చెప్పారు. ప్రజల ఆశీస్సులతో ఏర్పడిన తమ ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధిని రెండు కళ్లుగా భావిస్తూ ముందుకు సాగుతోందన్నారు.బుధవారం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి.శ్రీజతో కలిసి ఖమ్మం రూరల్ మండల పరిధిలో రూ.7.21 కోట్ల వ్యయంతో చేపట్టనున్న బీటీ రోడ్డు నిర్మాణ పనులకు మంత్రి భూమిపూజ చేశారు. డాక్యా తండాలో రూ.1.41 కోట్లతో మంగళగూడెం--డాక్యా తండా రోడ్డు, పల్లెగూడెంలో రూ.5.80 కోట్లతో గొల్లగూడెం నుంచి ఎన్.ఎస్.పీ. మీదుగా పల్లెగూడెం వరకు నిర్మించనున్న బీటీ రోడ్డు పనులకు శంకుస్థాపనలు చేశారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభల్లో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడారు. రైతుల సంక్షేమానికి తమ ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందని మంత్రి అన్నారు. రైతు భరోసా ద్వారా ప్రతి ఎకరానికి రూ.6 వేల చొప్పున కేవలం 9 రోజుల్లోనే రూ.9,200 కోట్లను నేరుగా రైతుల ఖాతాల్లో జమ చేశామని చెప్పారు. రూ.2 లక్షల వరకు ఉన్న రుణమాఫీ ద్వారా 25 లక్షల మంది రైతులకు రూ.21,000 కోట్ల మేర ఆర్థిక భారం తగ్గించామని వివరించారు. సన్న వరిధాన్యానికి మద్దతు ధరతో పాటు అదనంగా రూ.500 బోనస్ అందిస్తున్నామని తెలిపారు.- లినాలుగు విడతల్లో :లి నిరుపేదల సొంతింటి కలను నిజం చేయడమే ఇందిరమ్మ ఇళ్ల పథకం లక్ష్యమని మంత్రి స్పష్టం చేశారు. తొలి విడతలో 4.50 లక్షలు, రెండో విడతలో 2.50 లక్షలతో కలిపి ఇప్పటివరకు మొత్తం 7 లక్షల ఇళ్లను మంజూరు చేసినట్లు వెల్లడించారు. రెండో విడతలో మిగిలిన గ్రామాలకు త్వరలోనే ఇళ్లు మంజూరు చేస్తామని, రాబోయే మూడో, నాలుగో విడతల్లో అర్హులైన ప్రతీ కుటుంబానికి దశలవారీగా ఇందిరమ్మ ఇళ్లు అందిస్తామని హామీ ఇచ్చారు.- లిమహిళా సాధికారతే ధ్యేయం :లి రాష్ట్రవ్యాప్తంగా కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దే లక్ష్యంతో ప్రత్యేక కార్యాచరణ అమలు చేస్తున్నామని మంత్రి తెలిపారు. అర్హులైన కుటుంబాలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు అందిస్తున్నామని, కొత్త రేషన్ కార్డుల ద్వారా సన్నబియ్యం పంపిణీకి శ్రీకారం చుట్టామని అన్నారు. గ్రామీణ రహదారులు, విద్యాసంస్థలు, తాగునీరు, మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యమిస్తూ రాష్ట్రంలో ఎక్కడా అభివృద్ధి ఆగిపోకుండా ముందుకు తీసుకెళ్తున్నామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఏదులాపురం మున్సిపల్ ఛైర్‌పర్సన్ పోకబత్తిని అనిత, ఖమ్మం ఆర్డీవో ఎన్.శ్రీనివాస్, హౌజింగ్ పీడీ భూక్యా శ్రీనివాస్, పీఆర్ ఈఈ మహేష్‌బాబు, పలువురు అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా భక్తిశ్రద్ధలతో గురుపౌర్ణమి వేడుకలు





- అన్నదాన కార్యక్రమాలు..
- పాలాభిషేకాలు పెద్ద సంఖ్యలో భక్తులు పూజలు..

ఖమ్మం జిల్లా/ వైరా టౌన్ జూలై 29 (అక్షరం న్యూస్)

వైరా పట్టణం లోని సాయి నగర్ లో వున్న సాయి బాబా మందిరం శ్రీ హరిహర సుత అయ్యప్ప క్షేత్రం గండగల పాడు శిరిడి సాయిబాబా దేవాలయాల్లో బుధవారం గురు పౌర్ణమి వేడుకలు అత్యంత భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఉదయం 6 గంటల నుండి కాకడ హారతి విశేష పంచామృత సహిత పండ్ల రసాలతో స్వామి వారికి అభిషేకాలు అలంకారాలు అర్చనలు సాయినాధి హోమము పల్లవి సేవ చావిడి ఉత్సవం అర్చన అష్టోత్తర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. సాయిబాబా మందిరంలో వచ్చిన భక్తులచే పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని బాబా వారికి పాలాభిషేకం నిర్వహించారు వచ్చిన అర్చకులు భక్తుల గోత్రనామాలతో పూజలు నిర్వహించి గురు పౌర్ణమి విశిష్టతను వివరించారు వేద వ్యాస మూర్తి జన్మదినం గుర్తుగా పౌర్ణమి అంటారని సృష్టికి ఆధారమైన వేదాలను నాలుగు భాగాలుగా సులభతరం చేసి అందించినందుకు వేద మహర్షి వేద వ్యాసుడుని పిలవబడతారని తెలిపారు. వ్యాసమహర్షి శ్రీ మహాభారత భాగవతం అష్టాదశ 18 పురాణాల్లో రచించారని ముఖ్యంగా హిందువులందరూ గ్రహించాల్సింది వ్యాసమహర్షి సనాతన చిరంజీవులు ఒకరైన వీరీ అవతారానికి మరణం లేదని వ్యాస పూర్ణమి పర్వదినాన జగద్గురువులు చాతుర్మాస వ్రత ప్రారంభం వేద వ్యాసును పూజతో ప్రారంభిస్తారని తెలిపారు. ఇప్పటికీ ఎప్పటికీ సృష్టిలో జీవించి ఉండే శ్రీ వ్యాసమోర్షిని గురు పౌర్ణమి రోజున అందరూ స్మరించాలని పూజించాలని వీరిని ఆరాధించాలని అంతేగాని మన ధర్మానికి సంబంధం లేని గురువులుగా భావించకూడదని ఈ సత్యాన్ని ప్రతి ఒక్కరు పిల్లలకు తెలియచేయాలని తెలిపారు. సాయిబాబా మందిరంలో గురువారం స్వామివారికి 108 కలశాలతో విగ్రహ నయనం అభిషేకం నిర్వహిస్తారని మహా పూర్ణహుతి కలశొద్వాసన మాల దీక్ష విసర్జన పండితులు ఆశీర్వచనం తీర్థప్రసాదులు ఉంటాయని అర్చకులు తెలిపారు. దేవాలయాల్లో జరిగిన అన్నదాన కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అన్న ప్రసాదం స్వీకరించారు సాయి బాబా అన్న ప్రసాద కార్యక్రమం లొ మందిర చైర్మన్ పొడపాటి నాగేశ్వరరావు కోశాధికారి లగడపాటి బోస్ తల్లపురెడ్డి గోపాలకృష్ణారెడ్డి మిద్దె సుబ్బారావు నల్లమోతు వెంకటేశ్వరరావు నూకల శ్రీనివాసరావు దుర్గా ప్రసాద్ ప్రారంభించారు. మహిళా కౌంటర్ ను కౌన్సిలర్ సునీత మాదవి పద్మ తదితరులు ప్రారంభించారు.

## ఎన్.సి.డబ్ల్యూ.ఏ ఉద్యోగులకు క్వార్టర్ల కౌన్సెలింగ్

మంచిర్యాల జిల్లా మందమర్రి జూలై 29/అక్షరం న్యూస్-:

మందమర్రి పట్టణంలో గల సి.ఈ.ఆర్ క్లబ్ ఆవరణలో మందమర్రి ఏరియాకు చెందిన ఎన్.సి.డబ్ల్యూ.ఏ ఉద్యోగులకు సీనియారిటీ ప్రాతిపదికన క్వార్టర్ల కేటాయింపు కౌన్సెలింగ్‌ను బుదవారం నిర్వహించారు. ఈ కార్యక్రమం వివరాలను అధికారులు వెల్లడిస్తూ, మొత్తం 88 క్వార్టర్లు అందుబాటులో ఉండగా, వాటి కోసం 80 మంది ఉద్యోగులు దరఖాస్తు చేసుకున్నారని తెలిపారు. నిబంధనల ప్రకారం సీనియారిటీ ప్రాతిపదికన పారదర్శకమైన పద్ధతిలో కౌన్సెలింగ్ నిర్వహించి, 14 మంది అర్హులైన ఉద్యోగులకు క్వార్టర్లను కేటాయించినట్లు పేర్కొన్నారు. ఈ కౌన్సెలింగ్ ఎస్ ఓ టూ జి.ఎం జి.ఎల్ ప్రసాద్, డి.వై.పి.ఎం విజయ్ సందీప్, సీనియర్ పర్సనల్ ఆఫీసర్ కార్తీక్, కె. శ్యాం కుమార్, మేనేజ్మెంట్ ట్రైనీ సివిల్ ఆర్.వీణ మరియు పర్సనల్ డిపార్ట్మెంట్ సిబ్బంది పాల్గొని కేటాయింపు ప్రక్రియను పర్యవేక్షించారు.



Printed, Published and Owned by Shaik Yacoob Pasha, Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Telangana. Printed at SUPHALA AKSHARAM Printers, RNI ref.no PRESS/2026/126/7878/00001375, e-mail: aksharamnewsts@gmail.com, Editor: SHAIK YACOOB PASHA, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609